మా స్వంత ప్రచురణములు

నాటకరాజములు

ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణశాస్త్రిగారి

రసపుత్రవిజయము ... 1—2—0

రాణాప్రతాపసింగ్ ... 1—0—0

డాక్టరు నందూరి శివరావుగారి

చంద్రగుప్త ... 1—4—0

పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి

పాదుకాపట్టాభిషేకము ... 2—0—0

విప్రనారాయణ ... 1—8—0

రాధాకృష్ణ ... 0—12—0

ముత్తనేని వేంకటచన్న కేశవులుగారి

చండిక ... 1—8—0

సూరి పార్థసారథిశర్మ

రంగూన్ మెయిల్ ... 1—4—0

వలయువారిల్లు వ్రాయవలయును :

కొండుకూరి సుబ్బారావు సన్

ప్రొప్రయిటరు ;

సరస్వతీ బుక్ డిపో, బెజవాడ

మధుసేవ



(సాంఘిక నాటకము)

చింతామణీ చిత్రాభ్యుదయాది గ్రంథకర్త

మహాకవి

కాళ్ళకూరి నారాయణరావు

ప్రణీతము.

ప్రకాశకర్త

కురుకూరి సుబ్బారావు సెట్టి

ప్రొప్రయిటరు సరస్వతీ బుక్ డిపో,

బెజవాడ (కృష్ణా)

అయిదవ కూర్పు : 500 ప్రతులు

బెజవాడ:

శ్రీ సరస్వతీ ముద్రాక్షరశాలయందు

ముద్రితము

1947

 Reprint. [వెల రు 1-8-0.

ఇందలి పాత్రములు.

1 రఘు – రఘునాథరావుగారు – కథానాయకుఁడు

2 విశ్వా – విశ్వాసరావు – రఘునాథరావుగారి పురోహితుఁడు

3 శర్మ – రఘునాథరావుగారి దుష్టస్నేహితుఁడు

4 నిర్మ – నిర్మల – రఘునాథరావుగారి భార్య

5 కస్తూ – కస్తూరి – వేశ్య

6 చిన్న – సిపాయి చిన్నయ్య – రఘునాథరావుగారి నవుకరు

7 రంగ – రంగఁడు. ఒక త్రాగుబోతు

8 వెంక – వేంకటేశము – కస్తూరి తమ్ముఁడు

9 కాసిం – కాసింసాహేబు – కస్తూరి రహస్య విటుఁడు

10 ఇన – ఇనస్పెక్టరు


11 మేజి – మేజిస్ట్రీటు

12 ప్రాసి – ప్రాసిక్యూటరు

13 పంతు – పంతులు – రఘునాథరావుగారి వకీలు

14 నాయు – నాయుడు – కస్తూరీ శర్మల బారిష్టరు.

ఓం



ప్రథమాంకము

ప్రవేశము : రఘునాథరావుగారి మేడమీఁది కచేరిచావడి

ప్రవేశము : రఘునాథరావుగారు పడకకుర్చీమీఁదఁ గూర్చుండి పత్రిక చదువుచుందురు.

రఘు. (పత్రిక నిలిపి, యొక్కనిట్టూర్పు పుచ్చి) నేఁటి పత్రము చూడఁ
బరిస్థితు లన్నియు బహుళ భయంకరములుగా నున్నవి!

చ. కఱవు లొకవంక! జాతి మతకలహా లొకవంక! హత్యలుఁ
మరణము లొక్కవంక! దయమాలిన ధర్మవిరుద్ధ చర్యలుఁ
జెలఁగు లొకవంక! నోటికిని చేతికిఁ గట్టుకు రొక్కవంక! ఇ
ట్లెల్లఁగున దేశ మెల్ల నతిదీనదశావశ మయ్యె నేమనన్!

ఉ. తలఁకని స్వేచ్ఛతోఁ, బటువు తప్పి యొసంగని పౌరుషంబుతో,
నెలకొను శాంతితో, దిశలు నిండిన కీర్తితో, సమృద్ధితోఁ
దొలఁగని భోగభాగ్యములతోఁ దులదూఁగిన దేశ మిప్పుడి
ట్టులు తలక్రిందులై, కుడిచెను నిష్కృతి లేని విపత్పరంపరల్!

(క్షణ మూరకుండి) మన దేశమున నిర్మలమైన సురల పంచ
యోగము పట్టునా!....ఎక్కడి యోగము....ఎక్కడి లోకము!

సీ. కొంపలు తెగనమ్మి కోర్టుల, ప్రెళ్ళఁగా
ఫీ హోటళ్ళ, వకీళ్ళఁ బెంచువారు
పండిన సరకెల్లఁ బరదేశముల కంపి
కఱవున కిర వేఁటుపఱచువారు
మూఁడు ప్రొద్దుల ముష్టి మూనిసిపల్ మెంబరు
పదవిలోఁ గనులు కన్పడనివారు

ఆస్తి భార్యలపేర అప్పులు తమపేరఁ
బెంచి, ఐ. పీ. లను బెట్టువారు
బట్టకొట్టకుఁ, జుట్టుకొట్టకు, బ్రాందికొట్టకు
సిరులు పరదేశములపాలు సేయువారుఁ
బూర్తిగా నెల్లెడల వట్టిపోవుననుక
దేశమున కీ యదృష్టము తీఱఁ బోదు!

(ఉలికిపడి) ఏమిచెప్పుదునీ యాగోల! (అని లేచి గవాక్షముగుండ వీధివంకఁ జూచి) ఎవనినో తప్ప త్రాగిన దౌర్భాగ్యుని దండభటులు, చచ్చిన గేదెపాడనుబలెఁ జరచర నీడ్చుకొని పోవుచుండ సోమరులు కొందరు చోద్యముకొఱకుఁ జూచుచు నానిని వెంబడించినారు! సిగముడి వీడ, సింగారించిన వస్త్రము పాడై, బట్టఁబడ్డ చేపవలె, ఓడ దిగిన నావికునివలె, సోలిపోవుచుఁ బడిలేచుచు, లాడుచు, అనువు తప్పిన యవయవములతో, అలుకుపాటైన యుడుపులతో, వెంట లూడ్చిన తలతో, పెచ్చు లూడిన పొలుసుతో మద్యపానమువల్ల నీ మందభాగ్యుఁ డేమి యవమానము ననుభవించుచున్నాఁడో!

చ. జలములు గ్రోలి కుంజరము సత్త్వసమృద్ధి మెలంగ నేర్చు, నా
జలములె త్రావి సింహ మతిశౌర్యబలప్రతిభాస్థితి నృదా
వళి ఘన కుంభయుగ్మమును బ్రద్దలు సేయును; వీని నాత్మలోఁ
దలఁపక, మానవుండు సురఁ ద్రావఁగఁ గోరు నిదేమి వ్రేఁకిదియో!

చిన్నయ్య—(ప్రవేశించి) బాబూ! రంగఁ డీపూట కొంచెం దమ్ముకొట్టి బద్దకించి, పెళ్ళాన్ని కొట్టబోతే, ఆ దెబ్బ, అడ్డంవెళ్ళిన అత్తగారికి తగిలిందంటండి, అందుకోసము పోలీసువారు రాయెదనను పట్నను కీడ్చుకుపోతున్నారంటండి. యేల్నివారితో యీసంగతి చెప్పమని ఆడిపెళ్ళాం వొచ్చి అగోరిస్తోందండి.

రఘు—ఏమీ, యిప్పుడు పోలీసువారిచే నీడ్చుకొని పోఁబడుచున్న వాఁడు రంగఁడా! ఇటువంటి విషయములో మానవుల్లకు మేము సాయపడువారము కామని చెప్పుము!

చిన్న—చిత్తం బాబూ! చిత్తం. ఇదే మా పటాలంలో అయితే యీపాటికి చీకటికొట్లో నూషా రన్నమాటే. తెల్లోడు తాను తాగడంవేకాని, యెదటివాడు తాగడాని కెన్నడూవొప్పుకోడు.

రఘు—సరే, నీసోది చాలుంగాని, వీలుగా నున్నయెడల నొకసారి పయికి రమ్మన్నానని విశ్వాసరావుగారితోం జెప్పి క్రొత్తగుఱ్ఱమునకు జీనుగట్టి కొనితెమ్మని గుఱ్ఱపువానికి వర్తమానమంపుము.

చిన్న—చిత్తం బాబూ! చిత్తం (అని నిష్క్రమించును.)

విశ్వా—(ప్రవేశించును)

రఘు—మామగారూ! రంగని సంగతి విన్నారా?

విశ్వా—విన్నాను బాబూ! విన్నాను.

రఘు—తోడనె వీనిని కొలువునుండి తొలంగించుట మంచిది కాదా?

విశ్వా—మంచిదే కాని, యొకసారి మందలించి చూతము.

రఘు—ఏమి స్వామీ! గుగ్గిళ్లు పెట్టిన గుఱ్ఱపునంపు తీఱునా?

ఆ. [illegible]బుంగ నరుండు దుర్వ్యసనంబులు
నిప్పులేని చింత నిప్పు రవలు
స్పర్శగునవు దారి సంఘటిల్లిన నంత
చూడకుండ వీడనాడు [illegible]!

ఆపయిని—

గీ. అంటురోగంబులకును, దుర్వ్యసనములకు
లేదు పరికింప భేదము లేశమేని;
నరికి రాసిన్నతేని, తథ్యముగ నొకడు
పోలిక, క్షణంబులోం జొప్పడుదు[illegible]!

విశ్వా—నిజమే నిజమే. కావుననే. దుర్వ్యసనపరులకును సునకులకును దూర మెంత యున్న నంతమంచి దని పెద్దలు చెప్పుదురు. తమ సెలవుప్రకార మీరంగని నితఃక్షణమే తొలగించెదను.

రఘు—(నవ్వుచు) సరి కాని, మామగారు! సాహసించి యడుగుచున్నాను. మీ కేమియు దుర్వ్యసనములు లేవు కద?

విశ్వా—ఈశ్వరానుగ్రహమువల్ల నింతవఱకు లేవు!

రఘు—ఆఁ! మామగా రిప్పుడు నా చేతిలో మత్స్యము గాలమునఁ జిక్కినట్లు చిక్కినారు! మీకు నస్యవ్యసనము లేదా?

సీ. నస్యంబు దృష్టిని నాశంబు గావించు
పొగచుట్ట పెదవుల పొలుపుఁ జెఱచు
బీడీలు జిహ్వ కపిరియ మాచరించు
సిగరెట్టు గుండెను శిథిలపఱచు
మద్దతు బుద్ధికి మాంద్యంబు కలిగించు
గంజాయి పిచ్చిని గలుగఁ జేయు
కాఫీ నరంబుల కాపత్తుఁ గలిగించు
టీ పైత్యవృష్టి ఘటిల్లఁ జేయు
మానుము వివేక మెల్లను మంటఁ గలుపు
భంగు జ్ఞాపకశక్తిని భంగపఱచు
అభిని రక్తమాంసంబుల నార్చివేయుఁ
గాంచ దుర్వ్యసనంబులు కావె యివ్వి?

విశ్వా—నస్య మంతకూడని దని నా కెన్నఁడుఁ దోఁచలేదు.

రఘు—అలాగుననా! అట్లయిన నాలకింపుడు...

సీ. ఎంతటివానిచే నేమియు బిడియంబు
వెడలించి, చేయి చాపించిరేటు!

విశ్వా—ఆమాట నిజమే. వేలమదొరగారు కూడ పొడుము [illegible] వెనుతీయరు!

రఘు—తఱచుగా నేడనో దాకొని [illegible] [illegible]
[illegible]ంచి తైతక్క లాడించిరేటు!

విశ్వా—ఏడనో కాదు, ఎదుటను నుండియే కంటి కగపడదు!

రఘు—ముందుగాఁ దన్నెత్తి మూసోఁనకున్నఁ, జే
యంగబూను పని కడ్డు తగిలిరేటు!

విశ్వా—సందియ మేమి, భోజనసమయమునఁగూడ పొడుము [illegible]నఁ గాని కథ నడువనివారు కావలసినంత మంది!

రఘు—ముక్కును ముణుగు కూముగఁ జేసి, దేవుని
లిన్నెపైనైన నీదించితీరు!

విశ్వా—దేవుని తిన్నె మీఁదనే కాదు—దేవునితలపైగూడ నాయూ
టతో నప్పుడప్పుడభిషేకము జరుగుచునే యుండును!

రఘు—ఊటమరకలతో మేని యుడుపులెల్ల
చించి—చాకలిచేత దిట్టించితీరు!

విశ్వా—చాకలి చేతనేగాదు — వాకిలి యూడ్చు దాసిదానిచేఁగూడ
చీవాట్లు తినవలసిన దే!

రఘు—పలుపలుకు లేల—సెలయేరులుపగిది—నెత్తి
నెక్కి, కట్టు కుండల చేతి కిచ్చితీరు!

విశ్వా—నిజమే బాబూ!—నిజమే! ఇదిగో— నాపాదుమమబుజ్జి నిప్పుడే
పప్పుకిరింద కొట్టెద! (అని యట్లు చేయును).

రఘు—సెబాసు! నాజన్మ మిప్పుడు చరితార్థమైనది! ఏపనా?
ఏటనాలుగఁ బాదెడి యేటినుండి
వడ్డినునలె సల్పు తలమించు ఋణమునుండి
నాటుకొనినట్టి దుర్వ్యసనములనుండి.
యొకనిఁ గాపాడినను జన్మ మొప్పు నండ్రు.

చిన్న—(ప్రవేశించి) బాబూ, గుఱ్ఱ మొచ్చిందండి.

రఘు—మామగారు! నే నొకసారి మనతోటవఱకుఁ బోయి వచ్చెద.
ఈపూట వచ్చిన యుత్తరములివిగో, యిచ్చట నున్నవి (అని
బల్లమీఁది యుత్తరములుచూపి, బట్టలు వేసికొనిచిన్నయ్యతో
నిష్క్రమించును.)

విశ్వా—(ఉత్తరములం దీసికొనుచు) అవురా! అబ్బాయిగారి యో
గ్యత! ప్రభువు లందఱు నిట్టి వారైనచోఁ బ్రజల భాగ్య
మెట్లుండెడిదో గదా!

సీ. కోళ్లతో, గొఱ్ఱెపొటేళ్లతో, సీమ కుం
దేళ్లతోఁ గొలువులు తీరువారు!

వేలును లక్షలు వెచ్చించి, కన్యకం
గొని మూర్తి సాకించుకొనెడివారు!
ఇంటిదాసీలకు బంటులై, భార్యల
మోము లన్న మొగాలు ముడుచువారు!
పాటువేసాలకై బ్రాంది సీసాలకై
యెస్టేట్లనే విక్రయించువారు!
నై, జమీందారు లెందఱో నైజకీర్తి
గంగలోఁ గల్పుచున్న యిక్కాలమందు.—
భాగ్యవశమునఁగాక, యున్నఁది పరమ
పావనుండైన ప్రభువు సంప్రాప్త మగునె!

చిన్న—(వడిగాఁ బ్రవేశించి) అయ్యో! అయ్యో! రంగీ!-రంగీ!-రంగీ!
పాడుగుఱ్ఱం బెదరి బాబుగార్ని పడదోసింది!

విశ్వా—(ఉలికిపడి) అరెరే! యెంతపని జరిగినది! అబ్బాయిగారి
కేమియు దెబ్బ తగుల లేదు గద?


చిన్న—అమ్మయ్యో! అంతగుఱ్ఱంమీదనుంచి పడితే దెబ్బ తగల్దా!
తల పగిలిందంట, తనవేసి ఆసుపత్రికి తీసుక పోతున్నారంట!
పోలీసువారు జామీను లేసుక పొమ్మంటే, అసమయానికి రంగ
జెల్లాకి అదారి నోస్తున్నాడంట, పాపం. బాబుగార్ని నాకే
ష్టి లేవనెత్తాడంట!

విశ్వా—(ఆందోళనముతో) అన్నన్నా! యెంత ప్రమాద మెంత
ప్రమాదము! దైవమా! నీవింత దారుణమున కొడిగట్టితివేమి!

ఆ. సకలసుగుణరాశి, శాంతి పయోరాశి
వినయ భరితుఁ, డతివివేకకలితుఁ;
డట్టివాని కిట్టి యాపద కలిగింప
బుద్ధి యెట్లు నీకుఁబుట్టె నయ్యొ!

(అనుచు సత్వరముగా నిష్క్రమించును.)

ఇది ప్రథమాంకము.



ద్వితీయాంకము

మొదటి రంగము

ప్రదేశము: రాజవీధి

[illegible] —(గొడుగు చేతఁ బట్టుకొని ప్రవేశించి)

పాట

(1) సారా కల్లూ సల్లగ వుంటే — రొక్కం శబ్బులు గంటినివుంటే
లోకములో నా కేటి పని!, యీలోకంతో నా కేటి పని!

(2) కాలవ లన్నీ కల్లే అయితే — సంద్రమంతా సారా అయితే
నలుగోస్తే నా కేటి బయం! కాటకం వస్తే యేటి బయం!

(3) సారా సీసా సంక నుండగా, సేతను సుట్టొకు సీకు లుండగా
హాయిగ పేణం పోవాలి, అప్పుడు సొర్గం రావాలి!

సందేయం వేటి? సారా తాగినావో నరసుకు; కల్లు తాగినోస్తే ఘుమఘుమ. కాపన్నవాడు నా కాలిగోరుమీదనుంచి బలాదూరు! అయితే, వొకటిమాత్రం నిజం: తాగేవాళ్ళ అదురుష్టం నంతా తాటిసారాయిలో కలిసిపోయింది అంటాను. నేనూ సిగురు సారా పోవడం, సిరి పోవడమే! ఆపూవిడిసిగురు రంగూ—ఆ సకల సంపెంగ వాసనా, ఆ అగ్గినిప్పు నిషా, వో! వో! గ్యాపకం వొస్తే, వొళ్ళు గగిపొడుస్తుంది! పాడు రమ్ము, ఈ రమ్మొచ్చి, బొమ్మలు తినేస్తోంది! అయిదుబుడ్లు తాగినా, అగ్గిపుల్ల మంటలాగ, అంతలోనే సల్లు! సాల్లోళ్ళు తాళ్ళకు నెంబర్లెయ్యడం వొచ్చాక, కల్లుకూడా కంగాళీ అయిపోయింది. కల్లు తాగితే

మునుపు, కవిలాసంలో వున్నట్టుండేది! ఇప్పుడు కల్లు తాగితే కళ్ళు తిరగడం, వొళ్ళుపెరగడం, పళ్ళురిరగడంతప్ప, పైనేమీ లేదు! కల్లు సవ్వుద్రిం యెక్కడుందో కనపర్చిందాకా, జవ నోళ్లను పట్టుకొని, బేపుల్నాకే గుత నైతే బేసుగ్గా వుండేది! (పరిక్రిమించి) నేను రంగంవెళ్ళి, ముకుపులమ్మ తీర్నానికి మూడేళ్ళు ఈమూడేళ్ళల్లోనూ ఊరంతా ముక్కలూ సెక్కలూఅయింది. బ్రాందిషాపులు పలచబడ్డాయి, సారాకొట్లు సగం పైనాయి, కల్లుదుకాణాలు కనబడకుండాసే పోయినాయి! కాఫీహోటేళ్ళు మాత్తరం కావాల్సినన్ని లేచాయి! కాని కల్లు కావలిస్తే కాసీ యెల్లిన బైల్లాలి! ఈదుకాణాలు దూరంగా తరింవేసినోణ్ణి, పడదీసి తన్నినా పాపం లేదు! వోయి రంగ! వోయి రంగా! నాసేతినిండా డబ్బే వుంటే, కాసీ రాంవేశ్వరాల్దాకా కల్లుసలివేందర్లు పెట్టించక పొయ్యేనా! డబ్బునోళ్ళ వోళ్ళకొక్కళ్ళకీతల్లో పూకన్నమాట లేదు. (ముందునకు జూచి) అదుగో సిపాయి సిన్నయ్యతాత! (పరిక్రిమించిం ఏం సిన్నయ్యతాతా! యెల్లా వునావు?

చిన్న—(ప్రవేశించి) అదిగో, రంగ డెప్పుడో రంగన్నుంచిదిగాడే?

రంగ—మొన్నటి వోడలో వొచ్చాను తాతా!

చిన్న—ఎన్నాళ్ళ కొచ్చావు! ఏంవిటి రంగం విసేసాలు?

రంగ—అబ్బో! రంగం సంగతి సెప్పడానికి నాతరంవా, నాయబ్బ తరంవా! ఎవణ్ణి సూసినా, సేతినిండా డబ్బు, కడుపునిండా సారా! పెతియాదిని బ్రాందిషాపు, సందుసందుకూ సారాకొట్టు! బ్రాంది సారాలు తాగితే బర్మావోడే తాగాలి; అయితే, రమ్ము సారా వొచ్చాక, రంగాన్ని కూడా పోకుతగ్గిందంట.

చిన్న—మేం వెళ్లిన్నాటికి రమ్మింకా రాలేదు.

రంగ—ఏంవిటీ! అయితే నువ్వు రంగం సూశా వన్నమాటే!

చిన్న—వొక్కరంగంవేనా?, రంగం మోరీను, టోకీ, సింగపూరు, మాండలే, వొకటేంవిటి, ఆటూపంతా సుట్టబెట్టాం. అసలుఆవా

రాజును పట్టుకున్న దెవరు? నేఁవు కామూ? అప్పుడేగా ఆకా శాన్నుంచి సుక్కలు రాలాయి! మాపటాలఁ వెళ్ళకపోతేమాండ లీకోట దొరికేదా! ఆరాజు సింవాసనాన్ని ఆరువొందల వజ్జిరా లున్నాయి! కోటలో యెటు తిరిగినా కోడిగుడ్డంతేసిరత్తనాలు కాళ్ళకు తగలేవి!

రంగ—రత్తనాలేనా! రమ్ముసారా యేఁవైనా వుండేదా?

చిన్న—రమ్మింకా రాలేదన్నాగా? ఇట్టఁవొచ్చి నంత యిప్పసారా పట్టసారా దొరికాయి.

రంగ—అయితే నువ్వు సేనాసారాలు సూశా వన్నమాట!

చిన్న—సూశాను గానీ, 'పాఁవ్రుమంతరం నేర్పుతున్నానక, పత్తిరిసేవ మొదలెట్టి, కల్లు సారాలు కంట సూట్టం మానేశాను.

రంగ—సరేగానీ బాబుగా రెల్లా వున్నారు?

చిన్న—బాబుగారు బంగారంలా గున్నారు. అన్నట్టు సెప్ప లేదు! బాబుగారు పట్టిప్పాడు నువ్వు సేసిన సేవకు, బగుమతి యివ్వడా నికి పిలమంటే, నువ్వురంగఁ వెళ్లినట్లు నేనే సెప్పాను. అప్పట్లో నువ్వింగటే అడిగిన యీనాఁ విచ్చేవారు. నిజంగా బాబుగా రప్పుడు నీమూలాన్ని బతికారు!

రంగ--తప్పు తప్పు. నామూలాన్ని కాదు, సఁవయానికి నాచేతులో వున్న సారాసుక్క మూలాన్ని బతికారు! ఆపట్టపాటుకే ఆ సుక్క పడకపోతే, ఆపాట్న గుటుక్కు మనవలసిందే!

చిన్న—అయితే బాబు!, అయ్యగారు ఠీకాడికి తెచ్చింది నీసేతి బోణీయేనా!

రంగ—అదేంటదేంటి? ఏకాడికి తెచ్చిందేంటి?

చిన్న—ఏకాడికా, (మెల్లగా) తాగినోడంటే తరఁవేశేకాణ్ణుంచి తాగు మోతుల్నిసూట్టా కూకుండబెట్టుకుని, తప్పతాగేకాడికి! కావోసినంత సొమ్ముతో కలకల్లాడేకాణ్ణుంచి,అరవ్వయ్యోల్లాంకా అప్పుసేసే కాడికి! ఉుపాలి తెలిసిందా?

రంగ – (ఆశ్చర్యంతో) నిజంగానే?

చిన్న—అమ్మ తోడు! ఆహూరాజు మీద సేఠజీ వాడు తాగినా!

రంగ—అవును నవును! అంత కాశ్చర్యం వేస్తంది! నానమ్మటును నా కెలా తగులుకుందో తెల్సునా? మా బాబుదినానికి మూసా జయ్యాన్న నచ్చినోడు కానికాడు పుచ్చుకొని కాస్త కాస్త సేపుల్లో పోశాడు! ఆకానిడబ్బు సెప్పేనోమా, కాదా వాడు ..... పట్టుకుంది. అయితే, బాబుగారికి కార్యం ఐయింది?

చిన్న—కావోసినంత బలవంతం మీద నిగా కాస్త ..... జరిగింది. ఆ మొనక, అమ్మగారున్నారు మంచా పేమ, ... రాలేదు. అయితే, రంగాన్నుంచి అప్పుడే వచ్చావేం?

రంగ—అబ్బో ఆగోడవ సేనా వుంది. ..... సారాకొట్టులో జగడం పెరిగి ..... పోలీసోళ్ళ కంపకుండా ..... .

చిన్న—అల్లాగయితే నీ సేతికొంత ..... పన్నమా! ఏం తెచ్చావు రంగాబున్నుంచి?

రంగా—రంగాన్ని ..... రహస్యంగా ..... పెట్టి, పట్టుకువాలూ, ... కొక్కెం మాత్రం తెచ్చాను. ..... పచ్చినా ..... పయినలయ్యాయి. ..... పెట్టనున్నాను. ..... గట్టును ..... .

చిన్న—సత్తే, ... సెప్పగా ..... ! ..... పడితే యేదో పని సెప్పకపూనా..... కొస్తాను పద.

రంగ—సెరమగా ..... ?

చిన్న—బాబు గారికి దాపరించిన బాటిల్ ..... లో ..... ! తక్కిన మాటలు తరువాత సెబుతాలే!

(ఇద్దరు నిష్క్రమింతురు.)

———

రెండవ రంగము

ప్రదేశము — రఘునాథరావుగారి మేడమీఁద గది.

ప్రవేశము — బ్రాందిసీసాలును గ్లాసులును గల బల్లకు జేరియొకవైపున గూర్చుండి... రఘునాథరావు గారు, శర్మ.

రఘు — సరికాని, యొక సందేహము —

చ. ననుసు తపాలును స్మిరింపు సురాతని పేర్మి వహించు; బుద్ధి య
య్యనఁ గిరణాంబులం గనుల నెర్రిలఁ యస్తమితాన మొందుఁ; జ
య్యన నిఖిలాంగకంబులును యంత్రతమునం ఘటియించినట్లు క్రొ
లును. మఘు నీవ యేటి కిలంబోన నిషేధ మొనర్చిరో బుధుల్!

శర్మ — అనుమానము (Doubl) నే నిప్పుడే క్లియరాఫ్ (Clear off) చేసెదను గాని, ఇంకొక గ్లాసు కానిండు

రఘు — (నవ్వి) దానికేమి దానిచేసిన కాని త్రాగుడు కావలయును!

ఇద్దరును — (బ్రాందితో గ్లాసులు నింపి, త్రాగుచుందురు)

రఘు — దీనితో నీ వెన్నిగ్లాసులు ?

శర్మ — ఎన్నియో యొక్కటికి, అన్నియుఁ గలిసి యొకటేగా! మీరో?

రఘు — నేను మూడే కాని నా కప్పుడే మత్తుకుటలు పట్టుచున్నవి! ఏమి చిత్రమో కాని, యెన్నిగ్లాసులు పడినను నీ వేమియుఁ జలింపనే చలింపవు!

శర్మ — అదిగో అదియే మనయొద్ద నున్న యతిశయము.

ఉ. త్రాగుట గొప్పకాదు పది బ్రాందులు త్రాగిన మూలపానాలలన్
వ్రాఁగక, తెలుపోక, వస త్రాగిన సిగ్గువిధాన వెఱ్ఱిగా
వాఁగక, యొడ్డకుం బడిన వానన గొట్టఁగ నీక వీధులన్
దోఁగక; పెంటకుప్పలను దోరక యొప్పుట గొప్ప నా మనన్.

రఘు — సరే కాని, నా సందేహము తీర్చినావు కావు.

శర్మ — బాబూ! మన పెద్దల తెలివితేటలు మనకుఁ బూర్తిగాఁ దెలిసిన తరువాతఁ గూడ మన కీ సందేహ మెందులకు?

చ. దినకరుఁ డంబరస్థలిని దేరిపయిం జను నన్నవాఁడు; అ
వ్వనరుహబాంధవారుల నవారిగ సర్పము మ్రింగు నన్నవాఁ
రనువుగ నర్థవార్ధులకు హాస్యులు చెప్పినవారు మన్వయ నుం
టిన దురితం బటంచుఁ బ్రికటించుటలో విపరీత మున్నదే!

రఘు—నాన్సెన్సు (Nonsense) నా కామాట నచ్చలేదు.

ఉ. మానమునందు, శాస్త్రపరిమాణమునందు, వివేకమందు, వి
జ్ఞానమునందు, నాగరిక సంపదయందుఁ, గళారహాస్య సం
ధానమునం దశేష వసుధాస్థలికి న్మన దేశమే గురు
స్థాన మటంచుఁ దెలె! సుర సంగతి మనవా రెఱుంగరే?

శర్మ—అట్లయిన నొకటి కానలెను. అట్టి భయమే పెట్టకపోయినచో, నందఱు నదే మరగి, మనవంటివారి కందకుండఁ జేయుదు రని యట్లు నిషేధించియుండురు. అయినను, మనవారలయున్నసము, అనుభవజ్ఞులైన యింగిలీషు వారన్నమాట యిది.

* హీ మస్టు డ్రింకు విస్కీ ఆఫ్ ది స్ట్రాంగెస్టు కైండు
టు స్టెడీ హిజ్ నర్వు అండు స్ట్రెంగ్తెన్ హిజ్ మైండు.

రఘు—నరేకాని, ఆదిలో నీ కీ యభ్యాసమెట్లు సంప్రాప్తమైనది?

శర్మ—అబ్బో! ఆ గ్రంథము, అరేబియన్ నైట్సంత యున్నది. మఱియొకగ్లాసు వేసికొని మనవిచేసెదను. (అని యట్లుచేసి) నేను స్కూలులోఁ జదువుకొనుచుండగా, మాటిమాటికి నొక సారి మాచేత నొకనాటక మాడించినారు. అంతట, నాదృష్టి చదువుమీఁదినుండి, సరాసరి నాటకములమీఁదికి నడచినది. ఆపాటున మాయూరు నందలి ఆంధ్రయువజన సంతోష సంగీత సరస్వతి హిందూనాటక సమాజ సంఘ సభలోఁ జేరినాను. నాటకసంఘము పేరెక్క నామమునకుఁ గాఁబోలు నవ్వుచున్నారు! ఇప్పటిపేరు లింకను నమజగాయ్య, గర్తర బిత్తర, కొకి బికి కొల్లేటి చేద్రాకులుగా!

* He must drink Whisky of the strongest Kind
To steady his nerve and strengthen his mind.

రఘు — కొనవన్న వా రేవరు?, నీకథ కానిమ్ము. అందుం జేరినావు.

శర్మ—చేరంగానే సంఘమువారు నా సరదా చూచి, నూన్యాగు మీూనము నున్నంగాగొరిగించి, చిన్నచిన్న స్త్రీవేషములు వేయిం చుటకు మొదలుపెట్టినారు. కాని - యేమిలాభము? గంపెడు సిగ్గు! పెండ్లికూతురివలె రంగస్థలమున కరిగి, పేడకుప్పవలెం జతికిలంబడిపోవువాండను! సభ్యులవంకం గన్నెత్తి చూచితినా, చలి జ్వరము వచ్చినంత పడంకు! మా మేనేజరు మంచి బాటిల్ మాష్టరు! ఆదినములలో నేనాయనదినచర్యలనుగూర్చి యల్లిన పద్యము పాడువనా? —

సీ. మార్నింగు (Morning) కాంగానె మంచము లీవింగు (Leaving)
మొగము వాషింగు (Washing) చక్కంగసిటింగు (Sitting)
కార్కు (Cork) రిమూవింగు (Removing) గ్లాసులుఫిల్లింగు (Filling)
గడగడ డ్రింకింగు (Drinking) గ్రంబులింగు (Grumbling)
భార్యతో ఫ్లైటింగు (Fighting) బయటికి మార్చింగు (Marching)
క్లబ్బును రీచింగు చేసి (Reaching) గాంబులింగు (Gambling)
విత్తము లాసింగు! (Losing) చిత్తము రేవింగు (Raving)
వెంటనే డ్రింకింగు (Drinking) వేవరింగు (Wavering)
మరల మరల రిపీటింగు (Repeating) మట్టరింగు (Muttering)
బసకు స్టార్టింగు (Starting) జేబులు ప్లండరింగు (Plundering)
దారిపొడుగున డాన్సింగు (Dancing) థండరింగు (Thundering)
సారెసారెకు రోలింగు (Rolling) స్లంబరింగు (Slumbering)

రఘు. (పకపక నవ్వి) ఓరీ నీ పద్యము కాల! ప్రాణములు తీసినావు?

శర్మ—ప్రతిరోగమునకు బ్రాందిచుక్క పరమౌషధ మని యాయన సిద్ధాంతము. ఆసిద్ధాంతము ననుసరించి యొకనాం డాయన నా రోగమున కొక యవున్సుబ్రాంది త్రాగించెను. ఆపూంట నా యాట నిప్పుత్రొక్కినకోతిని నీవా నేనా యనునట్లు నడచినది! అందువల్ల, నాండు మొదలు నా కది మంచైనది. ఆయనచుక్క

హెచ్చినకొలఁది నాచుట్టుకొలతయు హెచ్చినది. నాచుట్టుకొ
లతము హెచ్చినకొలఁది యూయన మక్కువయు హెచ్చినది. ఈవి
ధావిధముగా నాయన పెట్టిన బిచ్చము దినదినప్రవర్ధమానముగ
సాగుచున్నది! నాకథ యిది. దయచేసి, మీకథ [illegible]
పితిరా విన్నియూనఁదలంచెదను. వివాహసక్రమింపబోవలె [illegible]
మరల నోరు తడుపుకొనెద. (అని మరల [illegible])

రఘు — నాకథ నాకే వింతగాఁ దోచునంత విచిత్రమైనది! మొన్న
మొన్నటివఱకును, మద్యపానమును నాకంటె నిరసించువారు
మనయిండియాలో లేరు! అట్టిస్థితిలో, ఒకనాఁడు నేనొక [illegible]
గుఱ్ఱమునెక్కి షికారుపోవుటయు నొకచోట నది బెదరి బెగ్గలు
పడుటయు నేను దత్తరిల్లి తలక్రిందగుటయు, [illegible]
టయుఁ దటస్థించినది. ఆఘాటనే, [illegible]
గొలువునుండితొలగింపఁబడి, పైవయోగమున, [illegible]
నాచేరువకు వచ్చియున్న నాపరిచారక[illegible]డు నాపాటు
చూచి, చప్పునఁ దనకడనున్న సారాయి [illegible] నోటఁ బోసెను!
అమ్మగతలోఁ గిమ్మనకుండ నాచుక్కలు [illegible]! అప్పు
డెట్టెగిన దంతవడకే. మఱునాఁడు మధ్యాహ్నమునకు మరలఁ
దెలివి వచ్చినది. కాని, తాళవశముకాని తలపోటు! డాక్టరు
నాబాధ చూచి, గ్లాసుడో నింత యరకు తెచ్చి పోసెను.
దానిచే మరల మైమఱచి నిద్రించితిని. కాని మేలుకువ రాఁగానే
తలపోటు మరల దాపురమైనది! మరల డాక్టరు మందు తెచ్చి
పోసెను. ఈ విధముగాఁ దెలివి వెంబడినె తలపోటు....తలపోటు
వెంబడినె డాక్టరు గారి పరమౌషధము!

శర్మ — సరే, సంగతి బోధపడినది. ఆ పరమౌషధము బ్రాంది!

రఘు — యూ ఆర్ రైట్! (You are right) కాని యీసంగతి
నాకప్పటికి దెలియదు. గాయముమానినపిమ్మటఁగూడ గ్రహచా
రవుఁదలపోటు మానకపోఁగా, డాక్టరు తా నిచ్చుచువచ్చిన యర

ఖది యని తెలిపి - బాధానివృత్తి యగువఱకును బ్రాందిసేవ తప్పదని చెప్పెను! ఇంకఁ జేయవలసిన దేమున్నది?-

సీ. పదిలముగా గవాటమును వైచి, యొకంత నె కూరుచుండి యీ గది నొక కొన్నినాళ్ళు- నిటఁ గాదని మావనవాటి కేగి పూ పొదలను గొన్నినాళ్ళు-నికుపూటల మందుగఁ గ్రోలి క్రోలి, హా! తుద కిటు రేవు మూపులను దుష్టిగఁ డాగెడుదాఁక వచ్చితిన్!

పేర—ఇంకఁ జెప్పనక్కఱ లేదు. ప్రపంచమునందలి పై తరగతి త్రాగుబోతులలో-వందకుఁ దొంబదిమంది వైద్యులవల్ల వక్రించినవారే!

గీ. తథ్యము వచింతు- మద్యసుందరికి గన్న
తండ్రి వైద్యుడు, వెలయాలు తల్లి; వైష్ణ
వుండు చెలికాడు; తద్వర్తకుండు దాత;
జారులుం, జోరులు, నిశాచరులు, మంత్రి
వాదులుం, జూదగులు, నటుల్ వలపుమగలు!

రఘు - అయినను, నేనాయన చెప్పగానే నొత్తబడలేదు. అనేక సాధనములు చేసి చూచినాను. కాని, వానితోఁగాని తలపోటు తగ్గెడిదే కాదు! చివరకొక సంవత్సరమున కాశిరోవేదనపోయినది. అయిననేమి అప్పటికి యది నెన్నెముకనఱకును వేరుతన్నినది!

శర్మ—(తనలో) కనుకనే, మావంటి వాండ్రకింత గ్రాసము దొరకుచున్నది! (పయికి) అయిన, నందులకు మీరన్యథా భావింప నవసరము లేదు.

* ఏలిటిల్ విస్కీ, నౌ అండ్ దెన్,
యీజ్ రెలిష్డు బై ది బెస్టు ఆఫ్ మెన్.

అని కారికలే యున్నవి. అది కాక - మీరు గుఱ్ఱముమీది నుండి పడినప్పుడు మీ సేవకుడు పోసినచుక్కలే మీప్రాణములను నిలిపినవి. కాకున్నచోడనే కాళ్లు సేతులు చల్లబడెడివి. మద్యము యొక్క మహిమకు మేర యున్నదా!

*A little whisky, now and then, Is relished by the best of men.

సీ. కసుగందు వాఁడొక గ్లాసు వేసినఁ గాని
హనుమంతునకు గంగ దాటు నేర్పు
మూఁగవాఁ డొక్క డ్రాముం గొన్నసహాయించి
వేనోళ్ల శేషుని వెక్కిరించు
పిటికివాఁ డొక యౌన్సు సీల్చినయంత నే
యుత్తరు చెంపపై నూచిగొట్టు
పుంస్త్వహీనుం డొక పుడిసెడు గొనఁగానె
సింహబలుం బట్టి చిత్తుచేయు
పరమలోభి యొక్క పాత్రిడు సేవింప
దానకర్ణుఁ దరిమి తరిమి కొట్టు
శోకభరితుఁ డొక్క సోలెఁడు గ్రోలిన
నోడలు మఱచి హర్షజలధి మునుఁగు!

రత్నము — (నవ్వి) ఇదిగో-యీ నీధోరణియే యింకనూ ఆనుచున్నది!

శేషన్న—నామాటలు మీరట్లు నవ్వులఁ బుచ్చఁదగినవి కావు. జగత్ప్రఖ్యాతి వడసిన-షేక్స్పియర్ త్రాగుబోతు, మెరిడిత్ త్రాగుబోతు; విల్సన్ త్రాగుబోతు, నెల్సన్ త్రాగుబోతు; మనవాఁడు వ్యాసుఁడు త్రాగుబోతు, వాల్మీకి త్రాగుబోతు; కాళిదాసు త్రాగుబోతు; కబీరుదాసు త్రాగుబోతు; సుబ్రహ్మణ్యుని యెల్ల దేవతలు త్రాగుబోతులు, మును లందఱు త్రాగుబోతులు. ఇప్పటి నాగరక ప్రపంచములో త్రాగనివానికి త్రావే లేదు! త్రాగినవాఁడేయూరికితలమానికము - త్రాగినవాఁడేనలుగురిలో తగవరి! త్రాగినవానికే యూరిలో దాక్షిణ్యము- త్రాగినవానికే యింటిలో ధర్మపిండము! త్రాగినవానికే సభలో తాంబూలము- త్రాగినవానికే మేజువాణీలో దండము! ప్రభువు త్రాగక పాలింపలేఁడు. సేవకుఁడు త్రాగక సేవింపలేడు! వకీలు త్రాగక వాక్కు మెదపలేడు. వైద్యుడు త్రాగక వ్యాధినిగనిపెట్టలేఁడు. కవి త్రాగక కలముపట్టలేఁడు-గాయకుఁడు త్రాగక కంఠమెత్త

లేదు! ప్రాణమై తాగక పులికాపు పెట్టలేడు – అర్చకుడు తాగక హోమమై పట్టలేడు! వంటవాడు తాగక వండలేడు– వర్షనవాకు త్రాగక వర్షింపలేదు! పెండ్లిలో తాగుదుము, పేరంటములో త్రాగుదుము, పిండములో త్రాగుదుము, పీనుగోలువులో త్రాగుదుము, సభ్యులో త్రాగుదుము, గ్రంథపఠనలో త్రాగుదుము, రప్పలో త్రాగుదుము. రైలులో త్రాగుదుము, భోగములో త్రాగుదుము రోగములో త్రాగుదుము, చావులో త్రాగుదుము, శ్రాద్ధములో త్రాగుదుము! శుద్ధముగా త్రాగుదుము. ఇష్టదేవమువలె నిహపర సాధనమై-పదునాలుగు పేకలవలె ప్రపంచమంతయు నిండి-గాలి వెలుగులవలె సారవాసరములను బడసినది. పడయుచున్నది, పడయు నున్నది!

[illegible] – (పకపకనవ్వి) ఓకీ నీ లెక్చరు కాల! టెంపరెన్సు సొసైటీ వారి (Temperance Society) దుంప తెంపేదుమన్నాను వే! సరికాని, ఈ మాదుర్వ్యసనమున కింతవులోనగుటకుఁగారణమేమి?

[illegible] – దాని మహిమయే దానికిఁ గారణము. ఆమహిమ నెంతున్నదా!

సీ. త్రాగిందిసీసా కంటఁ బడఁగానె వరహాల
పాతు కాన్పించినపగిదిఁ దోఁచు!
వద్దా యనుచును గొంతుకు– చప్పుడైనంతనె
జయభేరి విన్నంత సంబ్రమొదవు!
దొడదొడ గ్లాసులోఁ దొలికించు సమయాన
నమృతంబు పడుచున్నయట్టులుండు!
చుఱ్ఱుచుఱ్ఱని గొంతులోఁ జొచ్చునపుడు తడి, పోయి
నట్టిప్రాణము వచ్చి నట్టు తోఁచు!
ఆవల, నానందవార్ధి నోలాడునట్లు
స్వర్గభూమి విహారము సలుపునట్లు
రంభ కౌఁగిలిలోన నిద్దుర గ్రమ్మినట్లు
తన్మయావస్థలోనఁ జన్మము సుఖించు!

[illegible] – అసహాయవాదులు దాని నంత మొందింపఁజూచుచున్నారే.

శర్మ—అనహాయ శూరులు కారు సరిగదా – హరిహరాదులు కూడ దాని నంత మొందింప లేరు! ఏమందురా? –వారి సన్నుతికొనఁ గల మహానుభావులు నైన్సాయి సభలోఁగూడఁ గలరు! ఆ పైని ఎలెక్షనులో దాని కిప్పుడు నెక్కుడ లేని ప్రాముఖ్యత యు కలిగినది! విన్నారో లేదో మొన్నటిమ్యూనిసిపల్ యెలెక్షను సందర్భమున–సారాకొట్లు, మ్యూనిసిపల్ కచేరీలమధ్య–నున్నట్లు దిరుపతి మొక్కుల బిచ్చగాండ్రవలె శ్రీట శ్రీటు నూరలిరా రంట! దీనికేమిగాని–క్లబ్బులో గానసభ యంట– వెప్పుడనూ!

రఘు—చీట్లాట గుంపులో మనక్లబ్బు–శివలింగ తిరునాళ్ళను నుంచు యుండును గదా–ఆగందరగోళములో గానసభ కూడనా!

శర్మ—అసలు, మీకు, సంగీతమునందుఁ జవి కలదా?

రఘు—సంగీతమునందుఁ జవి లేకపో లేదుగాని

చ. బిరడలు త్రిప్పి, తంత్రులను బెళ్ళు తెత్రించి, ముక్కుల్నటించి, తం
బుర శ్రుతిచేసి, గొంతుకఫముక్ సకిలింపుల నెట్టి. గూబపై
కరము గదించి, వాతపొరి క్రిమ్మిన చందమున స్వీకారపై
ఖరి సభలోన గింజుకొను గాయకుఁడన్న ససహ్యమే సుమా!

శర్మ—అట్లయిన, మీకాడు పాటపైనాదరము పోవునన్నమాట!

రఘు—అఁదుపాట యనన్యజ్ఞప్తికి వచ్చినది. మొన్నరాత్రి ... నొక పెండ్లి యూరేగింపు వచ్చినది. ఆయూరేగింపు మేళవాణిలో నొకతె పాడినది గదా, అస్వరమాధుర్య మేమని చెప్పుదును!

శర్మ—స్వరమాధుర్యమేనా – దాని సౌందర్యమాధుర్యము కూడఁ జిత్తగించినారా?

రఘు—అంతవఱకు జరుగుట కవకాశము లేకపోయినది.

శర్మ—(తనలో) సెబాసు! అసలైన ఆపర్ట్యూనిటీ (Opportunity) దొరికినది! ఈసందర్భములో నీతనికి మమతకలిగించి, దాని యింటికిఁ దార్పఁగలిగితినా–నాయదృష్టము నాలుగుకాళ్ళమీఁద

నచ్చిన నన్నుచూచి! బహుకాలమునుండి దానిపై నాకుఁగల భ్రమయిఁక దీఱును. ఈయొజ్జచేత నీతకు నాచేతి కీలుబొమ్మయు నగును! ఏమిఛాన్సు (Chance)! టూబర్డ్సు విత్ వన్ స్టోన్!
(Two birds with one stone)

రఘు—ఏమిటి యాలోచించుచున్నావు?

శర్మ—ఏమని చెప్పఁగలను! దాని యందము చూచిన దనఁగానే నా డెందము కరిఁగిపోయినది!

రఘు—అ దేమి??

శర్మ—అ దేనేమిటి?— ఆ సౌందర్యరాశిని చూడనివి చూపులా!

రఘు—ఎవతె యా యువతి?

శర్మ—దానితల్లి దానికి పెట్టిన పేరు: కస్తూరి—దాని సౌందర్యమును బట్టి లోకులు పెట్టిన పేరు సెర్చిలైటు! (Search light)

రఘు—ఆ కంఠస్వర మాకస్తూరిదే యని నీ వెటు చెప్పఁగలవు?

శర్మ—ఆ సమయమున నేనుగూడ నా మేజువాణిలోనే యున్నాను. ఉండకపోయినను జెప్పఁగలను. అట్టికంఠస్వరముకల దీయూరిలో నదితప్ప యింకొకతె లేనే లేదు.

రఘు—(నవ్వుచు)అట్లయిన, నీ వీ యూరిలోని ఆటకత్తెల నందఱ నెరుఁగుదు నన్నమాటయే!

శర్మ—ఎంతమాట! అంతో యింతో చేయునది వైద్యముకదా?

రఘు—అట్లయిన, నీసారి యాసెర్చిలైటీవీధిని వచ్చినప్పుడు — ఎన్ని కాండిల్సు పవరు (Candles power) కలదో చూచెదలెమ్ము.


శర్మ—అట్లయిన యా కాపవరు లేపి చూపఁగలను!

రఘు—అ దెట్లు?

శర్మ—ఎట్లా?— మరల నొకసారి రవంత మధుసేవ చేసి మనవి చేసెదను. కాసింత మీరుకూడ కానిండు.

ఇద్దఱు—(గ్లాసులు నింపి నోటఁ బోసికొనుచుండఁగా— తెర పడును)

ఇది ద్వితీయాంకము.



తృతీయాంకము

ప్రవేశము:—కస్తూరి యిల్లు.

ప్రవేశము:—కుర్చీపైఁ గూర్చుండి శర్మ, యెదుట నిలుచుండి కస్తూరి

కస్తూ—పంతులుగారికి నామీఁద నేఁడు సరిపూర్ణకటాక్షము వచ్చినది.

శర్మ—ఇదిగో! మొదలే నేను పుస్తకము మొగమోటమితో వచ్చినాను! అట్టి పెద్దమాటలు విసిరి న నన్నడలఁగొట్టకు!

కస్తూ—ఎంతమాట! తాయారుమీఁద మీకు తగనియిష్ట మున్న వాడుక. అందుచేత నట్లన్నాను.

శర్మ—నిజమే కాని - నీచపుముండ నిలుపుకొనలేక పోయినది! కులమువానిని మరగి కూటిలో మన్ను వేసికొన్నది!

కస్తూ—అట్లయిన, దానియింటికి మీరు దయచేయుట లేదన్నమాట!

శర్మ—నీతోడు! నీతో నే నబద్ధ మాడుదునా? కులమువాఁడు పొరలి వెళ్ళిన ప్రక్కమీఁద-కుక్క-నక్కవలెఁ గూలఁబడినవానివలె వచ్చినప్పు డాగుమ్మము త్రొక్కుటకంటెఁ గూడనిపని యున్నదా! ఒక్క తాయారే కాదు - ఇపు డెక్కడఁ జూచిన నిదేతర్కము! కులమువాఁడు ముందు - కులమువాఁడు వెనుక!

సీ. సోమయాజులుగారి శోభనాంగికి, దాని
మద్దెల కాఁడె కా మారుమగఁడు!
ఆచారిగారి సింహాచలంబునకు గ
ట్టిల మోఁతగాఁడె కా వలపుమగఁడు!
పంతులుగారు చేపట్టిన యిందిరా
స్యకు ఫిడేల్ కాఁడె కా చాటుమగఁడు!

నాయకునిగాంచ ప్రాణము పెట్టునట్టి
　　　　　　ప్రీతి తిత్తికాఁడె కా వేరమగఁడు!
పెద్దకోమటి సొమ్ముకోఁ బెరిగినట్టి
మురహరికి తాళిగాఁడె కా ముద్దుమగఁడు!
ఇది యది యనంగ నేల నా యింటఁ గనిన
కులమువారలె విటులు సానులకు నేఁడు!

కస్తూ——అనోవ మెవ్వరి దని మీ యభిప్రాయము?—

సీ. సుబ్బిసెట్టి తెనాలి సుందరి యింటను
　　　　　　పక్కలు వైచి దీపములు పెట్టు!
పోట్టిపంతులు విరిబోణి మేళములకు
　　　　　　వెడలిన యూరెల్ల వెంబడించు!
కామశాస్త్రిలు పూల కనికి కూఁతుండ్రను
　　　　　　మగలఁ దెచ్చుటకు రేపగలు దిరుగు!
స్వామినాయఁడు తన సాని నన్నుల కప్ప
　　　　　　గించి, తా వీధివాకిటఁ బరుండు!
కొండమీఁద నున్న గోఁటి కానలెనన్నఁ
జచ్చి దైవమైనఁ దెచ్చి యిచ్చువారె
పాడుపనుల కిట్లు పాల్పడుచుండఁగ
సానిముండ లేమి సలుపకుండు?

శర్మ——ఎట్లయిననేమి, ఎక్కడనో నీవంటిది తప్ప, యేయింటఁ జూచి
　　నను, కులమువాని కుక్క కానిది లేదు!

కస్తూ——సరి సరి. నామాట కేమిలెండు, నామీఁది దయచేత నన్నిట్లు
　　పొడిగించుచున్నారు!

శర్మ——నీతోడు! నీసంగతి నీయెదుటఁ జెప్పవలసినదికాదు. నిశ్చ
　　యముగా నీవంటివాండ్రు కోటికి నూటికిఁ గొందఱైన నుండుట
　　చేతనే ప్రపంచము నిలిచినది. అందుచేతనే, నిన్నాకాశమున

కెత్తవలెనను తలంపుతో, మంచి స్కీమొకటి మనసులో స్థిర పఱచుకొని వచ్చినాను. నీతోడు, నీ యంగీకారమే తరువాయి.

కస్తూ — ఏదో విశేషము లేకున్న మీరు కేతెంచువారు కారని నేను మొదటనే యనుకొన్నాను. ఏమిటి యాస్కీము (Scheme)?

శర్మ — జమీందారు రఘునాథరావుగారికిని నాకును, జచ్చినఁ జావు బ్రతికిన బ్రతుకు అనునంత ఫ్రెండ్‌షిప్పు (Friendship).

గీ. కుడుచునప్పుడు నేనును గుడుపవలయు
ముడుచునప్పుడు నేనును ముడువవలయు;
కాయములు మావి రెండుగాఁ గానబడిన
మానసం బొక్కటియె కాని మాఱు లేదు.

కస్తూ — అంతవఱకు నే నాలకించినదే.

శర్మ — అట్లయిన నీకంతగాఁ జెప్పవలసిన పని లేదు. ఆ (Influence) యిన్‌ఫ్లూయన్సంతయు నీనిమిత్తము వినియోగించి, నిన్ను బంగారు పిచ్చుకను జేయుటకు నిశ్చయించుకొన్నాను!

కస్తూ — ఏ విధముగా?

శర్మ — ఏ విధముగా నేమిటి? — ఆతనకును నీకును అతుకుపెట్టి.

కస్తూ — (తనలో) ఇతనిరాక నా కిప్పు డర్థమైనది. కనుక నే నిప్పుడు కాసింత గడుసుతనముగా వెళ్ళవలెను.

శర్మ — ఏమిటి యాలోచించుచున్నావు?

కస్తూ — అనుకొన్న దొకటియు, ఆలకించినదింకొకటియునైన దని.

శర్మ — నీ వే మనుకొన్నావు?

కస్తూ — (మొగము చిట్లించి) సరే, నే నే మనుకొన్న నేమి! అందని మ్రానిపండున కఱ్ఱులు చాచుట యవివేకము కదా!

శర్మ — అనఁగా?

కస్తూ — అనఁగాను లేదు, వినఁగాను లేదు. కాని, ఆరాత్రి మీరు రాయూరేగింపులోని కెందులకు వచ్చినారు?

శర్మ — అందఱు నెందులకు వచ్చినారో, నేనందులకే.

కస్తూరి—ఆలాగునసా! ఆమాట తెలిసినచో - అందఱను జూచినకన్ను లనేనిమ్ములను జూచియుండెనేదానను! (అని చరాలునమరలును)

శర్మ—వెళ్లకు - వెళ్లకు - వెళ్ళిననొట్టు! (అని చటాలున లేచి, చేయి పట్టుకొని) ఇప్పు డన్నమాట యేమిటి? - అందఱను చూచిన కన్నులనే నన్నును జూచియుందువా? అట్లయిన, స్పెషల్ (Special) కంటితోఁ జూచినా నన్నమాటయే! నిజముగా నామీఁద నీ కట్టి యభిమానమే యున్నచో - నీపాదములపైఁ బ్రాణములు విడుచనా!

కస్తూ—అమ్మయొయ్యో! - ఆపనిమాత్రము వలదు! బ్రతికియున్నచోఁ గౌగిలించుకొనుటతో నైన భ్రమ తీర్చుకొనెదను.

శర్మ—(సంతోషముతో) వహ్వా! వహ్వా! వన్సుమోర్! వన్సుమోర్! ఏమి యేమిటీ? భ్రమా? - ఎవరిమీఁద? - నామీఁదనే! ఆ బంగారునోట - ఆముద్దులమాట మఱియొకసారి యను!

కస్తూరి—పిల్లికి చెలగాటము, ఎలుకకు ప్రాణపోకడ యనునట్లు-నామాట మీకు నవ్వులాటగా నున్నది! అదిగో - మరల నవ్వుచున్నారు! పోనిండు. నేనిఁక చెప్పనే చెప్పను! (అనిమరలును)

శర్మ—(మరలపట్టుకొని) నాతోడు! నన్ను చంపుకొని తిన్నట్లే! ఏదేదీ?– ఆరాత్రి నన్నుఁజూచినది మొదలు ?–చెప్పు మఱి–!

కస్తూరి—చెప్పుట కేమున్న దేమిటి?–

ఉ. అన్నము తిన్న నొట్టు! నిదు రన్నది పోయిన నంతకన్న నో!
ప్రన్నదము నిట్టివింత వినియేని యెఱుంగను! సిగ్గు సిగ్గు! నా
కన్నులివెంత ధుండగవుఁగన్నులొ-మీ వదనారవిందముం
గన్నక్షణంబునుండి మిముఁ గాంచుటకే పలవించు నిచ్చలున్!

శర్మ—హోయి హోయి! హోయి హోయి! అదృష్ట మనఁగా నాది! ఏదీ ఆపాటున నొక్కముద్దు పెట్టు! (అని కౌగిలించుకొని ముద్దాడి) ఇదిగో యిప్పుడు నాసంగతి చెప్పెద విను. నీకు నామీఁద నిన్ననో మొన్ననో కలిగినది కాని-నీమీఁద నాకు నిరుటినుండి పుట్టినది! అయిన నాస్థితిలో నీయింటఁ గాలు పెట్టుట కిష్టము లేక

మ. కనులార న్నినుఁ గాంచినైనఁ బనియుంగా వచ్చు నం [illegible]
పని యున్నట్టులె, వెత్తికుక్క—పసుసం బన్నాళు [illegible] సింం
కను దారాపుచు—నీవు మేళముల కేగ న్వేంట సే [illegible]
దినముల్పుచ్చితి—నా మొర ల్వినవె నాథా! ప్రపన్నార్తిహా!

కస్తూ—ఆఁడుదానికిని మగవారికిని గల యంతర మెంత యున్నదో చూచి తిరా! నిరుటినుండి మీరు నిప్పులుగప్పిన నిప్పువలె నుండుట—నిన్నఁ గాక మొన్నఁబుట్టిన నానలపు, నేనిట్టు బయటఁ బెట్టుకొనుచున్నాను.

శర్మ—ఇదిగో—నవ్వకుండ, నా మొగమువంకఁ దిన్నఁగఁ జూచి చెప్పు నీవు నిజముగా నన్ను వలచితివా?

కస్తూ—(చిరాకుతో) ఇదిగో యిదే పురుషుల యొద్దనున్న పుంజు!

శర్మ—నీ కోపము నీతోడు. ఆమాట మఱియొకసారి విని యానందింప వలెనని కాని—నిజముగా నీయందు నమ్మకము లేక కాదు. నీ మాట నమ్మనివాఁడు నీయింటఁ గుక్కయై పుట్టును గాక! నచ్చినదా? నచ్చినచో, నావంక నొకసారిచూచి నక్కు నవ్వవే! ఆఁ! చాలును! ఇక్కడి కొకరిమనసొకరికిఁ దెలిసినది గనుక, నీకు ముందుసంగతినిగూర్చి ముచ్చటింతము. నీకడ నేక వ్యాపరిక మేల—నా మెడికల్ ప్రాక్టీసువల్ల నాకు వచ్చునది నాసిగరెట్లకు జాలదు. అట్లుగాక, నిన్ను నేనే భరింపఁ గలిగినయెడల చక్రవర్తికైన నీసాన్నిధ్యము దొరకనిచ్చువాఁడను గాను. అందువల్ల రఘునాథరావుగారిని నీకప్పుడు పెట్టి, ఆయనద్వారా నిన్నాకాశమున కెత్తుటకును—ఆయనచాటున నీతో నానందించుటకును నిశ్చయించుకున్నాను. నీవుఁగూడ దీనికి 'ఎస్, (Yes) అంటివా — నీకు నా మీఁద నిజముగాఁ బ్రేమయున్నట్లే లెక్క.

కస్తూ—ఎస్సో గిస్సో నా కేమియుఁ దెలియదు. మగవారి యాలోచన మగవారికేగాని — అభము శుభము నెఱుఁగని యాఁడుదానికేమి తెలియును? అందును నేను పట్టి యమాయకురాలను. నాకంటికి నల్లని వన్నియు నీళ్ళు, తెల్లని వన్నియుఁ బాలు. నీట

మంచినను బాలముంచినను మీఁదే భారము. ఆవగింజంతకూడ నీ మాఁట కెన్నఁడు నష్టు చెప్పదానను మాత్రము కాను.

శర్మ—అదిగో - అదీ మాట! ఆమాటమీఁద నీవు నిలువఁబడితివా - యెల్లుండికి నీయొంటిని వేయివారముల నగలు తగిలించి, ఆవ లెల్లుండికి అయిదంతస్తుల మేడమీఁద గూర్చుండఁ బెట్టు భారమునాది. ఈరాత్రి రఘునాథరావుగారి సంచటి తెచ్చుకొని వచ్చెద. ఒక రహస్యము - ఆయనకుఁ గొంచెము చుక్క యల వాటున్నది; సరే నా సంగతి నీవు వినియే యుందువు. అన్నట్టు, నీ కేమయిన రవంత యలవాటున్నదా?

కస్తూరి—(తనలో) గనంతెకర్రే మేమి? ఘనాటకు బుద్ధి చాలదు. (పైకి) నా కంతగ నలవాటు లేదు - మీవంటివారు తటస్థ పడినప్పుడు మితముగాఁ బుచ్చుకొను నాదక కలదు.

శర్మ—సరి యింక నేమి - చాలును. ఇంకొకటి. ఇంతవఱకు కాయన బాకీంది నిక్షేపే కాని - నలుపునకు తెలుపు గదా. పడఁదీసి నీ విస్తారము పుష్పగంధములోనికి దింపవలెను. అప్పుడు కాని మన కాయన యందుకొనుఁడు, తెలిసినదా? - సోడా విస్కీలు నేను బంపెదను. తక్కిన పదార్థములు నీవు తయారుచేసి సిద్ధముగా నుంచుము. నేను పోయిరానా?

కస్తూరి—అమ్మయ్యో! అప్పుడే వెళ్ళెదరా! శీఘ్రముగా వచ్చెద నని నా చేతిలోఁ జేయి వేసినఁ గాని- నేను వెళ్ళనీయను.

శర్మ—ఓసి వెఱ్ఱిముండా! నిన్ను విడిచి నేనుమాత్రము నిమిష ముండ గలనా! అప్పటికప్పుడు - తొమ్మిది కొట్టునప్పటికి ఆయనయు నేను నిక్కడ నుందుము. ఒక్కటే మాట- ఆమూస మాయనది. అనుభవము మనది. ఈ మాట మనసులో నిడికొని, యెట్లు మసలవలెనో యట్లు మసలుము. ఒక్క ముద్దేదీ?. (అని ముద్దు పెట్టుకొని, నిష్క్రమించును.)

కస్తూ—(కుర్చీపైఁ గూర్చుండి) మొత్తముమీఁద నీతనికి నాపై మోజు గానే యున్నది. రఘునాథరావుగా రీతనిచేతి రాట్నపుఁ

దిరుగుడుగా నున్న దిదివరకు వినియె యున్నాను. ఏమో నస్త్రీ రిరేఖ బయటబడు కాలము వచ్చినది దేవా! ... గాని మండలముఁ గూడ నెంతచేసి ... !

సీ. కూటికిం గుడ్డకుఁ గూడఁ దిప్పలు వడ్డ
మీనాక్షి యగ్గాల మేపు కత్తె!
విటులకోసము వీధి వీధియుఁ దిరిగిన
మాణిదివాణంపు రాణి యుగ్గ!
కడకు చేపకుఁ గూడఁ గఱ్ఱుక్రిపడి
కనికికి మోటారుకారు ... నె!
పగలు గన్గొనినఁ దప్పక రాత్రి కల వగ
పడు రంగి జక్కిని పాణము ...!
వర్తకుడు, వైద్యుడు, వకీలు, నారకాంత —
యనెడు నీ వకారచతుష్టయము ... ;
ఆదినో, మధ్యనో, లేక యంతమునను
వెలిగి తీఱుదు రిల నొక వెలుగు వీరు.

మఱియొక విశేషము.

గీ. వర్తకున కూర సేయు; వైద్యున కొక
పతకమును: న్యాయవాదికి బంతి; వేశ్య
కున్నతపాళికం బిది యొదవెనను
పరపతియు, గౌరవము, నచ్చుబడియును హెచ్చు.

కాని, నేను నూఱ్ఱగించు వ్యసనాయమయములోఁ బడి నా స్వత్వము మఱచినాను. సోడా విస్కీ లతిఁడు పంపును. ... డిప్పిల్లలో పయినంచాలును సిద్ధము కాగలవు. నా ముస్తాబున కేమిటి చాలి ? అందును, దొంగకుఁ జిక్కినవలె ... యంగరక్ష కము. నా తల్లి మంచి సగలె కాని సన్నచీరలుకూడ నారాయి కొట్లకు సమర్పించుటకుఁ జచ్చినదే కాదు! నా తల్లిని, నన్నును గూడ మించినవాఁడు నా తమ్ముఁడు! అయినను; వాని ... వలసిన పని లేదు.

చ. తలఁపగ వారకాంతలకు త్రాగుడు; పాములకున్ సుషుప్తి; లో
భుల కమిత్రన్యాయమెచ్చ గల పుత్త్రులు; చోరులకుం బణాంబు; కా
పుల కెడ లేని స్వాతిగనుల్; పనివాండ్రకు బద్ధకంబు; బా
పల కసమృద్ధిగోసనగును బాల్ప్రిప్తిలకుండిగఁ బుట్ట శక్యమే!

వెంకశేశము (సత్వరముగాఁ బ్రవేశించి) అక్కయ్యా! అక్కయ్యా!
అప్పోసుబ్బారావ్ ఛీవం తగిలింది. అదేంచి ఒళ్లా పున్నావు?

కస్తూ — నా యొడంబు క్షేమే కాని, ఏమి యీ కంగారము?

వెంక — కాసింసాహేబు సమీపాద కన్నెత్తాం...

కస్తూ — ఏ కాసింసాహేబు? సిగంచారి మహాలో నిస్పృహబట్టులన ర్తకుఁడా?

వెంక — అత్తఁడే అత్తఁడే! నిన్న గుమ్మంలో నుంచుండగా నిన్ను చూశాట్ట- అప్పట్నాంచీ, అట్టాడికిన ట్లాడికిపోతున్నాడఁట. నన్ను వాడమున్నావో నిను! నేల చూపి నెత్తిగొట్టొచ్చును. ఇదిగో- యీ చోకా- అతని విచ్చుకుడే. చెపితే నమ్మవు- చేతి కేముక లేదు! రపంతొ నువ్వు రంగు చేశావంటే రత్నం కిల్పినట్టు కిల్పెయ్యొచ్చును నీకు సుందోపట్ట వచ్చాను. ఏం వంటావు?

కస్తూ అట్లయిన, నొక సంగతి చెప్పెద నాలకించుము: ఈ రాత్రి జమీందారు రఘునాథరావుగారు మనయింటికి రాఁగలరు-

వెంక — (ఆశ్చర్యముతో) ఏమిటీ! జమీందారుగారే! అబ్బో! అబ్బో! అయితే యింకేమి!- అదృష్టదేవత మా అక్కయ్య చుట్టకు అగ్గిని పుందించిందన్నమాటే! కల్లుకొల్లకు నేను కాసుమీద నెళ్లా నన్నమాటే! హా! హా! హాళ్ళుగరిపోతుస్తోంది! అయితే! అక్కయ్యా! యీ కబు రెల్లా వొచ్చింది?

కస్తూ — ఆ సంగతి యీనల చెప్పెదను. ముందీసంగతి విను: పనివచ్చు సరి కింట నొక పట్టుచీరయైన లేకపోయినది. సాహేబుకడ నొక సిల్కుచీర సంగ్రహింపఁగలవా?

వెంక — అబ్బే-అంతెంత పని. కాస్త నువ్వు కొంగు తాకించావంటే కావల్సినన్ని చీర్లు. ఇదుగో-యీ పొచ్చుకొస్తా, నుండు! (అని వెళ్లును)

కస్తూ— తురకనరసమునకు రవంత చుఱుకునన సునసనము చుఱుకు దనమునకు రవంత చుక్క యవసరము. (బీరువలోనుండి బ్రాందిసీసా తీసి కొంచెము త్రాగును.)

వెంక—(కాసింసాహేబుతోఁ బరిచేయించును.)

కస్తూ—(మందహాసముతో) సలాముండి— సాహేబుగారు !— సలాం !

కాసిం—(కంగాపుతో) సానిగారూ మాకీ సలాం సెప్పే— సానిగార్కి— మేం—సలాం మీాదా సలాం సెస్తాం! (అని సలాం చేయుచు—)

వెంక—అక్కయ్యా ! సాహేబు బావయ్యగారికి సినిమాపాటలా సరదా పుట్టింది. నిన్నట్నుంచి నీకోసం— నిప్పులో కాల్తున్నట్లు తిరుగుతున్నారు. వాళ్లు నుద్దెసితిరాం— వాల్తంపరూ కాలు తీస్తాను. ఏం బావయ్యగారూ?

కాసిం—ఠీక్ ఠీక్ ! మనుషులోనీ మాట— బయటికి— బరాబర సినిమా మీా ముంగలా యేశాన్. సుమ్మంగా నిమ్మళ్ళి సూశాం. ఘుమ్మనా మొఖాన్ని ఖుసూస్ చేశాం— ఘుండెల్లో, ఘుబుల్ ఘుబుల్ బయటెళ్లింది. సావుకీ దొబ్లాం— సంనుగాకానా కూకున్నాం—ఘుండెల్లో, ఘుబుల్, ఘుబుల్, ఘుబుల్ ! సవాలు సేస్కున్నాం— నాస్తాకానా కూకున్నాం— ఘుండెల్లో, ఘుబుల్ ఘుబుల్ ! ఘుబుల్ ! బీడీ గీడీ కాల్చుకున్నాం. నీ థానామీాదా తొంగున్నాం. ఘుండెల్లో, ఘుబుల్ ! ఘుబుల్ ! ఘుబుల్ ! కంటికీ రెప్పా తగిల్తే—గాడ్దే పూాదీ ఘుబుల్ !

కస్తూ— సిరా గుబులు నేను తీర్చేదఁ గాని— యిటు వచ్చి యీా కుర్చీపైఁ గూర్చుండుఁడు.

కాసిం—మాకీ కూకో మంటే కూసుంటాం— మళ్లి— గులామనీ కమ్మంటే—గులామళ్లి అవుతాం.

వెంక—బలే! బలే! మా బావయ్యగారినూాటి పద్యాలైంది!

కాసిం—(సంతోషముతో) అరే! అరే! అరే! మాంనీ సూాటి— దాదా ఆశింది నోయ్! మంచీమాట సెప్పింది వాన్కీ— మళ్లీ—మీనా

ఏక్ పుచోక్ ! (అని జేబులోని రూపాయులు తీసి) ఏక్, దో, తీన్, చార్, పాంచ్, ! (అని చేతిలో వేయును).

వెంక——(తనలో) నాది నాకు ముట్టింది! ఇప్పుడు నా వ నేమీ లేదు. ఇంతలో వోసారి కొట్టుకానికిపోయి చూచొస్తాను. (నిష్క్ర—)

కస్తూ——ఇటువచ్చి కూర్చుండరేమి? (అని చేయిపట్టి లాగును).

కాసిం——(పారవశ్యములో) హా! హా! క్యామజారే బాబా! క్యామజా!

కస్తూ——అయ్యో దేవుడా? అదే మట్లు కన్నులు తేలవేయుచున్నారు! కొంపతీసి గోవింద కొట్టరు గదా! (చేయి విడుచును)

కాసిం——అరే! అరే! సచ్చిపోతాం! సచ్చిపోతాం! సానీవారూ! మీకాళ్ళకి సలాం సేస్తాం–సెయ్యికి సెయ్యి తగిలిపిచ్చి–సెనంవూరు కోండి! మీరాకీస్తే తగిలేతల్కి – మాదిపానం మక్కాయెల్లింది!

కస్తూ——అలాగునా! అట్లయిన, నీసారి రెండుచేతులు తగిలించెద రెండు. (అని రెండుబుజములమీదను రెండుచేతులు వేయును)

కాసిం——(పారవశ్యముతో) అచ్ఛా! అచ్ఛా! అల్లా మీా సేతుల్లో అనల్ ఖుషీ బలె సౌఖ్యం పెట్టాడండీ! అందుకుశాత– బలే బలే వోళ్లంతా– మీా పాదాల్ మీాదా పానం యేస్తాన్.

కస్తూ——మా చేతులకు మీా అల్లా మఱియొక గుణముకూడ పెట్టినాడు. మీా జేబూలలో బ్రవేశించునటుకును మిలమిల లాడక మానవు. (అని జేబులు తడవి, యందలినోట్లుతీసి) అఁఅఁ, నోట్లు, నా కొరకే తెచ్చియుంటారు. నబాబు దస్తా యనగా ఇది.

కాసిం——అనీ మాట! ఆఫ్కా దయా మాకీ షల్లంగా వుంటే, సుక్కల్ సేతా నోట్లూా కుప్పల్ కుప్పల్ కక్కిస్తాం.

కస్తూ——అంతవారే మీారు. అన్నట్లు కూర్చుండరేమి? (అనిలాగును.)

కాసిం——పోస్తాం! పోస్తాం! జర్రా నిలంచి! (అని కాళ్ళ చెడావులు తీసి చేతఁ బట్టుకొని) బస్! చెలో!

కసూ——(నవ్వు బిగఁబట్టుకొని) చేతిలో చెడావు లెందుకు?

కాసిం——క్యా! చెడావ్ చోడ్దేనా? అచ్ఛా (క్రోడు క్రింద నైచి కూర్చుండి) మళ్లీ మీారూ కోండీ మాపానం పోరుస్తాదండి?

కస్తూ—అట్లన నిదిగో౽ జూస్కుంటావ. (అని యెదిలో౽ గుచ్చుకుండును)

కాసిం—(పారవశ్యముతో) అచ్ఛా! బొహుతచ్ఛా! అవల్ ఖుష్ యిస్తా (అందుకుంటే! అసూరా మస్తూ పలావ్ పేక్కాలో౽ ఝుక్కు యేసీ, మాస్తిరాకట్ నుకాం సేసీ, హాల్వా సేసీ, హాంజూంరా కోర్కి, బీడీ, కాల్సి. ఖుదాకె ఖీల్సి, గుమ్మె యాద్ పోయ్యింది.

కస్తూ—సరి కాని, సాహేబుగారు! మీకే గద్ద మెందుకు?

కాసిం—బోల్నా? కాపోళ్కి కాడీ; కమ్మోళ్కి పాడీ; గుమాస్తాల్కి సీడీ, ఖులాసాకి పీడీ; పజాపోళ్ళకి కోడీ; పలాన్రుకి కోడీ: రవ్వళ్కి ఘాడీ: రంపేకే కౌడీ; ముల్లుకే జడీ; ముసేయ్యాన్కి దాడీ; ముఖ్తెం, ముఫ్తీం. మీ అందాన్కి తోడూ మీనూనోక్కి దాడీన్పుంటే, నబ్బఘకీ మీ పాదాల్కాడా సచ్చింగే నూటు

కస్తూ—అయితే, హిందువులకు మీ గిన్నిటి స్వాతీనేక మంట కా?

కాసిం—అదీ మాటా! హిందువాడూ మీదా పెంచే కిందా గొర్రితే, మాదీ కిందా పెంచీ, మీదా గొర్రితాంగు. హిందువాడూ హెడం నంచీ ఘుస్కొరాస్తే, నూది ఘుస్సొంచి హెరాన్కి రాస్తాయ్. హిందూవాడూ హేసం సన్మితే, మాకీ ఘురా నవ్వుతాయ్. హిందూవాడూ శపం చేస్తే, మాదీ సమాక్ సేస్తాయి. హిందూవాడూ కాసీ యెల్తే, మాకీ మక్కా యెల్తాగే.

కస్తూ—హిందువులు కాళ్ళతో నడువ! మీరాగు తలలతో నడుస్తేము?

కాసిం—మాకీ తలా నేలకి తగిలిపిస్తే మాసిపోదండీ?

కస్తూ—మాసిపోయినచో, మడేలువానిచే నుతికించుకొనవచ్చునుగా?

కాసిం—వుతిక్తే దాడీ వూడీ పోదండి?

కస్తూ—(పక పక నవ్వి) అదా వచ్చినచిక్కు? (తనలో) అవురా! అమాయికత్వము! కనుకనే, యంతసామ్రాజ్యమును గంగలో౽ గలిపి, కుట్టుపనికిని, గుమ్మము కావలికిని సిద్ధమయినారు, (పయికి) సాహెబుగారు! మీ పూర్వు లెంతటివారో యెరుగుదురా?

కాసిం—జల్దీ సెప్పండి యింటాం.

కస్తూ—చెప్ప మనెదరా? (అని లేచి)

సీ. భరతఖండం బెల్ల పాలించి సిరులతోఁ
బూగినవారు మీా తురకవారు

కాసిం—అదీమాట, యిందండి యినాం. (అని యుంగర మిచ్చును)

కస్తూ—నీరుత్రై పోసుల పీరాధి సీరుల
గుర్తించినవారు మీా తురకవారు

కాసిం—అచ్ఛా! అచ్ఛా! మాసేక్ఖి కట్టియి స్త్రీ-మజా సూస్తాం.

కస్తూ—నవరత్న సింహాసనంబులఁ గూర్చుండి
త్రోవరించు వారు మీా తురకవారు

కాసిం—(దిగ్గున లేచి) థూ, కుర్చీమిాదా కూకుండ్-కుక్కా అయ్యాం.

కస్తూ—భోగంబునందును త్యాగంబునందును
తులలేనివారు మీా తురకవారు

కాసిం—బరాబర్! పండగా దిస్తే, పలావు తినిందా ఖుషీ సచ్చిపోతాం!

కస్తూ—హరనగులకు జాగీరు లూరి కొలువు
కాండ్రకెల్ల మిరాసీలు కవుల కగ్రి
హారములు. పండితులకు మాన్యంబు లొసఁగి
సుఖఁగలించినవారు మీా తురకవారు?

కాసిం—అదీమాటా! అంతా సెప్పించాస్కీ సానీ వార్కి మేం
సంతోషం సేస్తాం, కోరండి, అఫ్కా ఖుషీ, కోరండి!

కస్తూ—మాట తప్పరుగద?

కాసిం—మాటా తప్తే, తురకా బిడ్డా మానీ, హిందూక్ బిడ్డా బోలో!

కస్తూ—అయితే, యీరాత్రి సిల్కు-చీర కట్టుకొని హాయిగా మీాతో
నుండవలె నని యున్నది. పంపెదరా?

కాసిం—యిస్కా మాకీ తుఖ్డా యిదా సెప్పిందీ. కాకిమీాదా యేసీ,
కట్టా సీరల్ పంస్తాం-తమర్కి నచ్చిఅయిందీ రీతాఫ్ సేస్తోండి.

కస్తూ—కాకిమీాఁదను వలదు. గాడిదమీాఁదను వలదు. అదుగో మా
తమ్ముఁడు వచ్చుచున్నాఁడు. అతనిచేతఁబంపుఁడు.

కాసిం—అదీమాటా! హోబాగంగా హావ్వే తెస్కో, హమ్ సిరాస్ హిడ్డా హుండ కోస్తే— మాంకీ బాత్— సుదాంరం సుష్పకంకీ.

వెంక—ఏంవి టక్కయ్యా! యేమిటి ?

కష్టూ—మీతురక బావగారు సిలుకుచీర లిచ్చెదరట. వెంట వెళ్ళెను


వెంక—వో! రండీ బావయ్యగారూ, రండీ! (అని పట్టి లాగును.)

కాసిం అరే! హుజూరూ హాయ్ హుండూ! హుకుం తీస్కోని! సలామండీ సాహెబారూ. సలాం మన్నా మీకీ తగిల్చిచ్చి—హమ్కీ షెరీకం సాపుకీ యెల్తాయ్. సీరా కట్టీ సూరత్ సిష్టంగా హుంటే, మళ్ళీ వచ్చి మేం మజాఖా సూస్తాం! చెలో— సలాం!— సలాం, (అని వెంకటేశముతో నిష్క్రమించును.)

కష్టూ—ఇక్కడికి చీరబెంగ దీఱినది!

సీ. ఆఱిపోయిన చుట్ట కగ్గి చేకురినట్లు
ఆఁకటితఱి నన్న మమరినట్లు
లేవడిలో లాటరీ నచ్చి పడినట్లు
పొరుగూరులో నప్పు పుట్టినట్లు
నట్టేటఁ జేతికి నావ చిక్కినయట్లు
కఱవులో వర్షము కురిసినట్లు
బగ్గువేసఁగి నింట బఱ్ఱె యీనినయట్లు
పైబేస్తులో నాట వడినయట్లు
సమయమున కేగుదెంచి యీ సాహెబయ్య
పయికమూ యిచ్చె, చీరలుం బంపుచుండె,
మంచిదినములు కడు సమీపించెననుట
కింతకన్న నిదర్శన మేమి వలయు! (తెర పడును.)

ఇది తృతీయాంకము



చతుర్థాంకము

మొదటిరంగము

విశ్వా—(కాగితములు చేతఁ బట్టుకొని ప్రవేశించి) సంగతియ మేమిరా!-

గీ. మూర్ఖ భూపతి సేవయు, మూర్ఖ రోగి
వైద్యమును; మూర్ఖ భృత్యుని పాలనంబు;
మూర్ఖ శిష్యుని చదివింపు, మూర్ఖ భార్య
తోడ్తొ-పగవాని కేనియుఁ బొసఁగరాదు!

మా ప్రభువు మూర్ఖ ప్రభువు కాకపోయినను, మధుసేవా పిశాచ మావహించినది మొదలు – ఊసరవెల్లివలె – ఉదయ మొకరంగు, సాయంకాల మొకరంగుగాను దిగినాఁడు! ఆ పయిని. శనిగ్రహమువలె నీ శర్మ యొకఁడు దాపురమై మఱింత మాఱివేయుచున్నాఁడు !

సీ. పడుచుతనంబు, స్వేచ్ఛయును, భాగ్యము, త్రాగుడు; దుష్టమైత్రియో
ర్వడిన యివి యొక్కటొక్కటియె బ్రహ్మాస్త్ర సమముఁ బిక్కటి దానికె
న్నడపి, వివేకమును గెడపి, నాశ మొనర్పఁగఁ జాలి యుండు ని
య్యెడ నవి యన్నియుం గలిసె; నెంతకునేనియుఁ దేక మానునే!

(పరిక్రమించి) దివాణపు వ్యవహారములను దిలకించుట లేదు. జాగు సేయుంపగని కాగితములపైఁగూడ సంతకములు చేయుట లేదు–క్షణము మాటాడుటకు సమయ మిచ్చుట లేదు! ఆపైని, పయికమునకు హద్దు లేని చీట్లు–అడిగినవస్త్రాల వారిలో నప్పులు ఇంతకు వచ్చినతరువాత నికఁ దరువాయి యేమిటో!

సీ. సమధికం బైన పుచ్ఛాయగ్రహార మీ
మార్గంబుననె కదా మాసిపోయె?
ఘనతరం బగు నినుగంటి సంస్థాన మీ
తీరుననే గదా తిరుగఁబడియె
కొమరైన కొచ్చెర్లకోట ప్రాభవ్య మీ
విధముననే గదా శిథిల మయ్యె
రెపరెప లాడు మారెళ్ల దివాణ మీ
చందంబుననె గదా సన్నగిల్లె
ప్రభువు దుర్వ్యసనంబుల పాలఁ బడిన,
వర్తకుఁడు కాఫీహోటలు వంకఁ గనిన,
తరుణవిద్యార్థి నాటకశ్రేణి బడినఁ
జల్లచల్లఁగ ముప్పు వాటిల్లె [illegible]!

అందును, బ్రాహ్మణ సంస్థానముల కష్టసమయకాలము వచ్చినది.

మ. వ్యభిచారంబు, దురోదరంబును సురాపానంబు సాగించి: జా
త్యభిమానంబు త్యజించి, యన్యమత వేషాచారముల్ గ్రాల్చి, పా
పభయ మ్మూడ్చ, సిరుల్ తొలంగ, ఋణముల్ పై యాడంగా బ్రాహ్మణ
ప్రభుల్ పుచ్చిన చెట్టులంబలె నశింపంజొచ్చి రత్యంతమున్!

బ్రాహ్మణ సంస్థానములకే కాదు; బ్రాహ్మణజాతికే శని గాఁడు పంచ్రెండింటఁ బ్రవేశించినాఁడు!

సీ. చెప్పినట్టులు నడచిన కాలమున కర్త
వారి కుండయ్యెను బ్రాహ్మణుండు
నిన్నటిదనుక మన్నించిన దొరలకు
ప్రాణగండం బయ్యె బ్రాహ్మణుండు
ప్రేమతోఁ బూజ సల్పిన సర్వప్రజానీకి
పల్లేరు ముల్లయ్యె బ్రాహ్మణుండు
మొదటినుండియు స్వాస్థ్యముగ నున్న యుద్యోగ
పదవికి పిడుగయ్యె బ్రాహ్మణుండు

నేర్చి సకలకళలు నేర్చి లోకుల కవి
బ్రహ్మదేవుఁ డనఁగఁ బరఁగినట్టి!
బ్రాహ్మణుండు నేఁడు బాపనోఁడయ్యెను!
కాలమహిమ కాక కత మిఁ కేమి!

అయినను, దీని కన్యల ననవలసిన పని లేదు.

సీ. ముష్టిసనుసులు పండి ముంగిళ్ళ నిండించు
మళ్ళు మాన్యములు కన్యళ్ళ కిచ్చి
తోటలుం దొడ్లు మస్తుగ తాకట్టులు పెట్టి
పెళ్ళిన నిండ్లఁ బెండ్లిళ్ళొనర్చి
కొంపలుం గోడలుఁ జెంపున్నై తెగనమ్మి
యేండ్ల కొలంది వ్యాజ్యములఁ జొచ్చి
పుస్తెలుం బూసలుఁ బుట్టెకి కన్యల కిచ్చి
పుత్రులం బెర చదువులకుఁ బుచ్చి
సౌఖ్యముల కాకరము లైన సర్వలములు
వీడి, పొట్టకూళ్ళ వానిసత్రస్థ నమరి
తమదు ప్రతిష్ఠ తమకన్న తాము పొడుచు
కొనుచునున్నారు బ్రాహ్మణకులపునాఁగు?

(కొంచెము నడచి) ఈ కాగితములపై సంతకముల చేయించుట కనువైన సమయము చిక్కునో లేదో! అదుగో సిపాయి చిన్నయ్య బయటనే యున్నాఁడు. (పరిక్రమించి) చిన్నయ్యా! బాబుగా రేమి చేయుచున్నారు? ఏమంటివి? "బాబుగారును శర్మగారును గలిసి బయటి కెక్కడికో వెళ్ళినా"రనియా? ఇదివర కెన్నఁడుఁ జీకటి పడిన వెనుక నిల్లు కదలు నాచారము లేదే! కొంపతీసి క్రొత్తనాటకమే దేని ప్రారంభము కాలేదుగద! సరే, కానిమ్ము సాహేబులవల్ల సంగతి తెలియకపోదుగదా! (అని నిష్క్రమించును.)

రెండవరంగము

ప్రదేశము—కస్తూరి గది.

ప్రవేశము:—రఘునాథరావుగారు, శర్మ, వెంకటేశము.

వెంక—అయ్యా, దయచెయ్యండి. యిదిగో కుర్చీలు. (ప్రక్కకు జూచి) అక్కయ్యా! అయ్యగారు దయచేశారు. ఆలశ్యం చేశా వంటే ఆగ్రహం వొస్తుందిసుమా! బాబూ! మా అక్కయ్యకు! మా సిగ్గండి. మా సంగతి నేంచెప్పుకో కూడదు కానీండి! నుంచోరుకనక మనవిచేస్తున్నాను. ఆటకేం; పాటకేం; అందానికేం చందానికేం; సరసానికేం, సల్లాపానికేం; మా అక్కయ్యసాటి చెయ్యి మనజిల్లాలో లేదండి! కళాయిసేత్రంనంతా సంగీతంలో పాటం వండి. యెనభైనాలుగు రకాలూ నోటబిగిని సడుపు తుంటుంది. కోనసీమకు మేళం వెళ్లా వంటే కోతుల్లాగ చుట్టుకుంటారు! పేరూర్లో, మాఅక్కయ్య యిరాళ్ళపక్తి పెళ్లిముహూర్తాలు పెట్టించుకుంటారు. సాధారణంగా వోపాటివారికి సతే అనముప్పి కాదండి. తుని జమిందారుగారు కబురంపిస్తే ఇష్టూ పోవున్నంది, విజయనగరం మహారాజుగారు పాట వినడానికొస్తే, పిల్లేదు వెళ్ళమంది. అల్లాంటిది, తమ రొస్తున్నా రంటే, అంటుమామిడి పండులాగ తయారయింది. చిన్నవాణ్ణయినా నా మాట చిత్తగిస్తా రని మనవి చేస్తున్నాను. సావున్నంచితే, విన్నారు బాబా నసే సావున్నంచాలి. కూటికి తగ్గా కూరా— సరసుడికి తగ్గా సానీ సమకూడ్డం మా కష్టం. (మరలప్రక్కకుజూచి) ఓయక్కయ్యా రావేం? నువ్వు రాలే దని బావయ్యగారు నుంచునే వున్నారు.

కస్తూ—(ముస్తాబుతో, తళుక్కున ప్రవేశించి) అయ్యా! దండములు.

రఘు—(తనలో) ఓహో! యేమి సౌందర్యము.

ఉ. ఆ కురు లేమి! ముంగురుల నందపు నాసిక లేమి! పిన్నలన్
దేవుడు దాకొనం గొనలు తీరిన యా కనుదమ్ము లేమి! పూ

పోషించ గంధుచందనమున శోభిలు నా మనుచెన్కు లేమి! యహా
రా! కిరుదోయి నేడు గదరా! చరితార్థము నొందె నెంతయున్!
మీని మాహాత్మ్యము తెలుసికొనుటకుంగూడ శక్యము గాకున్నదే!

సీ. కన్నులె చూడనున్నం పదుకంబునం జెప్పల వ్రాలుంజూపు! లం
ముకన్ను నుంటె యుర్కొనిన నుంపక, కాలముమీద పోలు! నం
నుదుటను జాలు నన్కొనిని నుంపక. నా తెరనంకం ఏకాలు! నీ
యున్నదినోన్న! జూడ నకమా యునున్నలవాని కొక్కటన్!

శర్మ (తనలో) నిజముగా దీనిగన్యత్రములోంగుక్క మైపుట్టినను జాలును!

గీ. ఎంతటు తోక నాటు లిది చేయి తకం బానరించి పుట్టెనో!
కుంకన మా తెలిపిమునకుం దిగుచున్న కేని మాయునే!
చుంకుముం నా మొగంబునకుం జాకిరి సేయుటకైన నప్పుడే
పొందిన స్పృశ్యానిం గన పొందవలెం నల యిచ్చి యేనియున్!

వెంక—(కస్తూరి వెనుక నిలచి, మెల్లగా) కొంచెం ముందు కెళ్ళ నమ్మా! దీపం మొహంమీద కానేట్టు తిరిగి నుంచో. పయిట కాస్త పక్కను జారనీ! కంగారు పడితే కార్యం లేదు! చూరన చుక్కా ననన్నడు! కూచున్న పాకాన్ని గుమ్మెక్కి పోవాలి! అబ్బా!— నే నాడదాన్నయితేనా!—

కస్తూరి—(మెల్లగా) సరే కాని— నీ విక వెళ్ళి సాహేబుసంగతిచూడు.

వెంక—అదెంతపని కానీ బ్రాంది చుక్క నోటికి తగిలి. పదిరోజు లయింది. నాలుగుబుడ్లు పూర్తి చెయ్యక నావంతు నాకుంచు! (అని నిష్క్రమించును)

శర్మ—వెంకటేశ మేమిటి వెనుకనుండి గొణుగుచున్నాడు?

కస్తూరి—మరేమియు లేదు—అయ్యగారట్లు నిలుచుండియే యున్నారు— కూర్చుండుడనవే యని నన్నుం కూకలు వేసినాడు. వారికిం దగిన కుర్చీ వేయలేకపోతిని గదా యని వాక్కు రాక నేను బాధచున్నాను. అయినను గొండంత దేవరకుంగొండంతపత్రి తేంగలవారుండరు గదా?— వారి చిత్తము, నా భాగ్యము.

శర్మ—మాబాబుగారి మత మెఱుఁగక నీవట్లు నీళ్లు నములుచున్నావు. ఇంత నిగర్వచూడామణులు, ఇంత రసికాగ్రేసరులు లేరనుకో.

కస్తూ—ఆసంగతి యనుభవమునందుఁగాని బోధపడునది కాదు.

రఘు—(తనలో) అచ్ఛా! అందముగా వేసినది ముక్క! (కూర్చుండును)

శర్మ—కాపిటల్! నీ మాటిప్పుడైన నివారణమైనదా?

కస్తూ—ఒకసాక్ష్యము సాక్ష్యమా? ఇంకొకటియైన జూపవలెను.

శర్మ—అట్లయిన, నదికూడ కానిమ్ము.

కస్తూ—చిత్రము-చిటికలో వచ్చెదను. (అని నిష్క్రమించును)

శర్మ—(ప్రక్కకుర్చీలోఁగూర్చుండి) ఏమి బాబూ—ఎట్లున్నది కస్తూరి?

రఘు—ఎట్లుండవలెనో యట్లున్నది?

గీ. పసిఁడిబొమ్మ చైతన్యము వడసినట్లు
మానికము ముద్దుగుమ్మగా మాఱినట్లు
మించు స్త్రీ రూపమును ధరియించినట్లు
నాదు కనులకుఁ దోచె నీ నాతి సఖుఁడ!

శర్మ—ఈయింట నింకొక విశేషము-విటుల సమూహముగా నిలుచుకొని తిను వేయినోళ్ల వేశ్యమాతాపిశాచ మొకటి లేదు!

గీ. అన్నమున వెంట్రుకయు; సున్నమందు రాయి;
పానకములోనఁ బుల్లయు, పాలఁ జీమ;
సానియింటను దల్లి మంచమున నల్లి-
సర్వసామాన్యముగఁ దటస్థంబు లగును!

రఘు—విననాలోటులేదు. వేంకటేశము వేయిమంది వేశ్యమాతల పెట్టు

కస్తూ—(బ్రాంది, సోడాబుడ్లు తెచ్చి బల్లపైనుంచి, మరల వెళ్ళును)

రఘు—(వెఱగుపాటుతో) సరి కాని-యీ సన్నాహమేమిటి! పనికి దివ్యదృష్టి కూడఁ గలదా యేమిటి!

శర్మ—తక్కినసానులకును దీనికినిగల తారతమ్యమిదిగో యిదియే.

ఆ. ఎదుటివారి చిత్తమెట్లొ యిట్టె యెఱుఁగు
నచ్చెనేని ప్రాణ మిచ్చివేయు

సరసను కోరి నరుకు పడియుండు నొక్కని
తోసె- పరివంకి సాని కలదె!

రఘు ఇంటియొద్ద బాగా త్రాగ బుచ్చుకొనికూడ వచ్చితిమి కదా-
ఇప్పుడు మనము చేయవలసిన దేమిటి?

శర్మ -గాజులచేతులతో నది యందించు గ్లాసులు గబగబ కైకొని-
గడగడ నోటం బోసికొనుటయే అన్యథా యొనర్చిన నాముండ
చిన్న బుచ్చుకొనదా? అది గాక-అర్మాన్డో మన్నాడు?-
* వెల్, ఐడోన్టు కేర్ యిఫ్ ఐ పార్టేక్
జస్టు ఫర్ మానర్సు అండ్ పొలైట్‌నెస్ సేక్

అన్నాడు. ఆపాలిసియే(Policy) మనక థార్టీ (Authority)

కస్తూ—(పళ్ళెరములో భక్ష్యములును, గ్లాసులును దెచ్చిబల్లపైనుంచి
సొమెక సోడాబుడ్డి కొట్టి రెండుగ్లాసులలోం బోసి, బ్రాందితో
నా రెండుగ్లాసులు నింపి, నొకగ్లాసుతో రఘునాధరావుగారిని
సమీపించి) చేతి కీయనా?-నోటికి కీయనా?

శర్మ—హాస్పిటల్! ఆముక్కకు సుందాన్సర్ (Answer) చెప్పండి!

రఘు —మాకుం గావలసినది గానరసము కాని మధురసము కాదు.

కస్తూ—చిత్తము. కాని, కామశాస్త్రవిధ మది కాదు. మొదట ముఖం
రసము-పిదప గాన రసము-పెమ్మట నధర రసము.

శర్మ—హియర్! హియర్! ఇప్పుడు చెప్పుడు సమాధానము.

రఘు—ఇంక నిదిగో యిదే సమాధానము! (అనియందుకొనితాగును)

కస్తూ—(రెండవగ్లాసు నెత్తి) నాకుం గుడిచేతులు రెండు లేనందున,
మీకు వెనుక నీయవలసి వచ్చినది. (అని శర్మ కిచ్చును.)

శర్మ— నాకు ముందు వెనుకలతోం బని లేదు. నాలుగు చుక్క లెక్కు
డుగాం బడుట ప్రధానము. (అని త్రాగును.)

కస్తూ—(చిన్న పళ్ళెరములో, గొన్ని భక్ష్యములం బట్టుకొని) తమ
చేతులకు చమురంటు నేమో-నేను దినిపింతునా?

---

*Well I dont care if I partake just for manners and politeness sake

రఘు—ఏమిటది?-సరిసరి తెలిసినది. మూడవదు వరసవారకు నాలేను,

కస్తూ—అబ్బే. అదేమిన్యాయము? దక్షిణ లేని దానము శ్రుతి లేని గానము, నంజుడు లేని పానమునా?

రఘు—అది కాదు. నామాట విను. ఆకంపు నేను భరింపలేను!

కస్తూ—గసగసా మసాలాలతో కమ్మగా వేఁగిన [illegible] మంచిది, మీమాట యటుండనిండు, (శర్మతో) ఏమండీ?

శర్మ—నామాట యడుగవలెనా? సర్వభక్షకుఁడును నేనును నన్న యన్నదమ్ములము (అని మెక్కుచు) హాయి! హాయి! ఫ్రెంచి ప్రిపరేషన్సు French Preparations) వీనిమీఁద బలాదూరు!

కస్తూ—(మరలగ్లాసు నింపి) ఇదిగో-యీసారినోటి కిచ్చెద.

రఘు—ఇప్పుడేగా మైనది? మరల నింతలోనేనా !

కస్తూ—అయ్యో నాయిల్లు బంగారము గాను!. [illegible] మద్యపానమునకును హద్దేమిటి! (అని నోటి కీయఁబోవును)

రఘు—ఇటిమ్ము (అని యందుకొని, కొంచెము కొంచెము త్రాగును)

కస్తూ—(రెండవగ్లాసునింపి) ఇదిగో మీగ్లాసు. (అని శర్మ కిచ్చి రహస్యముగా) మీరు వెళ్ళి యీప్రక్కగదిలోఁగూర్చుండుఁడు. మీకుఁగావలసినవన్నియు నచ్చట నుంచినాను. ఈయననిచ్చట జోకొట్టి, మీయొద్దకు వచ్చెదను.

శర్మ—(బ్రాందినోటఁబోసికొని లేచి) ఇక్కడ నాకేమో యుక్కగా నున్నది. ఒకసారి పెరటిలోకేగి మొగము [illegible]కొని వచ్చెద. (అని నిష్క్రమించును.)

కస్తూ—(బ్రాందిసీసా యెత్తి) ఇదిగో యింక రవంత పోయనిండు.

రఘు—నో నో! యిక వలదు. ఇక్కడికే యెక్కువైనది!

కస్తూ—నాలుగు చుక్కలు. నన్ను చంపుకొని తిన్నట్టే. నా మనవి వినక తప్పదు! (అని బలవంతముగా గ్లాసునిండపోయును.)

రఘు—(గడ గడ త్రాగివేసి, గ్లాసు క్రిందఁబాఱవేయును)

కస్తూ—మీకుఁగూడ నక్కగా నున్నదేమో! వినరుదునా?

రఘు—(శోకముతో) విషమన్నా అంటావా? విషి క్తే- వి- షి- క్తే- విషి- మంచిదా-పాంపేను మంచిదా-అని-విష్వనాథం నేనూ తగువు పడ్డాం! తెల్సిందా? విష్కి- మంచిదంటాడు విష్వనాథం-పాంపెయిను మంచి దంటాడు పెర్మ్-నువ్వేo మంటావు?

కస్తూ—(తనలో) అయ్యగారి కందుకొన్నది ఈ యుండలు తినిపించుట కిదే సమయము. (ఉండలు చేతఁగొని, చటాలున నోటిలో గూర్చుంచి) నామాట విన్నచో-మీమాటకు త్తరము చెప్పెద-

రఘు—ఓ! వింటా! చెప్పికొంటును విన్నట్టు వింటా! చెయ్యి మీఁద చెయ్యేసుకుంటే చేస్తా! (అట్లుచేసి) పెక్కిలి ముద్దు పెట్టుకో మంటే పట్టుకుంటా! ఇదిగో-పెట్టుకున్నా! (అని యటు ముద్దు పెట్టుకొని) ఈసారి చెప్పు.

కస్తూ—నేను కన్నులు మూసినచో, మీరు నోరు తెఱువఁ గలరా? ఏదీ చూతము-(అని మోదముచేత నతని కన్నులు మూయును.)

రఘు—ఓ! ఒక్క-దెబ్బకి! తెఱవనా? ఇదిగో (అని నోరు తెఱచును.)

కస్తూ—(కైమాయుండ నోట కుక్కి-, నోరు మూసి పట్టుకొనును.)

రఘు—తెలిసింది! తెలసింది! హబ్బా! కంపు! కంపు! హాక్!

కస్తూ—నాతోడు-నన్ను చంపుకొని తినన్నట్టే! కసబిస నమలితిరా-కమ్మని వాసన బయలుదేరును. (అనుచు నోటికి చేయి యడ్డపెట్టును.)

రఘు—(కొంచెము నమలి) ఔను-అనుకొన్నంత కంపు లేదు!

కస్తూ—ఈసారి చూడుఁడు! (అని యింకొక యుండ నోట వేయును.)

రఘు (ఇష్టముతో నములుచు) నిజమే-నిజమే! ఈసారి గారిముక్క-కంపు కమ్మగావుంది! ఏదీ-యింకోటందుకో!

కస్తూ—అదిగో-అదే అంపము! (అని పళ్ళెరము చేతిప్రక్క-నుంచును.)

రఘు—(ఉండలు మెక్కుచు) అన్నట్లు, నీ వేమీ పుచ్చుకోలే దేమి?

కస్తూ—నాకొక వ్రతమున్నది. ఎవరైన గ్లాసునింపి యందింపవలెను.

రఘు—అయితే, నే నందిస్తా! (అని గ్లాసునింపి, నోటి కిచ్చును.)

కస్తూరి—ముందుమీరు కొంచెముపుచ్చుకొని, శేషమునాకీయవలెను.

రఘు—షెబాష్!—అది షోకు! (అని యట్లు చేయును.)

కస్తూ—ఈసారివంతు నాది. (అని గ్లాసు నింపి, కొంచెము త్రాగి, అతనినోటి కీయఁబోయి) ఏమిటి? నూహించుచున్నారు? ఎంగిలి యనియా?

గీ. బ్రాంది సారాలకును, పానపాత్రములకు
బిత్తరుల మోవులకును, కాఫీ హోటళ్ళ
చిప్పలకు, బూటకూళ్ళింట్ల చెంబులకును—
నెంగిలియు; నెగ్గ సను న వెందేని గలదె!

రఘు—ఎవడన్నాడు ఉన్నాయని, ఎవడైనా ఉన్నా యంటే ఏడ్వాన్ని పొమ్మందాం! ఆ! (అనినోరు తెఱచి, నోటఁబోయుగా మ్రింగును)

కస్తూ—నా కిప్పుడు నచ్చినారు! ఇంతటినుండి ...

రఘు—నీ షరీరం నా డైటే—నా షరీరం నీడి! నా ప్రాణం నీది! నా యెస్టేటు నీడి! నా గుణాన్ని నీది! నాకున్న... నాన... నీన... నీది!

కస్తూ—మిగిలినవానిమాట కేమి కాని—మీ శరీరము నా దన్నారు గదా—మీశరీరమునం దున్నవికూడ నా వేనా?

రఘు—ఓ! షర్వం నీవేనీవే షర్వం—షర్వానికి నీకూ షాంసెను ...!

కస్తూ—అట్లయిన, మీ వ్రేలి యుంగర మొకటినా వ్రేల నిడుదురా?

రఘు—అన్ డౌటెడ్లీ! (Undoubtedly) ఇదుగో యిది నవ్వ—ఇది కెంపు— ఇది పచ్చ—ఇదినీలం. ఇందులో నేదిష్టమయింది తీసుకో!


కస్తూ—(చూచి) అన్నియు నాకన్నుల కంపనముగానే యున్నవి. ఇం దేది తీసికొనను!

రఘు—అయితే, అన్ని తీసుకో! (అని యన్నియుఁ దీసి యిచ్చును.)

కస్తూ—(వ్రేళ్ళ నుంచుకొని) ఈసారి యీ యుంగరములు చేతితో నిచ్చునది పుచ్చుకొని చూడుఁడు! (అని గ్లాసు నింపి త్రాగించు చుండఁగా తెరపడును.)

ఇది చతుర్థాంకము.

———



పంచమాంకము

మొదటిరంగము

ప్రదేశము:—రాజవీధి.

రంగడు —(మధుపాన మత్తతచేఁ దూలుచుఁ బాడుచు, బ్రవేశించి)

సుక్కా! నీ సొగసుగాక! నువుసెయ్యవే! — రమ్మ — సుక్కా —
సక్క — సుక్కా, నీకు ముక్కా — కాల్చి పెడతానే — రమ్మ — సుక్కా!
ఇరుగు పొరుగు నన్నరి — ఊరివాళ్ళు తిట్టనీ
పరుగు పరుగూ వొచ్చి నీకు — పాల బెడతానే — రమ్మ సుక్కా!
పిల్లా పెళ్ళా మాండనీ — పెళ్ళాం దెబ్బ లాడనీ
కల్లుకిందా నీకోసా — కర్చు పెడతానే — రమ్మ సుక్కా!
ముక్కూ మూతి పగల్నీ — ముంగలి పళ్ళూ రాల్నీ
ఒక్క — లూడీ పోయిందాకా — దోస్లతానే — రమ్మ — సుక్కా!

(చారాలూరఁ దిరిగి చూచి) ఎవడానన్నాడు! నన్ను చూసి నవ్వేవాడు నా మీదనుంచి బలాదూరు! త్రాగినందుకు నవ్వా రంటే — దవడపళ్ళు రాల్తాయి! కులాసా కోసం గుళ్ళోకూ — షో కోసం పోలేనూ — దర్జా కోసం తన్నేస్తా — త్రాగి టుసూల్టర్రం తప్పేంటి? ఎవడు త్రాగనోడు? నా తాత త్రాగాడు — నాయంకి త్రాగాడు! నీ తాత త్రాక్కపోతే నిలువునా కొరకెయ్య, తెల్సిందా? నీటంత్రీ త్రాక్కపోతే — నీ దోలునుసుకుల్లో పూరాకెయ్యా! మళ్ళీ మాట్లాడావంటే మరామేకు! ఆగు! ఆపాట్నాగు! దగ్గిరి కొచ్చావంటే తన్నా! పాఁగదీసి టన్నానంటే — పాకిరేవుల్లో యెల్లిపడాలి! అయితే, కాసుకో మరి! అప్పా! యిదుగో టన్ను!

(అని యెదుట నెవరో యున్నట్లు తన్నఁబోయి, వెలకిలఁ బడి) కా లేదు- పిత్తు కాలేదు! కావలిస్తే యీపూట పూటుకో! కూకుంటే కుక్కపిల్ల- లెగిస్తే లేడిపిల్ల - కాదన్నావోడు గాడిదపిల్ల ఇదుగో- లేస్తున్నా- లేశా! (అని లేవబోయి మరలఁ గూలఁబడి) బలే! పట్టికొట్టేయిలా కొట్టాలి! పెళ్ళాన్నోళ్ళంతా - నామీఁద నుంచి బలాదూరు! నీనిమీఁదింకోడ్రాం పడితే- దివిటీలా గెలిగా నన్నమాఁటే! (అని మొట్లో లేచి)

టిర్రియ్యాని మాఁవిడి పండూరి పండూరి-
టిర్రినబో తేడొరకాదు - టీరిపూలు మొండూరి ||టిర్రియ్యా||

టీపులు మొండూరి - టీరి-పు-లు మెరిండు! ఎంతుందో వుందీ టిర్రిపి? చెప్పకుంటే-పేరుసారాపెడెంటు! మాఁవిడి పండూరి పన్నావోడు-మాదిగాడి కొడుకు! ఇష్టఁవొచ్చినంత టీపి మాత్ర కల్లులో వుంది! టాటికల్లు-తల్లి: యీటకల్లు-పెళ్ళాం! ఇహీహి హీ! ఇహీహిహిహి! ఇహీహీహీహీహీ! ఈటకల్లు టాగితే- యిందురుడు- చెందురు డయ్యాను! ఈటకల్లుటాగితే - యిన్నా మిత్తురుడు-యీరబద్దురుడయ్యాను! ఇహీహిహిం! ఇహీహిహీహిం!

ఇప్పు డెల్లి టాగుతాను - యీటు కల్లు,
తరవా తెల్లి టాగుతాను - తాటి కల్లు;
పగ లెల్లి టాగుతాను - పట్టసారా.
రాతి రెల్లి టాగుతాను - రమ్ముసారా

(చెరాలున బిక్కుకుఁ జూచి) ఎవడా యెక్కిరించేవోడు! ఎక్కిరించినోడి గుండె మీద - యెగిరితన్ను! కైగులో కల్లొచ్చానని-కళ్ళుమిడకరిస్తున్నావు? కన్నఁ వేళ్ళానా - పైడులోకి! టాగడానికి డబ్బులివ్వకపోతే - టిలకాయ పగలే సెళ్ళాను! ఆ నెల్లుకూవుండి-హాయిగా తినొచ్చాను! మల్లికొట్టాను - మల్లీ యెల్తాను! సర్కారోడు పైపోసారాకుండా పోయ్యేస్తే.. పచ్చిందాకా పైల్లోనే వుంటాను!

అపనా - తన్నా - మున్నా మూకోరి జైరన్నా ॥ అపనా॥
మూకోరి జైరన్నా - సుంచోసు జైరన్నా ॥అపనా॥
సంతమెప్పినా పిగుమన్నాను - షిన్నదాని పొగరు మూాము,
రాజమండ్రి యెళ్లిమ్మాము - రయ్యి పారా బ్రాగిమ్మాము॥అపనా॥

(ముందునకుఁ జూచి) ఎవడా వచ్చేసోసు?- షర్మలా గున్నాడే?. ఆడే? ఆడే. బాబుగారి పొమ్మంతా యీాము తెగ దిసేస్తున్నాడు! ఈపూట కష్టం- యీాసినక్సిరలాగాలి. కాస్సేపు షెడ్డమనిషిలాగు కనబడతా! (శరీరము బిగఁబట్టినిలుచుండును.)

శర్మ—(ప్రవేశించి, జూచి, యులికిపాటుతో) ఇదిగో - యీాటెట్రి బిల్ ఫెలో (Terrible fellow) యెప్పుడో జైలులోనుండి దిగినాఁడే! మరల నూరిలో షుద్రదేవత ప్రవేశించిన దన్న మాటయే! ఈ రాస్కెల్ (Rascal) కంటఁ బడకుండ నీ ప్రక్క సందునఁ బడి పోదునా? (ఆలోచించి) కాదు కాదు- ఇటువంటివాని కేదుయిన చేపుచు, చేతిలో నుంచుకొనుటయే మంచిది. అవసరమైనచో - విశ్వాసరాన్ను నొకసారి వీనిచే నుతి కింపను వచ్చును (అని నడచును)

రంగ—దణ్ణాలండి బాబూ దణ్ణాలు! తఁమరి కోసఁమే మాాస్తున్నా!

శర్మ—ఇదిగో. వచ్చినావా? యీామధ్య నీవు లేక యూ రంతయు జిన్నబోయినది !

రంగ—షిత్తం షిత్తం! రంగడినంగతి మీారు కనిపెట్టారు! మీాపాడాలు పట్టుకుంటే పాపాలు పోతాయి (అని పాదములపైఁబడును.)

శర్మ—పోయినవి. నీ పాపము లన్నియు పోయినవి. లెమ్ము.

రంగ—నే లేనను!. ఈపూఁట కష్ట మీా రివ్వాలి. నే లేవాలి!

శర్మ—ఇంతే గదా?. ఈపూఁటనే కాదు. ఇది మొదలు నీకు లేనప్పు డెల్ల యిచ్చెదను ఇఁక లేచి, నాతో రమ్ము.

రంగ—(లేచి) వోర-అల్లాగయితే. మీాఅప్పరు పెకారం నడుస్తా! మీారు తిట్ట మన్నోళ్ళ తిడ్తా. మీారు కొట్ట మన్నోళ్ళ కొడ్తా! (అని వెంబడింపఁగా, ఇరువురు నిష్క్రమింతురు.)

రెండవరంగము

ప్రదేశము:—రఘునాథరావుగారి మేడమీఁది చావడి.

రఘు—(ఒంటరిగాఁ గూర్చుండి) ఎంత బుద్ధిసమాధాని, సౌ దెచ్చటను బడులే పుట్టినదికాదు! సాయనగారి నవరత్న మాలిక యుంచబట్టి తాకట్టునకుఁ బంపి, స్థైర్యముతోఁ గార్యా రుట కవకాశము చిక్కినది. శర్మ వెళ్ళి చాలసే పయినది, ఇంతసేపేమి చేయుచున్నాఁడు చెప్పుమా! ఒంటిపాటుకంటెను నోపరాని దింకొకటి లేదు గదా!

గీ. చందురుని చుట్టు జుక్కలపరణి మీఱు
లెవని చుట్టును నుండ్రితఁడే కృతార్థుఁ,
డెవఁడు మరుభూమియందలి యొంటిమోడు
కరణి నొంటరి యగు వాఁడె కష్టజీవి!

కాలక్షేపమునకుఁ గస్తూరివంటిది మఱి లేదు! సంవత్సర ములు దానికడ క్షణములక్రిందఁ గడచిపోవును.

సీ. పలికిన పారిజాతములు పదిమ్రనయట్లగు; వాలుచూపులన్
జిలికిన క్రొమ్మెఱుంగులను జిమ్మినయట్లగు; నీటు వాటిలన్
గులికిన బూవుటమ్ములను గుమ్మినయట్లగు, హాయవచ్చినన్
గలకలలాడుచుం దినము కామినియై చనుదెంచి నట్లగున్.

(వినుట నభినయించి అదుగో శర్మ వచ్చుచున్నాఁడు)

(అనిచూచి, యంతలోఁ జెల్లపోయి) అయ్యో దేవుఁడా! శర్మకాఁడు. విశ్వాసరావుగారు. ఈయన కంటిగాఁ గంటఁ బడ కుండ నిక్కడికి కొన్నిదినముల నుండియో కాలము గడుపుకొని వచ్చినాను. ఈ పూఁట నికఁ బట్టుపడక తప్పదు. ఔరా! అంతచనువుగల విశ్వాసరావుగారి కెంతభయపడవలసి వచ్చినది!

తే. బడి మాని తిరుగు తుంటరి విద్యార్థికి
తన యయ్యవారి దర్శనము వోలె

కన్నంబు వైచి పోనున్నట్టి దొంగకు
ఫోలీసువాని బాపురము వోలె
కుడువక ముడువక కూర్చిన లోభికి
రాటించు గురువుల రాక వోలె
మిండతనై హస్తు మీరిన చెడిపెకు
నాథుని సన్నిధానంబు వోలె
తప్పుదారులు మరగి స్వాతంత్ర్యవృత్తి
మసలఁ గోరెడు వారికి పూర్వజనుల
సంగతి సమస్త విధముల జంకుఁ, గొంకుఁ
గించయు, ననహ్యమును గలిగించుఁ గాదె!

విశ్వా—(ప్రవేశించి, తనలో) ఓహో! బాబుగా రొంటరిగానె యున్నారే! ఔరా మద్యవిష మీయన నెంతగా మార్చి వేసినది!

సీ. సింహ జాబిల్లిని నిరసించు నెమ్మోము
కనుఁగని, తోమని కంచ మయ్యె!
తమ్మిఱేకుల తలఁ దన్ను కన్నులు
గరిసిపోయిన గాజుగరిటె లయ్యె!
పసిఁడి యద్దంబుల భంగించు చెక్కులు
కుట్టు లూడిన చెప్పు టట్ట లయ్యె
చిగురాకు డొప్పలఁ జిన్నబుచ్చెడు మోవి
తడియారిపోయిన వడియ మయ్యె!
చూడ ముచ్చట గొలిపెడు సొబగు మేను
వాడిపోయిన లే జొన్నకాడ యయ్యె!
శివుని గళ మొక్కటియె నల్లు చేసినట్టి
కాలకూటంబు సురకన్న మేలు కాదె!

రఘు—రండు మామగారు! రండు! ఏమిటి విశేషములు?

విశ్వా—బాబు! ప్రత్యేకము చెప్పఁదగిన వేమియు లేవు. ముఖ్య విషయములు కొన్నిముచ్చటింపవలసివచ్చినాను (కూర్చుండును)

రఘు—అలాగుననా? అయ్యో నా కిపు డవకాశము లేదు గదా! పదిమంది మిత్రులకీ పూఁట దోఁటలో బాలు. అతిశీఘ్రముగా నే నిపు డచ్చటి కేగవలసి యున్నది. మనము రేపు మాటాడు కొనఁ గూడదా?

విశ్వా—బాబు! తమ బాలుకంటె నిది తక్కువ విషయము కాదు. ఈయేఁటి కిస్తీ యింతవరకుఁ జెల్లింపనందున . . . ఇరువదినాలుగు గంటలలోఁ జెల్లించి తీరవలెనని ఈపూఁట నోటీసు వచ్చినది.

రఘు—ఇంతవఱ కేల చెల్లింప లేదు?

విశ్వా—సొమ్ము లేక.

రఘు—అదేమీ?. హాలుసాలు సిస్తులు వసూలు కాలేదా?

విశ్వా—వసూలైనవి వడ్డీల క్రిందను బిల్లుల క్రిందను వ్యయమును నయినవి.

రఘు—వడ్డీలు నిలువు సేయక పోతిరా?

విశ్వా—వడ్డీలు నిలువు చేసినచో వాయిదాలు గుజస్తుపడి, దండన పరతుల ననుసరించి దంపుగ లిచ్చుకొనవలసి రాదా?

రఘు—అట్లయిన, నే బాసిరెడ్డి యొద్దనో బదులు తీసికొనుఁడు.

విశ్వా—ఆ తారులాటయు నైనది ఎక్కడను వ్యాపారి యేగాని పుట్ట లేదు!

రఘు—ఇదివరకుఁ బుట్టకున్న, నీ యిరువది నాలుగు గంటలలోఁ బుట్టఁ గూడదా?

విశ్వా—పుట్టకున్న, నిరుటివలెఁ బుక్కిటి వరకును రాదా?

రఘు—అన్నట్టు నిరు డెట్లు చెల్లించితిమి?

విశ్వా—అయినమట్టున కొక గ్రామ మమ్మి చెల్లించితిమి.

రఘు—అట్లయిన, నీయేఁ డింకొక గ్రామ మమ్ముదము.

విశ్వా—(తనలో) హరహరా! ఆకారమే కాదు. బుద్ధికూడ బుగ్గియై పోయినది.

గీ. మద్యరస మను కార్చిచ్చు మానవుఁ డను
తరువునకు సోఁకినంతనే తత్తదవయ

వమ్మ లనియెడి కొమ్మలు వమ్మ చేసి,
బుద్ధి యను చేనిఁగూడ బుగ్గి సేయు!

రఘు—ఏమి మామగారు! ఏగ్రామము విక్రయింతము?

విశ్వా—బాబు! అందులకుఁ గూడ నిప్పుడవకాశము లేదు ఏగ్రామమున కాగ్రామము తనఖాలలోఁ దల మునిగి యున్నది!

రఘు—అట్లయిన, మన మిపు డాచరింపవలసిన దేమిటి?

విశ్వా—ఆదేశా కేమియు బాలుపోక మీకడకు వచ్చినాను.

రఘు—అట్లయిన, నేనిరాత్రి యాలోచించి రేపు సాధనము చెప్పెద. ఇప్పటి కింతటితో నన్ను విడిచిపెట్టుము.

విశ్వా—మఱియొక ముఖ్యవిషయమునుగూర్చి మనవి చేయవలసి యున్నది. వారమువినములలో, బయికమీామునిదొమిపలవ్యాజ్యె మువేసెద నని వరదయ్య నోటీసిచ్చినాఁడు.

రఘు—ఇంకను నాతని కీయవలెనా? తీసికొన్న దెంత? తీర్చిన దెంత?

విశ్వా—తీసికొన్న దెంతయో కాని పత్రములో నున్నది పదునాలు వేలు. ఇప్పటికిచ్చినది పదివేలు. ఈయవలసినదిరుపదిరెండు వేలు.

రఘు—ఇంతేగద! ఈరాత్రినేనుమాటాడెదలెండు. ఆకట్ట యేమిటి?

విశ్వా—ఇవి యీదినమున వచ్చిన బిల్లులు.' ఇది కస్తూరి చీటి.

రఘు - కస్తూరి చీటి యే మని?

విశ్వా—వెంటనే నందరూపాయలు పంపు మని!

రఘు—పంపినారా?

విశ్వా—నందకానులైన లేనప్పుడు వందరూపాయ లెట్లు పంపగలను?

రఘు—ఏమీ? దివాణ మంత దీనదశలో నున్నదా?

విశ్వా—బాబు! యేను మనవి చేయును!

సీ. ఎంత వ్యయించిన నెప్పటి కప్పుడె
పెరిఁగెడు దరి లేని సిరులతోడ
ఏవేళ వచ్చి పోయెడు కవి పండిత
బంధు మిత్ర ప్రజా పరిషతితోడ

స్వజనంబులకై సర్వసౌఖ్యంబులం బాలు
గాంచెడు విద్యార్థిగణముతోడ
ప్రాణంబులేని యర్పణసేయ సమకట్టి
కొలిచెడు సేవకకోటితోడ
డంబు మీఱిన తమ దివాణంబు నేడు
సర్వవిషయంబులందును సన్నగిల్లె!
అకట! మీరింక నైన సింహాసనలోక
నం బొనర్పని యెడల నాశంబె యొదవు!

రఘు—అట్లయిన, నందులకు నేఁ జేయవలసిన దేమో చెప్పరాదా?

విశ్వా—కస్తూరియింటఁ గాలు పెట్టకుండుట ప్రథమకర్తవ్యము.

రఘు—అయ్యయ్యో! పాప మదేమి చేసినది!

విశ్వా—అదేమి చేసిన దని కాదు. అదేమి చేయుతేదని యడుగుడు!

ఉ. నిలువునఁ గల్లలుం, గరము నీచపుటూహలు, మేటి యిచ్చకం
బులు బహుమాయలు న్వివిధమోసములుం దమ సొమ్ముగా సిరి
వళులును దోచు వేశ్య తల నాకిటఁ గాలిడి, కల్ల కానివాఁ
డిల నొకఁడేని, మచ్చునకునేని నిజంబుగఁ గానిపించునే?

రఘు—మామగారు! అందఱ నామాసికనే గొలుచుట న్యాయమా?
కస్తూరి నెల్ల వేశ్యలతోఁ గలిపి లెక్క పెట్టవలసినది కాదు.

గీ. తలఁప, విశ్వాస మన్నది దాని సొమ్ము
దయయు, సత్యంబు లనునవి దానిహక్కు
లట్టి సద్గుణఖని నెలయూండ్రియందె
కాదు-కులకాంతలందును గానఁబడదు!

విశ్వా—బాబు! మీకే కాదు ప్రతివిటునకు నిదే వెఱ్ఱి! కాని.

కం. తెల్లని కాకియు, మూఁగుల
నొల్లని శునకంబుఁ, దీపు లొలికెడు వేముల్
జల్లని నిప్పుం గలిగిన
సల్లలితగుణాఢ్య యైన సానియుఁ గలుగున్!

రఘు — అవునా? అట్లన్నావు. గనుక నా ప్రతిజ్ఞ వినుడు.

ఆ. ఎవ్వ రేని, యెన్నఁ డేనియు గస్తూరి
యెసల నించుకంత యెగ్గు నాకుఁ
జూపఁ గలిగిరేని సూనృతంబుగ నా తు
ణంబ దాని వీడనాడు నాఁడ!

విశ్వా — (వినుట నభినయించి) బాబు! ఎవరో వచ్చుచున్నారు. ప్రస్తుతము నాకు సెలవు! దయచేసి తమ ప్రతిజ్ఞను మాత్రము పరాకు పడకుడు! (అని లేచి, యావలకు వచ్చి ప్రవేశించు చున్న శర్మను జూచి తనలో) నాయనా. నీవేనా, నీవుదాహరించిన తరువాతనే మా ప్రభువున కింత నీచదశ పట్టినది.

సీ. బంగినపల్లి మామిడిని బోలెడు వ్యామప్తి జేయు రీ
తిం గుణవంతు, సచ్ఛ్రీభుస, సుదీర్ఘమనస్కుఁ, గ్రియావచస్కు, ని
బ్బరంగ నితాంత హేయమధుపానపరాయణుగా నొనర్చి వా
రాంగనపంచకుం దిగిచి తౌర! క్రమంబుగఁ బాపచిత్తుండా!

కనుకనే ఖలమైత్రి కూడ దన్నారు. సందియమేమీ?

ఉ. ఆడఁగవచ్చుఁ బన్నగచయంబులతో భయ ముజ్జగించి; ము
ట్టాడఁగవచ్చుఁ జిచ్చును బయంబుగ దోసిట సంగ్రహించి; వె
న్నాడఁగవచ్చు వ్యాఘ్రనివహంబులఁ బెంపు వహించి, యెన్నఁడుం
గూడఁగరాదు దుర్జనులఁ గూడిన ముప్పు ఘటిల్లు శ్రీరమణా!

(నిష్క్రమించును)

శర్మ — (ప్రవేశించి) అరరే! బాబుగారితో మాటాడుట కీ బ్లడీ ఫూలున కవకాశముండి పోయినదిగదా! ఎవ్వ డేమి చెప్పి నాపై సేవగింపు కలిగించునో యనియెల్లప్పు డాయన నంటఁ గాగియే యుందును. ఈపూఁటనే నాపనిమీఁద వెళ్ళుటచే ఈ డాంకీ (DonkeY) కవకాశము దొరికినది! అయిన నదేమి చిత్రమో కాని, యీతనికడ నాయన యీశ్వరవేరు సోఁకిన పామువలె నగును! మగవానికి మగవాఁడు జడియుటకంటె మతిమాలినతన మేమున్నది! ఈవిషయమున నాకు నేనేసాటి.

చ. జడియఁగ లేదు చిన్నప్రభు స్వాంతమునం బశియొజ్జ కేన్నఁడుం
జడియఁగ లేదు తండ్రికిని సాకిన తల్లికి గూడ నేనుం
జడియఁగ లేదు పెద్దలకు శాంతసమూర్తులకైన, యిప్పుడో
జడియను బ్రహ్మ కేనియు నిజంబుగ నాతని యబ్బ కేనియున్.

ఈతని కుద్యోగము చెప్పించుకున్నచో నా కిచట నేమము లేదు. అందులకై యనేకాలోచనలు సేయుచున్నాను. కాని మ్మ, మాతను. (ముందునకు నడచును.)

రఘు—ఇదిగో యిప్పటికా వచ్చితివి? నీవు లేక నిశ్వాసరావుగారి చేతిలో నిమ్మకాయవలెఁ జిక్కుపడ వలసి వచ్చినది!

శర్మ—ఆలాగునా! అట్లయిన నేదో విశేష మున్న దన్నమాట!

రఘు—కడమ విశేషముల కేమి గాని కస్తూరినిగూర్చి నరాం ప్రయా పురకును గావలసినంత గ్రంథము నడిచినది.

శర్మ—ఏ మని?

రఘు—కస్తూరికొంత కష్టము వేశ్యలవంటిదే యని యాయన వాదము.

శర్మ—అంత ఫూలా మీ రేకాంతము మాటాడకుండగా! అందుకు మీ రే మన్నారు?

రఘు—కస్తూరి యొక్క కాసింత లోకజ్ఞానము కలిగినచో తక్షణమె విడిచిపెట్టెదనని నంకా నిశ్చయముగా చెప్పినాను.

శర్మ—కాపిటల్! ఆమాటతో ఆయన మాటాడకుండ యుండవలెను!

రఘు—అదేమో నాకుఁ దెలియదు! కాని, అంతలో నీవు వచ్చినా దున, ఆమాట పట్టుకొని వదలక నన్ను హాస్యగించి లేచి చక్కఁబోయినారు.

శర్మ—(తనలో) అట్లయిన, నతఁ డేదో వంక చూపుటకు యత్నింపక మానఁడు. కాబట్టి, కస్తూరియు నేనును గాసింత నన్ను మెచ్చుకొనియుండవలెను గాంచిది.

రఘు—అన్నట్లు నీవు వెళ్ళిన పని యే మయినది?

శర్మ — హోటలువారివద్ద మీరు సెలవు ప్రకార మైదువందలును దీసికొన్నాను. తెచ్చిన సామగ్రి కొని బోటులోని కంపినాను. ఇదిగో యీనోటు మిగిలినది (అని యొక నోటు తీసి యిచ్చును.)

రఘు — (నోటు విప్పి చూచి) ఏమి- నూఱు రూపాయలవఱకును మిగిలినవిగా! ఈ చిత్రము చూచితివా?- యీనోటు నెంబరు ముప్పదిమూడువేల మూడువందల ముప్పదిమూడు! అన్నియు మూడంకెలే!

శర్మ — ఏలాగునయ్యా! నేనా సంగతి గమనింపనే లేదు!

రఘు — (నోటు బల్లపైనుంచి) అన్నట్లు కొన్న వేమేమిటో విన లేదు.

శర్మ — (జేబులోని జాబితా తీసి) ఇవిగో యివి: ఒక విస్కీలు- ఫైవ్ షాంపెయినులు- సిక్సు షెర్రీలు- నైను హాక్కులు, సెవెన్ క్లారెట్లు, ఎయిల్యు పోర్టులు, ఫోర్ లాగర్సు, త్రీ ఎక్షాలు, ఫార్టీ సోడాలు-ఫార్టీ లైమన్యాసులు, ట్వెంటీ కోడిపెట్టలు, ఫైవ్ సేర్సు లేడిమాంసము, ఫైవ్ సేర్సు మేకమాంసము, ట్వెంటీ పెయిర్సు మేకకాళ్ళు, త్రీ సేర్సు పొటేలుమాంసము, హండ్రెడ్డుకోడిగుడ్లు రెండుపీసెల రొయ్యాపప్పు, ఆరు చిన్నడబ్బాల యావునేయి, బిందెడు పాలు. రెండు టీ డబ్బాలు, రెండు కాఫీ డబ్బాలు, రెండు కోకో డబ్బాలు, సిక్స్టీ సిజరుసిగరేట్ల పెట్టెలు, నాలుగు చీట్లపేకలు, పై సంబారములతో పదిసేర్లు పలావు బియ్యము.

రఘు — సరి కాని, వంటలు లేమిటి?

శర్మ — కోడిమాంసము పలావు, లేడిమాంసము కురమా, మేకమాంసముపకోడీ, మేకకాళ్ళసూపు, పొటేలుమాంసముకైమా లడ్డు, కోడిగుడ్ల యట్లు, రొయ్యాపప్పు వేపుడు.

రఘు — ఆగు! ఆగు! ఆయన మరల యెందులకో వచ్చుచున్నారు.

విశ్వా — (చర చర ప్రవేశించి) బాబుగారి పంతమే నెగ్గినది! అమ్మాయిగారు రేపూట నైదుగంటల రైలులో వచ్చుచున్నారట! ఇదిగో టెల్లిగ్రాము! (అని తంతివార్త ఇచ్చును.)

రఘు — (తదేకదృష్టితో లంతివార్త నవలోకించును.)

విశ్వా — (రఘునాథరావు ముఖలక్షణములను జూచుచునిలుచుండెను.)

శర్మ—(తనలో) ఎస్ ! యీ సమయమున నా నోటు సంగ్రహించి, యీతనిపై ననుమానము కలిగించి యీపూటనె తిలోదకము లిప్పించితినా, యిఁక సీతనింగూర్చి భయపడవలసిన పనియుండదు. (మెల్లగా నోటు సంగ్రహించి, లోపలిజేబులోనిడికొనును)

రఘు — సరే, యెవరు రానున్నను నాకు నా యెంగేజిమెంటు (Engagement) తప్పదు. హైలుకోర్టుకు మీరు వెళ్ళి తీసుకొనిరండు.

విశ్వా—చిత్తము (అని నిష్క్రమించును)

శర్మ—బాబు! యెవరా వచ్చువారు!

రఘు – ఇంకెవరు, మా యింటిమహాలక్ష్మిగారు ! కార్యమైనమూఁడేండ్లయినది. కాపురమునకుఁ బంపుఁడని నే నడుగ లేదు; నే నడుగలే దని వారు పంపలేదు ! చివర కాబిడ్డకే శివమెత్తినది కాఁబోలు, తనంతఁ దానే దయచేయుచున్నది !

శర్మ—అన్నా ! యీమాట విన్న, కస్తూరి కడుపు పగిలి చచ్చునేమో గదా !

రఘు—అదేమి !

శర్మ—ఆముండకు మీపైఁగల యనురాగ మట్టిది. పది నిమిషములు మీ రగపడకున్న బ్రతుకఁ గలదా !

రఘు—వెఱ్ఱివాఁడా ! కస్తూరిని విడిచి నేనుమాత్రము గడియ తడయఁగలనా ! ఈపూఁట నిప్పటికిరువది సారులు జ్ఞప్తికి వచ్చినది. అన్నట్టు మఱచితిని. సొమ్ముకొఱకు విశ్వాసరావుగారికి కమ్మ వ్రాసినది, పైకము లేక యాయన పంపలేదు. ఇంతలో నీనోటు కొనిపోయి దాని కిచ్చి రమ్ము (అని బల్లమీద వెదకుచు) ఏదీ చెపుమా, యిందాఁకటి నోటు?

శర్మ—బల్లమీఁదనేగాఁ బడవేసినారు? (అని తానును వెదకును)

రఘు—(మీఁదను, గ్రిందను జూచి) ఏదీ, యెక్కడను లేదే !

శర్మ—ఎక్కడను లేకేమి? అంటుకొన్నవారియొద్ద హాయిగానుందును.
రఘు—విశ్వాసరావుగారుతప్ప వేఱెవ్వరును రారె లేదే?
శర్మ—విశ్వాసరావుగారికి సొమ్మన్న విష మనియా మీయూహ?
రఘు—శివశివా! యెంత చిన్నమాటాడితివి?

గీ. ధర్మదేవత ధర్మము తప్పవచ్చు
గ్రహము లాత్మీయగతులను గడవవచ్చు
నీవ యంతయుఁగూడ విశ్వాసరావు
నీతిఁ దప్పఁడు సలుపఁడు నీచపుఁబని.

శర్మ—కావచ్చునుగాని – పైస్థితినిబట్టిలోపలిస్థితి నెఱుఁగుట కష్టము!


గీ. కదలి బాడబమును, మంచు గడ్డ వేఁడి,
జాతి జ్యోతియయు, నల చేవమూని బోలు,
పండి విసముగు, మఱి మేడిపండి పురుగుఁ
దెలిసికొన శక్య మగునె పై స్థితిని బట్టి?

రఘు – నీ వెన్ని చెప్పిన నీవిషయమునందు నీతో నే నేకీభవింపఁ జాలను. అనోటు నెంబరు మన నొక్కఁటికినిమఱపునకువచ్చునది కాదు గదా?–ఎప్పుడో, యెచ్చటనో! యెట్లో, దాని కదియే బయటబడి–నిశ్చయముగానీ యభిప్రాయమున దేమార్పుఁ గలదు.

శర్మ - (తనలో) ఇఁక లాభము లేదు! ఈ స్కీము (Scheme) ఫేలయినట్లే! ఆల్ రైట్ (Alright) కానిమ్ము! (పయికి) బాబు! మీ యభిప్రాయమునె మార్చునో, నా యభిప్రాయమునె మార్చునో మాత్రిము చూడవలసియున్నది. అదిగో! నాలుగు! అయిదు నిమిషములలో మీరు డ్రెస్సు వేసికొనవలెను. నేను వెళ్ళి కారు గడపవద్దకు రప్పించెదను.

(ఇద్దఱు లేచుచుండఁగా తెర పడును.)

ఇది పంచమాంకము.



షష్ఠాంకము

ప్రదేశము: రఘునాథరావుగారి మేడమీఁది పడక గది.

నిర్మల—(సర్వాలంకార శోభితయై, గదిగుమ్మములో నిలుచుండి) ప్రాణేశ్వరుని మొగము చూచి పదిరోజులు దాటినది—నామనస్సెం ద్లయినది! తల్లి లేకపోవుటచేతను, తండ్రిగారు దిక్కులేనివారగుటచేతను, భర్త పంతగొండియగుటచేతను గాకున్న నింతకాలము తన్నవారియింట నుండవలసినదానను! తమయాజ్ఞనతిక్రమించి వచ్చినందులకై తండ్రిగారిక నాముఖము చూడరు! కాని, నే నొనర్చినది నాకర్తవ్యమె కాని మఱియొకటి కాదు.

చ. కనకముతోడ నున్నపుడె కాంతు లనన్యములౌను; భూమిజమున్
బెనగొనినప్పుడే లతకుఁ బెంపును, నింపును, సొంపు, వీఁకయుం
దనరినయప్పుడే యినుపతంతులకు న్మధురస్వనంబు: స్త్రీ
జనమునకు న్నిజేశ్వరునిసన్నిధి నున్నపుడే సుఖోన్నతుల్.

జీవితేశ్వరుఁడు నారాకకుఁ జిరాకు పడునో—సంతోషమె పడునో తెలియకున్నది! ఇంతవఱకాయన యింటికి రాకుండుటంబట్టి నాహృదయము పలుసందియముల పాలగుచున్నది! (ఉలికిపడి) అమ్మయ్యో! అదిగో మేడమెట్లు చప్పుడగుచున్నవి! ఆయనయే యైయుందురు ॥ (గదిలోని కేగును.)

రఘు—(తూలుచుఁబ్రవేశించి) మేడకు మెట్లు పెట్టినవాణ్ణి మెత్తగా ట్రిన్నినా పాపం లేదు! ఎందుకిన్ని మెట్లు—ఏడవనా, మొంటుకోనా! ఏకమెట్టయితే ఎగిరి పక్కాబొయ్యేవాణ్ణి!

దీ మోస్టు డర్టీ కింగ్ - వాకింగ్
దీ మోస్టు నాస్టీ కింగ్ - టాకింగ్
దీ మోస్టు లక్కీ కింగ్ - స్మోకింగ్
దీ మోస్టు ప్లక్కీ కింగ్ - డ్రింకింగ్

వహ్వా! వహ్వా! కస్తూరి యీ పద్యంవింటే, కౌగలించుకోక పోయుండా! ఏకీ ... హూ వైఫ్ (Wife) గా రెక్క-కున్నట్టు! అప్పుడుగో - అగస్త్యుడు వృంద్రీరాను అన్నుగారి దర్శనం చేసినట్టు - ఆవిడ దర్శనం చేస్తాం! (గదిగుమ్మము చేరి) హల్లో - మై డియర్ యెంప్రెస్! (Hallo my dear Empress) హౌఆర్యూ (How are you) సుఖంగా వచ్చినట్టా? (గదిలోఁ బ్రవేశించి భయముచే గవాక్షముగుండ బోయి బల్లనానుకొని నిలుచున్న భార్యను ఎగాదిగఁ జూచి) ఎక్సెలెంటు (Excellent) మొంగ్రాం డుగా (Grand) తయారయ్యావు! మూడేండ్ల కుమారాదులు పెరిగావే! ఈబ్యూటీ (Beauty) అంటాపొంటఁ వేనా యెరవా? సొంటఁ నైతే - పోగ్గానే వుంటావ్! నీవిూద పద్యం చెప్పనా? -
నీను ఫేస్ కౌంకు మూన్ - నీను నోస్ గోల్డు స్పూన్
నీను టీత్ పెరల్ లైక్ - నీను లిప్ ఫైంచు వైన్.

హా! హా! హా! హా! (అని నూడి కుర్చీలోఁగూల బడును.)

సర్మ — (తనలో) ఓయి దేవుఁడా! ఏమిఘోర మిది? ఈ వాలకమేమి - యీ వ్యాఘోరణీ యేమి! ఈయనకు పిచ్చి పట్టినదా - పిశాచము పట్టినదా! లేక నేను స్వప్నావస్థలో నున్నానా - సన్నిపాతావస్థలో నున్నానా!

సీ. తళుకు నిగ్గులఁ దళదళలాడు నెమ్మొగ
మెట్లు లీగతి మాడుకొట్టెయమ్యో!
పరమదయారసభరితంబు లగు కన్ను
లెట్లు లీగతి నగ్గితుట్ట లయ్యో!

* The most dirty king—Walking—The most nasty king—Talking
The most lucky king—Smoking—The most plucky king—Drinking.

భారతీపతి కాటపట్టగు నాలుక
యెట్టు లీగతి తాటిపట్టె యయ్యో!
దిరిసెనపూవుమాదిరి నొప్పు సొబగు మే
నెట్టు లీగతి వంటకట్టె యయ్యో!
కరము మితభాషి యని పేరు గన్న సుకృతి
యెట్టు లిటు వస తాగిగిన పిట్ట యయ్యో!
ఆయనే యీయనా?- లేక యీయ నొకరు
నీయ నొకరున! దైవమా యెఱుఁగ జెప్పుము!

రఘు—ఏఁవి టాలా మిస్టున్నావు? పద్యానికి బదులుగ్గానే నేఁ విన్నా
నా? ఒక్క- ముక్క! ఆ ముక్క- మూకుర్టోళ్లు పెట్టాలి!
కస్తూరి ముక్కకన్న కమ్మగావుండాలి(లేచి సమీపించుచున్నాడు)

నిర్మ—(అసహ్యముతోఁ దనలో) రామ రామా? యీగా దుర్వాసన
యేమిటి! ముక్కు- ముఱిగి-తల పగిలిపోవుచున్నదే! ఈ కటిక
తెలిచినఁగాని-యిచ్చట నిలుచుట కష్టము(అని యటుతిరుగును)

రఘు—ఛీ! ఛీ! పిగ్గు పడుతున్నావా? అవు నవును. పెగ్గు తగిస్తే
గాని- పిగ్గు పోదు! షేక్స్పియ రన్నాడు. స్పిరిట్టు తాగిస్తేగాని-
స్పిరిట్టు పుట్టదన్నాడు. దటిజ్ ట్రూ! (That is true) పెగ్గు
టగలాలి- నీ పిగ్గు పీఁవపాలి! ఇదిగో - పెగ్గు నాదగ్గరే వుంది
(అనుచు జేబులోని సీసా తీసి) వహ్వా! వహ్వా! యేఁవి స్వరూ
పం! ఏఁవి ప్వారస్యం! ఏఁవి పామగ్ర్యం. అమృతమూ యిదీ
అక్క- చెల్లెళ్ళు! ఆ యమృతం తాగి-అదితి(అదితి)కొడుకులు
దేవత లయ్యారు; ఈయమృతం తాగి-భరతమాతకొడుకులు-
పరంగి దొర్లవుతున్నారు. ముందు నేను కాస్త పుచ్చుకుంటానట-
టర్వాత నీకు తాగినం తిస్తానట. (సీసా యెత్తి తాగబోయి
డామిట్! పడ దేం! హల్లో! వాట్స్ ఫూల్గైయామ్! (Hallo)
what a foolgam!) కార్కు నాట్ రిమూవ్డు (Cork not
removed)పరి- మాకార్కుస్క్రూ- (Cork screw)గారెక్క-

డున్నారు? (అని జేబులోని తాళముచెవుల గుత్తి తీసి అందలి సురతిగతో కాళ్ళను దొలగించి, త్రాగును.)

నిర్మ—(రిచ్చపాటుతోఁ దనలో) అమ్మయో! యిదా సంగతి సరే యిక నేమి! మా యింటియెదుటి మలయవతికి పట్టిన గతియే నాకును బట్టినది! దానినోట దాని పెనిమిటి చర్యలువిను నప్పుడు అంతఘోర ముండునా యనుకొనెడి దానను. సర్వేశ్వరుఁడు నా సందేహము తీర్చుటకుఁ గాఁబోలు సాదురవస్థనాకే యనుగ్రహించినాఁడు! ఔరా కాలమహిమ!

ఉ. పుట్టిన భూమియా ఋషులు పుట్టిన పావన భూమి; వంశమా-
పట్టు బుధాబ్ధి మావ నిరవద్య చరిత్రము- తల్లిదండ్రులా-
నెట్టన ధర్మదేవతకు నెమ్మనముఁ జుట్టము: లక్కటక్కటా!
యిట్టినికృష్ట దుర్వ్యసన మీయన కేగతి నబ్బెనో గదా!

రఘు—(మరికొంచెము మత్తుతో) ఇదిగో- ఇది నీవంటు! ఇది పుళుకుని- అక్కచెల్లెలులాగు- ఆడాలి, పాపాచెల్లెలులాగు పాడాలి; మంజువాణిలాగుమాట్లాడాలి, సౌన్నాతిలాగు- పోట్లాడాలి; సరసాంగిలాగు- నవ్వాలి, మెలరాగలాగు-యేడవాలి; కనికిలాగు-గ్లాసు లందిచ్చాలి, కస్తూరిలాగు- హైహావుండలు వినిపించాలి! తెలిసిందా! హుఁ!

నిర్మ—అమ్మయ్యో! అంతటితోఁ దీఱలేదు!- పట్టవలసిన లక్షణము లన్నియుఁ బట్టినవి! అయిన నందుల కాశ్చర్యమే మున్నది!

ఆ. జ్వరము వెంటఁ జలియుఁ జలివెంటఁ దాపము
దాని వెంట శోష దాపరిల్లు;
కడగి యన్విధంబు గాని దుర్వ్యసనంబు
లొక్కదాని వెంట నొకటి యొసవు!

రఘు—పట్టు- పదిలంగా నేను నోట్లో పోస్తాను - పానకాలరాయుడు లాగు నువ్వు డిగమింగు! (అని సీసా నోటికందింపఁ బోయి, నిర్మల తప్పించుకొనఁగా) ఏఁవిటా పెంకితనం. బుగ్గలు చిదిపి, బూర్లొండిపెడతా చూడు! (అని గిల్లబోయి, గోడపై, బడును.)

నిర్మల—(గద్గదస్వరముతో) మహానుభావా! నేనిప్పుడు మతి లేనిస్థితిలో
నున్నాను! దయయుంచి నన్నిప్పుడు తాఁకబోకుఁడు!
రఘు—ఎందుకు పోయిందీ మతి, ఎందు కంటా!
నిర్మ—ఎందుల కేమిటి?— పాలకడలికంటెఁ బరిశుద్ధమగు వంశమున
నందు బ్రభవించిన మీరిట్లు మధుసేవా పరాయణులగు
నప్పుడు మతి యన్నమాట యేల— ప్రాణమే పోఁగలదు!
రఘు—నాన్సెన్సు! (Nonsense) మధుసేవ ట్రిప్పన్నవాఁడు మనిషే
కాఁడు! ఎవఁడు త్రాగనివాఁడు? ఎవఁడంటావు! చెప్పనే! ఎవఁడంటావు!

*సం డ్రింక్ వ్హెన్ ఫ్రెండ్సు స్టెప్ ఇన్
సం డ్రింక్ వ్హెన్ ఫ్రెండ్సు స్టెప్ ఔట్
సం డ్రింక్ బికాజ్ దే,ర్ థిన్
సం డ్రింక్ బికాజ్ దే,ర్ థిక్
సం డ్రింక్ బికాజ్ దే,ర్ స్టౌట్
సం డ్రింక్ బికాజ్ టీజ్ వెట్
సం డ్రింక్ బికాజ్ టీజ్ డ్రై.

ఇది దొర్ల సంగతి—ఇక మనసంగతి చెప్పనా!

* గీ. కొంద ఱాయాసము శమింపఁ గొందఱెల్ల
బాధలు భరింపఁ, గొందఱు బలముఁ బెంపఁ,
గొంద ఱుల్లాస ముదయింపఁ గొంద ఱెఱుఁగి
వారిఁ దనియింప— మద్యసేవన మొనర్తు!

తెలిసిందా?— కనుకా—కాబట్టి—నీ హెల్తు (Health) కోసం
నేను త్రాగుతాను— నా హెల్తుకోసం నువ్వు త్రాగు! ఎల్లాగ త్రాగ
గడఁబంటావా?— యిల్లాగా! (అని సీసాలోనిది పూర్తిగా త్రాగి
నుడి తిరుగుచు) పా—కీ—గా—మా—పా—హా—నీ—పా—ని—పా—పా—పా
ప్రా—ప్రా—ట్రా—హా—డ్రీ—కూ—హా! (హా! అని నేలఁగూలును)

Some drink when friends step in—Some drink when friends step out
Some drink because they are thin—Some drink because they're stout.
Some drink because tis Wet—Some drink because t'is Dry.

*ఈపద్యము ప్రదర్శనసమయమున సముచితముగాఁ జదువవలెను.

చిత్ర— (తొత్తరపాటుతో) అయ్యో! అయ్యో! అదేమి – అట్లు పడి
పోయినావు! ఎవరిప్పుడు దిక్కు! ఈనిశీథసమయమున నెవ్వ
రిని బిలువను! నేను పట్టి లేవనెత్తి పర్యంకముపైఁ బరుండఁ
బెట్టఁగలనా! కానిమ్ము – ప్రయత్నించి చూచెదను– (అని
సమీపించి అంతలో వెనుకకు తగ్గి) ఛీ! ఛీ! యీ చెడుకంపు
నన్నుఁజెంతకుఁ జేరనీయకున్నదే! ఇందులకేమిటి సాధనము!—
సాహసమే సాధనము! (ముక్కు మూసికొని సమీపించి, యెత్త
బోయి, యెత్తలేక విడిచిపెట్టి) అయ్యో దేవుఁడా! యెత్తలేక
పోయితిని గదా! అంతటి యాగర్భశ్రీమంతు లిట్లు – వడగొట్టిన
తోటసారివలె, వాన మొత్తిన నెఱబొమ్మవలె; దరిఁ బట్టిన
నావవలె, దారము తెగిన గాలిపటమువలె; వెలకిలఁ బడ్డ తాఁబే
టివలె, వేళ్ళు తెగిన వృక్షమువలె– తెలివి తప్పి, తేకువచెడి,
పాటవ మెడల్చి, ప్రాభవము నశించి; బిగువు తరిగి, బింకము
తొలఁగి– కళ మాసిన మొగముతో కంపమైన తలకట్టుతో,
గుంటలు పడిన కన్నులతో, కుప్పించిన చెక్కులతో; కమలిన
పెదవులతో గారకట్టిన పలువరుసతో; వాడిన మేనితో, పసి
యాడినయవయవములతో; ముఱిగిన యూపిరితో, ముట్టున్న
లైన యుడుపులతో – ప్రజ్ఞ తప్పి పడియుండుటకంటె ప్రారబ్ధ
దోషాపత్తి యింకేమున్నది! ఇటువంటి సమయములలో మల
యవతి యేమి చేసెనిదో! అట్టి మలయవతులు, ఇట్టినిర్మలలు–
లోకమున నెందఱున్నారో! తప్పత్రాగి తాగుమోతులై; వికృత
రూపముతో, వింత వాలకముతో, దుర్వాసనతో, దర్భాషల
తో, తూలుచు, తొట్రిల్లుచు, వదరుచు, వాపోవుచు – నిండ్లకు
వచ్చు భర్తలవల్ల నెంత యెందఱెంత లేసిబాధలు పడుచున్న
వారో! అన్నియు నెఱిఁగిన అగ్రజాతులవారిస్థితియె యిట్లున్నది
గదా– అన్యకులై, అజ్ఞానపు ముద్దలై, కూలి యాడినఁగాని
కుండాడక, రేపుకూడిచిన మావు లేక, గంపెడు బలగముతో,
గుంపెడు పిల్లలతో – దరిద్రదేవతకు దాయాదులుగా నొప్పు

మాతృజాతులవారి నీమద్యపిశాచ మెంత మార్పిమారణము సేయుచున్నదో గదా!


రఘు—(కదలి) కస్తూరీ! కస్తూరీ! గ్లాస్! గ్లాస్! (అని, ... త్నముగా జేబునుండి మఱియొక సీసా తీయును)

సిమ్మ—అమ్మయ్యో! అదొక సీసా! ఆ జేబు నిండ సీసాలేకాసలయును! ఔరా చిత్రము! — ప్రబోధము లేకపోయినను, పరి... మున బుద్ధిదానిమీదికే పోయినది రకము దానినే గ్రహించి నది! ఆకర మలవాటుచొప్పున నదిగో దానిని నోటి కందించు చున్నది! అయ్యో నా తెలి తెల్లవాఱ!—ఆ సీసా యూడ్చి బైటికి యావలఁ బాఱవేయక — తెరమీఁద బొమ్మనువలె తెల్లపోయి చూచుచు నిలుచుంటి నేమి! (అని చటాలునసీసాలాగికొని) ఛీ! ఛీ! యీ పాడుసీసాను జేతఁబట్టవలసి వచ్చినదే! (అని సీసా యెత్తిచూచి) ఏమిరా — నీ పేరు ఎక్కడి... సిస్కీ—యౌరా! ఎంతటిదానవు!

సీ. పలుసముద్రములు దీవులు దాఁటి యఱువది నంవల మైళ్లెట్టి వచ్చినావు!
పరమ పవిత్రమై పరఁగు నార్యావర్త పుణ్యభూమిని గాలు మోపినావు
క్రమముగా స్థిరపడి కడుశిష్టు లగు విమ ద్రుల యిండ్లలోఁ గూడ దూరినావు!
అయినవారిం బట్టి యవలీల నీదు దా సులఁజేసికొనఁగ గలిగినావు!
పెక్కు కొంపలకుం జిచ్చు పెట్టినావు!
మంచి సంసారముల రూపు మాపినావు!
సంఖ్యలకు మీఱు హత్యలు సలిపినావు!
మాయ విసమ! విదేశంపు మద్యరసమ!

(అనిగవాక్షముగుండ సీసా పాఱవేయుచుండఁగా తెరపడును.)

ఇది షష్ఠాంకము.



ద్వితీయాంకము

మొదటి రంగము

ప్రదేశము:— కస్తూరి మేడవీథి

నరసారావు:—(విచారముతో నడచుచు) సఖేహా సెబిరా!

సీ. చెట్టునకుఁ జెద, సీసాకుఁ జెలఁటి నాచు
కాయలకుఁ బుచ్చు, బూజు...
లలనలకు స్వేచ్ఛ, గృహమేధులకు బుణంబుఁ
గత్తులకుఁ క్రొత్తప్పు సానఁ గారణములు!

...:— బుణ మన రూపిగా నొక పిశాచి!

గీ. తగని వెచ్చంబు మేను, జూదంబు నోరు
త్రాగుడును, వ్యభిచారము దంష్ట్రికయుగము,
వడ్డి ప్రాణంబు, కోర్టునిక్కపట్టు, తంతి
భూము, లింట్లుఁ, దోటలు బుణపిశాచమునకు!

అట్టి ఘోరబుణభూతముయొక్క కోరలనడుమ నొక్కసారి చిక్కుపడినవాఁడు మరల దక్కుట స్వప్నభయము! బాబుగారె యిండ్లకుఁ బ్రమాణము! చినికిచినికి చివరకు గాలివాన యైనది. మొన్న వచ్చిన వారంటున కాను తగ్గికడుపు చల్లగా ఆనిర్మలాంబ తన సర్వాభరణములను సమర్పించుటచే మర్యాద దక్కినది! ఓహో నిర్మలాంబ నిజముగ నిర్మలాంబయే గదా! ఆసాధ్వి కాఁపురమునకు వచ్చి సంవత్సరమైనది. ఈసంవత్సరములో బాబుగారింటఁ బండుకొన్న దినము లేనేలేదు సరిగదా

యింటికి వచ్చిన దినములుకూడఁ దక్కువ! భర్తమీఁది బెంగచేతనే యామె పాలిపోయి సగ మయినది! ఈవారంటుమాటవిన్నచో నిఁక నేమేని తగువాయి యుండునా! ఒకటి కాదు- రెండు కాదు- ముప్పదివేలు క్రక్కవలెను! అందుచేతనే యీసంగతి యామెచెవిని బడనీయక- బాబుగారిని రెండుదినములు బయటికి రావలదని చెప్పి- పైకముకొఱకుఁ బట్టణ మంతయు గాలింపఁ దలఁచుకొన్నాను. (పరిక్రమించి) ఇదిగో యిదియే కస్తూరిమేడ. పంకజముకొఱకు బావిలో దిగినట్లు- బాబుగారికొఱకు నేని యింటికి రావలసి వచ్చినది! (పైకిఁజూచి) ఆ పైచవికలోఁ బచారు చేయుచున్నది కస్తూరియే. అదిగో- నన్నుఁజూచి, ఆయనతోఁ జెప్పుటకుఁ గాఁబోలును వెళ్ళుచున్నది. (అటు నిటుఁ జూచి) వారంటు వాడింతవఱకీ వంకకు వచ్చినట్లు లేదు? (ముందునకుఁ జూచి) ఆవచ్చువా రెవరో!- (నిదానించి) ఆఁహా! కస్తూరి రహస్యవిటుఁడని తెలియవచ్చిన కాసింసాహేబు. ఆవీధిలాంతరువఱకుఁ జని- అతఁడు దాటిపోయినవెనుక మరల వచ్చెదను. (అని కొంచెము నడచి, వెనుకకుఁ దిరిగి చూచి) ఆకలిగొన్న కుక్కవలెనతఁడాయింటనే చొరఁబడుచున్నాఁడే! సరే- దీనివల్ల రెండు సంగతులు తేలినవి. మొదటిది: సాహెబుసంబంధమిప్పటికిని సాగుచునే యున్నదని. రెండవది: ప్రస్తుతము బాబుగారింట లేరని. ఏమి చక్కని సమయము! బాబుగారి కిప్పుడు దీనినడత పట్టియిచ్చితినా- ఆయన భ్రమ తీర్చినవాఁడ నగుదును. అయితే- బాబుగారి నిపుడెచ్చటఁ బట్టుకొనఁగలుగుదును? (ఆలోచించి) ఆఁ! చీట్లాటకై శివరావుగారియింటికి వెళ్లి యుండును. అతిశీఘ్రముగా నేనిపుడచ్చటి కేగితినా- అన్నిపనులు నెరవేఱఁగలవు. (అని అతిత్వరితముగా నిష్క్రమించును.)

ఇది మొదటిరంగము.

రెండవరంగము

ప్రదేశము:—కస్తూరి పడకగది.

ప్రవేశము: కుర్చీలో కూర్చుండి కాసింసాహెబు—నిలుచుండి కస్తూరి.

కస్తూ—సరే కాని—వీధిలోనుండి నీవు లోపలికి వచ్చునప్పుడు విశ్వాస రావుగారు నిన్నుఁ జూచినారా?

కాసిం --ఇస్కా మాకీ యిశ్వాస్ రావ్! ఆడ్కీ మాదీ సూడండీ. ఆతూ మాకీ కైసా సూస్తాతూ వోయ్?

కస్తూ—పడిచినట్లే యున్నది కాని—ఇప్పు డెందులకువచ్చినావు?

కాసిం —అహ్కా రంగేళీ రగ్నాత్ రావ్ కు—వల్బాసెందూ వారంటూ సేసిచ్చిందీ సూటా—సెప్పేదాన్కి—వచ్చాం. దాన్కీతంటాావోయ్?

కస్తూ — ఏమీ?—రఘునాధరావుగారికె వల్లభచందు వారంటుచేయించి నాఁడా? అబద్ధము— అత—డట్లు తొందరపడువాఁడు కాఁడు.

కాసిం—అరే హైమాన్!. ఆడ్కీ సిపాయ్తాగా సీదా వొచ్చే దాన్కీ సేసీ—మాకీ సాటూ. సెప్పిందాన్కీ—మనూస్లలో మంటూ పుట్టీ—మార్వాడీకీ పుల్లాయేశాం. పుల్లాయేస్తే – ఆడ్కీ పూరా గాబరా లెగిసీ – వారంటూ లగాదియే!

కస్తూ—ఓరి దుర్మార్గుడా! యెంతపాపమున కొడిఁగట్టుకొంటివి?

కాసిం —అరే—ఆడ్కీదా—యెందుకూ వోయ్ యింతా మోజూ?

కస్తూ—ఇదిగో—వాఁడు వాఁడంటివా— చెంపలు వాయించెదను! ఎక్కువతక్కువలు లేకుండ వాగెదవు—ఏమా పొగరు!

కాసిం—(చివాలున లేచి) అరే – తురకా బిడ్డా మీాదా—ధుకూ—బాొమ్మన్— యెత్వాసెప్పిందీ. యెపుడూ వోయ్? పంటికి మొక్కు— తాన్—బాపన్ వాడ్; పంటికేసూ స్తే—ఛంచో సెప్తాడ్— తురకా బిడ్డా!—అద్దీయెత్వా? మాదీ యెత్వా? అప్పుడే మొక్కు తాడ్— అప్ వాబొమ్మన్; అప్పుడే జపం సేస్తాడ్—అవల్ ముసల్మాన్! అద్దీ యెత్వా—మాదీ యెత్వా?

కస్తూ-- కట్టు—కట్టు! కనుకనే యింతగతి పట్టినది!

కాసిం—అరే, ఖాసుహాగా బాత్ సునో! ఈ సాటుగా బరం మాకీ సరి పడింఛీ. లేదు— జమీందారు వాడీ.. సలాం సెప్పి— మాకింపా ఖాయాం పంపింగాన్—నైతో—మాకీ సలాం సెప్పి—ఆమీ— అప్పుడౌసె— ఏకీబాత్ బోలో!

కస్తూ—తాళు! తాళు! ఎవరో తలుపు కొట్టుచున్నారు! (వినుట నభినయించి) అమ్మయ్యో! ఆయనయే! నారంటుమాట విని కాపు యను—వచ్చి సేసినాడు!

కాసిం—(కంగారుతో) అరే అల్లా! సచ్చాంరా బాబా సచ్చాం! (వడకుచు) సానీవారూ మీకీ సలాంసే స్తాం— దానికి సూరాకీ పెట్లో యేసీ పేఁడం తియ్యాక— నైట్కే— పంపాంఛీ!

కస్తూ—అట్లయిన, నీవాడిని పెరటిలోనికి బోయి, పెరటిగోడదూకి తొలగి చుకొని, పెడసరముగఁ బడి పోవుచుండుము. ఊఁ! త్వరగా!

కాసిం—బతికాంరా బాబూ—! బతికాం! (అని వెళ్ళఁబోవును)

కస్తూ—బోఁడు! పోఁడు!

కాసిం—ఇస్కా— మాకీ— యిత్తి వచ్చిందే గంటూ! (అని పోవును లోపు గఁబోయి కంగారుచే తోడుగ లేక, చేతిఁ గోని వెళ్ళును.)

తెరలో—(పెద్దచప్పుడు)

కస్తూ—(చీర సవరించుకొని) ఏమి చెప్పుదునూ - యెన్నఁడు లేనిది తలుపంత గట్టిగాఁ గొట్టుచున్నారు! ఈరాక—నారంటుమాటను బట్టి వచ్చినరాకగాఁ లేదు! సందియము మేమింకా?— సాహెబుగారోప లికివచ్చుట చలపాది విశ్వాసరావు చూచియుండును. ఆసమాట నెఱింగుకొనుటకుఁ దే తగిన సమయమని పోయి యీయనతోఁ జెప్పియుండును. సరేకానిమ్ము— నాకు శక్తి సంగ్రహించుకొని వచ్చిన నోటుతోనేఁ జీవని [ప్రాణము రెండవకున్న— నాపేరు కస్తూరి కాదు! (అని పెట్టె తెరిచి నోటుతీసి, నైకలో దాచుకొని బిగ్గరగా) ఎవరువారు?—ఆ! వచ్చె—వచ్చె!— (అనిపోయి తలుపు తెరచును)

రఘు (చరచర లోపలఁ [బవేశించి, నెట్టిగా నెన్నాపల వెదకును)

కస్తూ — ఏమిటి వెదకుచున్నారు?

రఘు — (ఆగ్రహముతో) ఏమి టని కాదు - ఎవరి నని యడుగుము!

కస్తూ — అట్లో కానిండు - ఎవరిని వెదకుచున్నారు?

రఘు — కాసింసాహేబును!

కస్తూ — ఏ కాసింసాహేబు?

రఘు — ఏ కాసింసాహేబా? — నీ వలపుల కాసింసాహేబు!

కస్తూ — (ఆగ్రహముతోఁ బరిశీలించి) నాగటువాఁడు తుపకు నందరూపా యలంగొ వపలినాఁడు. అయితే మీరందఱిలో నేవచ్చి వేసినా నేమి?

కస్తూ — జాగ్రత్తగ చూసి నా సాహెబు దాఁగిపోవు నని!

రఘు — అవును! — అట్లో! ఎక్కడ దాచితివో చెప్పుదువా — లేదా?

కస్తూ — చెప్పను? — గొప్పలో!

రఘు — ఏమీ నాతో నెకచక్కములా! నాకన్న నిట్టి వేషములు నని కీరాపు! కాసింసాహేబు నీయింటఁ గాలు పెట్టినాఁడా లేదా?

కస్తూ — అని యూహతో నన్ను నానెపుదు? — పశ్చాత్తాపరాపు గారేనా?

రఘు — అవును — అయినదేమి? అయిన నేమి?

కస్తూ — ఏమియు లేదు — తా నొకఁ తప్పు చేసినప్పుడు దానిం దప్పించుకొనుటకై యొగ్గ్నియుఁ గఱచక యేమి చేయును! అయిన నాయన నెట్టిదేమో కాని యిట్టి కూడ కాలునా!

గీ. దిగిన ముంచును ముసిన్నదు తినిన జంపు
విసము; కస్కఁ గఱచును వెస భుజంగ;
మంటినం బ్రాణ మని కాలు నగ్ని - వాని
కొఱకుఁగా నుండువారల కేమి భయము!

రఘు — నమ్మకి యుపన్యాసమున కిప్పుడు — నా కేమియు నర్థము కాలేదు.

కస్తూ — (బుగ్గలు నిమురుచు) అవు నవును — చెప్పవలసిన మాటలతోఁ జెప్పబడు నాటి యెటువంటి వారి మాట లేమియు నర్థమగును.

చ. మానుగ, నగ్ని చేఁగాని పరిమాణము సల్పంగనిండు - గంగలో
స్నానము చేసి, యీశ్వరుని సన్నిధి బాస లొనర్పనిండు - మా

సానులమాట, యూరి కమ సాలులమాటయు నమ్మువార లెం
దేనియు నుంమరే! నలుర యీగతిమమ్ము సృజించె నేమనన్,

రఘు—ఎందుల కా యేడుపు?—సంగతి యేమో సరిగాఁ జెప్పరాదా?

కస్తూ—ఏమి లాభము! విశ్వాసరావుగారు వికవికలాడుచు నా యిం
టికి వచ్చుటయు— నన్నుఁ గోపుటయు— నాచేతఁ జీవాట్లు తిని,
యీ సంగతిమీతోఁ జెప్పవలదని బ్రతిమాలి—(కైకలోనినోటు
తీసి యెదుట వేయుచు) ఈనోటు నాపైఁ బొఱిపైచి చక్కఁ
బోవుటయు— నా చెప్పినంతమాత్రమున నమ్మునా రెవరు!

శర్మ—(చటాలున నోటు తీసి చూచి) వాట్ టీజ్ దిస్ (What is
this) నూదికోఅను సో ఎ-కేగ-ప్రాతవి బయటబడెనన్నమాట దే

రఘు—అదేమిటి?

శర్మ—ఏమని చెప్పను! గ్రేట్ వండర్ అండ్ గ్రాండు డిస్కవరీ!
(Great wonder and grand discovery) చాలదినములు
నాఁటి మిస్టరీ (Mystery) యొకటి చక్కఁగా సాల్వు (Solve)
అయినది! నాఁడు పోయిన నోటు నెంబరెంత?

రఘు—అదా?—ఆఁ ముప్పదిమూడు వేల మూడునందల ముప్పదిమూడు

శర్మ—దీనిం జిత్తగింపుఁడు! (అని యానోటిచ్చును)

రఘు—(చూచి గుండె కొట్టుకొనుచు) ఏమీ!—యెంత దుర్నయము!

చ. అలఘుమనస్కుఁ డంచు, సుగుణాఢ్యుఁ డటంచు, స్వామిభక్తి సం
కలితుఁ డటంచు నెంచితిని గాని, యితం డిటు— మోఁకసన్నె జె
బ్బులి యని; తేనెపాకమును బూసిన చాకని; పాలుపై పయిం
గల విషపుం గటాహ మని కట్టా! యెఱుంగఁగ నైతి నెన్నఁడున్!

శర్మ—బాబు! పైస్థితినిబట్టి లోపలిస్థితిని నెఱుఁగుట కష్టమని నేను
నాఁడే మనవి చేసితినిగా?

రఘు—నిజమే— నీవు చెప్పినావు. కాని—

ఉ. పెంచిన కుక్కయే మడమ పీఁకు నటంచును— గట్టు నీయుఁ గ
ల్పించిన కంచె చేనుఁ గబళించు నటంచును — నింకనైద్యుఁ డ

గ్గించక చేతుఃగార విష మిచ్చు నటంచును- నెవ్వడేని యూ
హించునె యిట్టిఘ శేర మెపుడేని ప్రవర్తిలెనే ధరాస్థలిన్!

కస్తూ—ఇంతకాలమునుండి చూచుచు- ఈకస్తూరి నడత కనిపెట్టలేక
పోయినవారు. అంతటి నాలిముచ్చునడత కనిపెట్టఁ గలరా!

రఘు—నిజమే నిజమే- నీపట్ల నే నన్యాయముగానే ప్రవర్తించితిని

కస్తూ—నాపట్ల మీరట్లు ప్రవర్తించినందులకు నా కేమియుఁ జింత
లేదు. ఆ దుష్టుఁడు, నీయుడ్డు లేకుండుటకై వల్లభచందుచేత
వారంటు చేయించి మఱి వచ్చినందులకు కుళ్ళిపోవుచున్నాను!

రఘు—ఏమీ!-అదికూడ నాతనిపని యేనా! ఓరి విశ్వాసహీనుఁడా!

గీ. పుణ్యజనుఁ డన్న తెరఁగునఁ బుడమి, నేతి
బీరకా యన్న విధమునఁ బెరుఁతోఁట
కూర యన్నట్లుఁ- జక్కఁగాఁ గూర్పఁబడిన
దార, విశ్వాసరా వను పేరు నీకు!

కస్తూ—ఈ యుపాలంభనముల కేమి కాని- యిప్పు డాలోచింపవల
సినవి రెండుసంగతులు.

రఘు—అట్లయిన- నా రెంటికిని ముందు పడవలసినవి రెండుగ్లాసులు!
(అని కుర్చీలోఁ గూలఁబడును)

కస్తూ—(గ్లాసులలో బ్రాంది తెచ్చి యిచ్చును.)

రఘు—(నోటఁ బోసికొని) ఇదుగో - యిప్పుడు మనసునకు మరల
మహాతోఁబు వెలుగు వచ్చినది! ఆ సంగతు లిప్పుడు చెప్పు!

కస్తూ—మొదటిది- ఇంతవఱకు జరిగినప్పు డాయన నింకను నుద్యోగ
ములో నుంచుటా- లేక, వెంటనే తొలగించుటా యనునది.

రఘు—నో! నో! No! No!) ఒక్కక్షణ ముండనీయను!

కస్తూ- అట్లయిన, నాయుద్యోగ మెవరి కొసఁగెదరు?

రఘు—ఎవరో యేల?- మాశర్మ చాలఁడా ఏమోయి శర్మా!-

శర్మ—తమ సెలవైనచో - థండర్ బోల్టువలెఁ బనిచేయఁ గలను.

రఘు—ఆల్ రైట్! ఇక్కడికిసంగతి సెటిల్! రెండవదేమిటి?

కస్తూ—వల్లభచందు గారంటు సంగతి!—

రఘు—డామిట్! దాని కాలోచన మేమిటి! ఇప్పటికి [illegible] నదిగదా – ఈసారి వారంటు వచ్చునరికి ఎవ్వటనో బకాయి తెప్పించి— యెడమచేతితో గిరగిర త్రిప్పి పారవేసెదను.

కస్తూ—నా కది నచ్చలేదు. సంస్థాన మిప్పటికే చాలవఱకు ఋణముల పాలయినది. మూలమూలలకంగా నష్టాలు పెరుంచిపోవు చున్నవి. దావాలమీద దావాలు—వారంట్లమీద వారంట్లు! ఇట్టిస్థితిలో సింకను ఋణము చేయుట యేమి యాలోచనము?

రఘు—మరేమి చేయుమనెదవు?

కస్తూ—అయిన వారికు సంస్థాన మమ్మివేసి, అప్పులు తీర్చగా మిగిలిన ధన మింట నిడికొని, హాయిగా ననుభవించుట మంచిది.

రఘు—ఈసలహా నిన్నిదినములకే చెప్పవచ్చునన్న వారెవరు? ఛీ!— కలమును కాగితమును తే! విశ్వాసరావునకు డిస్మిస్ ఆర్డరు (Dismiss order) శర్మకు అప్పాయింటు మెంటు ఆర్డరు (Appointment ordr) సంస్థానము విక్రయించుటకు పవర్ ఆఫ్ అట్టర్ని (Power of Attorney) (వ్రాసి సంతకములు చేసి యిచ్చెదను.

కస్తూ—వసారాగదిలోని మీ వ్రాతబల్లకడకు బోవుదము రండు.

రఘు—ఐయామ్ రెడీ! (I am ready) (అని చివాలున లేచి)


*మైడియర్ లేడీ!— బ్రింగ్ దేర్ గుడ్ టాడీ
విత్ మటన్ పకోడి—టూనరిష్ మై బాడీ.

తెర పడును.

ఇది సప్తమాంకము.

---

*My dear lady-Bring there qood Toddy
with mutton Pakodi-To nourish my body,



అష్టమాంకము

మొదటి రంగము

ప్రదేశము:—రఘునాథరావుగారి మేడ.

పద్మ: (విచారముతో గూర్చుండి)

సీ. పాపకృత్యంబ ను పరితాపమూ లేదు
జముఁ డెల్లఁగొను నను జంకు లేదు
సిరి తొలంగిన నను చింత సుంతయు లేదు
కీర్తి మాసిన దను కించ లేదు
పనులు నష్టము రను భయ మేమియును లేదు
సతి దుఃఖపడు నను జాలి లేదు
ఆరోగ్య మడుగంటె నను విచారము లేదు
మతి సన్నగిలె నను మాట లేదు
గడనక త్రియ యిల్లె లోకంబు మద్య!
సారమే సర్వప్రాణాధారకంబు!
దైవమా! యిట్టి నా ప్రాణ ధవునకు మరల
దారిఁ బడు టెట్లు!— నాకిక దక్కు టెట్లు!

దివాణము దీపము లేని దేవళ మైనది; కచేరిచావడి కరిక్రమించిన వెలగపండైనది! బంట్రోట్లు పందులపర మైనవి; గుఱ్ఱపు లాయములు కుక్కల కిర వైనవి! ఉద్యోగు లుద్వాసన చెప్పు కొనిరి! పరిచారకులు పస్తులు మాడలేక యొత్తిగిలిరి! ఇంత వేల— మొన్నటినుండి వంటలక్కకూడ మోగముచాటు వేసినది!

మసీదునందలి యెలుకవలె నిట్లు బ్రతుకవలసిన యోగము నాకేల పట్టినదో!

ఉ. అంతటి యింటఁ బుట్టి, యటు లంపఱకు న్మురిపెంపుబిడ్డనై
యింతటి యిల్లు సొచ్చి కుడువ కీగతిఁ దోఁచను నీడ లేక, కొం
డంత వ్యథం భరించుచు, నహర్నిశ లోఁటిగఁ బుచ్చనయ్యె! హా!
యెంతని యోర్వనేర్తు మది నెంతని ధైర్యము గాంచ నేర్తునో!

(క్షణ మూరకుండి) సందియ మేమి!—

సీ. నాదు దురాగ్రహమానసుం డగుఁ గాక
యత్త మహామారి యగును గాక
బావలున్ మఱఁదు లపార్థు లౌదురుగాక
యాఁడుబిడ్డ పిశాచ మగును గాక
కన్నబిడ్డలు దైన్యగతి జరింతురు గాక
గర్భశోకాపత్తి కలుగుఁ గాక
అన్నవస్త్రంబుల కత్తలోప మగుఁ గాక
అడవిలోఁ గాఁపుర మబ్బుఁ గాక
భర్త యోగ్యుండు, ననుకూల పరుఁడు నేని
పడఁతులకు స్వర్గ మరచేతఁ బడినవిల్లు;
మగఁడు జడుఁ డగు నేని, కోమలుల కిహమ్ము
నందె నరకంబు ప్రత్యక్ష మగు నిజంబు!

ఇంతకన్న నే నిఁక జేయవలసిన దే మున్నది!—

సీ. మనబోంట్ల కియ్యది మర్యాద కాదని
నోరు నొచ్చినదాఁక పోరినాను
మద్యపానముచేత మాసిపోయినయట్టి
కాఁపురా లెన్నియో చూపినాను
పరదేశములఁ మద్యపానవిముక్తికై
పడు బాములను బోధపఱచినాను
ఇంతటితో నైన నీ దురభ్యాసంబు
మఱచిపొమ్మని బ్రతిమాలినాను

ఏమిఁలాభ - మిద్ది యెల్లను బూదిలో
వేల్చు ఘృతమువలెనె విఫల మయ్యె!
వారివారి నోసటి వ్రాతఁఫలమె కాని-
చెప్పువారు లేక చెడిన దెవరు!

(విననట్టు రభినయించి) ఎవరు చెప్పుమానచ్చుచున్నారు. కక్క-
గారు కాబోలు!- అవును-ఆయమ్ముగారు కాదు ఆయనదే. అయ
నగా రావిధముగా నుద్యోగమునుండి తొలఁగించినను, కంటిని
ఱెప్పవలె నన్నియన కాపాడుచునే యున్నారు గదా!

గీ. ఎవ్వఁ డేసిన వారల కేవి మేలు
దలుపు టె సుగుచివారల సహజగుణము
పాఱితో లోఁతుగా గాయపరచినప్టి
వారలకు భూమి యొసఁగదే నీరసములను! (లేచును.)

విశ్వా—(విషాదముతో, బ్రవేశించి తనలో) అర్థులకు నాస్తివచన
ముును అప్తుల కప్రియ వచనమును దెలుపుట యతి కష్టము!

గీ. అన్నమును. బున్నెము నెఱుఁగ నట్టిగోల
సుగుణముల ప్రోవనం దగు సుభగశీల
అట్టి యిల్లాలి కిట్టువంటి యప్రియంబు
తెలుపుట యనంగఁ బ్రాణముల్ తీయుటె కద!

నిర్మ—రండు కక్కగారు!-రండు-ఇదిగో కుర్చీ (పరికించి) అదే మ
ట్లున్నారు- క్రొత్త లేమియు లేవు గద!

విశ్వా—అమ్మా! ఆపద లొంటిగారావన్న వాఁడజ్ఞుఁడా!

ఉ. నమ్మిన గూడెకాయ యన నాదు సితాముఁబాదిఁ దాది నీ దివా
ణమ్మును గొల్చె; నా వెనుక నాజనకుండుఁ దపర్థ మల్లె ప్రా
ణమ్ములు ధారపోసె; నిఁక నాకథ యేమిటికి. కట్టిదాని నేఁ
డమ్మరో! మాప్రభుండు తెగ నమ్మగఁ జూచు నవస్థ వాటిలెఁ!

నిర్మ—(ఒక్కనిట్టూర్పు పుచ్చి) సరే-అనుకొన్నట్లే యైనది! జరుగఁ
గల సంగతియిదియని - నాకుఁజాలదినములక్రిందటనేతోచినది!

విశ్వా—కష్టములలోఁ గష్టము కడకీ మేకమైన మిగిల్చినావు కదా!
వారము దినములలో దీని నప్పగించి పోవలెను!

నిర్మ—శ్రీరామ రామా! చివర కెంతటి దురవస్థ పట్టించితివి!
ఓసి మద్య పిశాచమా!

చ. ప్రమిమలమైన కాఁపురము బుగ్గను పాలొనరించినావు! పాపి!
భవ మఖిలంబుఁ జొప్పడిన పాటుననే దిగమ్రింగినావు! నే
పవ లిటు భర్తకే మొగము నాచి గెల్వఁగఁ జేసినావు? ఛీ!
చివరకుఁ జెట్టకొంచ నివసింప విధించితివా సనే మధూ !

(క్షణ మూరకుండి) కక్కగారు! ఇప్పుడు కర్తవ్య మేమిటి?

విశ్వా—అదియే పాలుపోక యాలోచించుచున్నాను! సవివరముగా
నాయనగారికీ సంగతులు తెలియఁజేయు మని సెలవా?

నిర్మ—వలదు వలదు. అది నా కావంతయు నిష్టము లేదు.

విశ్వా—అట్లయిన నిఁక నన్యాలోచన మేల?— యిఁక భర్తృ[illegible]
పవిత్రపఱుపుఁడు.

నిర్మ—అదికూడ నా యభిప్రాయము కాదు — ఈ భారమును
మీతల కెత్తుట నా కిష్టము లేదు. పోయినది పోఁగా — చిన్న
చిన్న వస్తువులు కొన్ని మిగిలియున్నవి పసుపుకుంకుమల విప్పని పట్టు
చీరలు కొన్ని మందసములలో [illegible]చున్నవి. వస్తువులను పని
లేని పాత్రసామగ్రి ఎంతయో యున్నది వీనినన్నిటిని విక్ర
యించి వచ్చినసొమ్ములో గొంత వడ్డికివేసి, కొంతతో చిన్న
కొంపనొకటికొని పెట్టితిరా— అవస్థతోఁ గాలక్షేపము చేయుచు
నా కొంపలోఁ బడియుండెదను.

విశ్వా—అట్లయిన మా వీధి నొక యిల్లు అమ్మకమునకు సిద్ధముగా
నున్నది, నేను వెళ్ళి దానిని నిశ్చయపఱచుకొని రానా?

నిర్మ—సందియ మేమి?— చప్పున వెళ్ళి స్థిరపఱచుకొని రండు.

తెర పడును.

రెండవరంగము

ప్రదేశము:— రాజవీధి

ఉద — (బికారివేషములో నడచుచు) సర్వభక్షకునైనను సంతుష్టి పరుపఁ గలదుగాని— సానిముండను తృప్తిపఱుప లేము!

సీ. ధనదుండు నిధు లిచ్చి తన్నుంచుకొనుఁ గాక
పోక కింకొకనితోఁ బోయి తీఱు
పంచబాణుఁడు తన బావిసేఁ డగుఁ గాక
కులమువాని నెట్లో కూడి తీఱు
నిలువెల్ల నగలతో నింపింపుమనసు గాక
బొత్తాయునకు సూత్రి ముడిచి తీఱు
అమృతాంబు లొసఁగి తెచ్చి యర్పింపుదుము గాక
తేగకై రేయెల్ల దెప్పితీఱు

ఆశ పాపా, శ్వసంతృప్తి యనువదాఱు
పా, శ్వనిశ్వాస మిన్నూరు పాళ్ళు, కల్ల
వేయిపాళ్ళు, మోసము బదివేలపాళ్ళు
చేరిచి— విధాత వేశ్యను జేసియుండు!

ఎస్టేటు— విక్రయములో మిగిలిన యేబది వేలు నేగంగలోఁ బోసి నదో— యెవ్వని యోగాని లేదు! ఆ నెత్తిముండ— పాపము!— అది యిది యమ్మి, నైదువేలు సేసి— రెండువేల కొక కొంప కొని, కడమది ఎచ్చటనో వడ్డికి వేసుకొన్నదఁట. దాని తల గొట్టి యాడబ్రివ్వ మెట్లయినఁ గొని తెమ్మని యీ పాడుముండ పట్టు సేనిపట్టు సెల్లింపకున్న— తిక్కముండ, తలుపుతీయదేమో యని భయపడవలసిన ప్రారబ్ధము నాకుఁ బట్టినది! (ప్రక్కకుఁజూచి) ఇదిగో యిదియే మా దేవిగారిప్పుడున్న మందిరము! తలుపు తట్టనా?... అట్టి యాగర్భశ్రీమంతురాలి నిట్టి స్థితికిఁ దెచ్చి— యే మొగము పెట్టుకొని దాని యెదుటికి వెళ్ళను!... ఏమీ! యీపాటి లజ్జ యింకను నాలో మిగిలి యున్నదా!... సరే కానిమ్ము—

"సాహసే లక్ష్మి" యని శాస్త్రము కదా? (అనిపోయి తలుపు తట్టును) (తెరలో)—ఎవరు వారు?

రఘు—ఇం కెవరు?- నేను!

నిర్మ—(చటాలునఁ దలుపు తెరచి; సంతోషముతో) ఏమిటి మీరేనా! యేమి యదృష్టము! రంపు-గంపు లోపలికి గంపు! (అని లోడుకొనిపోయి అయ్యో! కుర్చీ లేకపోయినది కదా! ఇదిగో-యీ పీటపైఁ గూర్చుండుడు! (అని పీట వేయును)

రఘు—(విషన్నవదనముతోఁ గూర్చుండును.)

నిర్మ—(చెంతఁ గూర్చుండి) మహానుభావా! యీ దీనురాలిపై నింతి దయ వచ్చినది. ఈపొగ్గు నేను లేచిన వేళావిశేషము కాబోలు!

రఘు—సరి కాని అంత సన్నగిలి పోయితి వేమి?

నిర్మ—నా సన్నగిలుట కేమి- మీ రెంత సన్నగిలినారో – యిట్లా తాయిమా రయినారో యెరుగుదురా! శివశివా! యీ వాలకి మునకు దోడుగా నీ గుడ్డ లెక్కడ దాపురించినవి!

రఘు—అవస్థ మారునప్పుడు హంగులుకూడ మారవా?

నిర్మ—ఇట్టి అవస్థకు గారణ మేమో మీకిప్పటికైన తట్టినదా?

రఘు—తట్ట కేమి? ప్రారబ్ధము!

నిర్మ—ప్రారబ్ధము కాదు బ్రాంతిబుద్ధి!

చ. మడసిరి మద్యపానమున మత్తిలిమొత్తుగ- జోరి యాదవుల్,
జడమతియై నశించెఁ బృథుసాహసుఁడు మద్యరసంబుఁ గ్రోలి; సు
క్రుడు తన దృక్కు లందొకటి గోల్పడియెన్ సురఁ బ్రావి యక్కటా!
చెడని జనుం డెవండు మధు సేవ యొనర్చి ధరాతలంబునన్!

రఘు—పురాణము లన్నియుఁ బూర్తిగా స్టడి (Study) చేసినావే!

నిర్మ—ప్రాణేశ్వరా! యీ యితిహాసముల కేమి కాని-

సీ. పమగురిలో సహింపగరాని తలవంపు
వచ్చెను కేతేర తగని కంపు

ప్రీతి మించినకొలంది మితి లేని ధనహాని
పదును దప్పినయెడ ప్రాణహాని
బ్రతికినన్నాళ్ళు దుర్భరమైన యపకీర్తి
అలు బిడ్డల కుగ్రమైన యార్తి
కాలు చేతులకును కడలేని తడబాటు
పూర్తిగ నిహపరంబులకుఁ జేటు
పాపముల కూఁత. నోరు విప్పగనె రోఁత
లేచిన శివంబు, మేను వ్రాల్చిన శవంబు
కోరికొని తెచ్చుకొను గొంతుకోఁత గాక
మద్యపానంబువలన సేమంబు గలదె!

రఘు—(పకపక నవ్వి) హాయి! హాయి! ఏమి లెక్చరు! ఏమి లెక్చరు! పుస్సీఫుట్ జాన్సనుగా రిక పూర్తిగా రిటైర్ (Retire) కావచ్చును.

నిర్మ—మహాభాగా! నూఱులెక్చర్లతోఁ బని యేమిటి? త్రాగుడు యొక్క ఫలితమునకు త్రాగినవాని దర్శనమే లక్షలెక్చర్ల పెట్టు. ఆ పీడమొగము, ఆ పీచుతల— ఆ కొఱవికన్నులు, ఆ కొంకి మెడ— ఆ కోరచూపు, ఆ కోతిరూపు— ఆ వదలుకాళ్ళు, ఆ వణకు చేతులు— ఆ వెలికినవ్వు, ఆ వెఱ్ఱివాగుడు— ఆ తూలు నడక ఆ ఘూర్ణిములక— ఆ మఱపు తెలివులు— ఆ మాటవిఱుపులు, ఆ తడబాటు, ఆ తబ్బిబ్బు— ఆ వాలకము ఆవాచాలత— ఆ యాగ్రహము, ఆ యనుగ్రహము— ఆయావి ఆతీవి, ఆ ముడుకు, ఆదుసుసు— ఆటెక్కు— ఆ తిమ్మిరి — ఆకంపు ఆ గత్తర— ప్రత్యక్షముగాఁ జూచి కూడ పానచింత మానని వాఁడు పశువు కాక — మనుజుడా!

రఘు—(నవ్వుచు) రామరామ! రాను రాను లిట్లులోనికిగూడ దిగితివేమి!

నిర్మ—(చెంపలు వైచుకొనుచు) మహాభాగా! మన్నింపుడు. ఆవేశవశమున నట్లు నోరు జారినది! నా మన సెంత మరగి పోవుచున్నదో నారాయణుఁడెఱుఁగును! నేను గోపురమునకు వచ్చి

మాదేం స్థయినది. ఈ మాదేం స్థలో మహానుభావులు [illegible] నిశ్చింతగా నిద్రపోయి యెఱుఁగను! కాసిరాని కన్ను మూసినను కలలోఁగూడ మీా చింతనే. ప్రతిపురాణమును పఠించినాను. ప్రతి దేశచరిత్రమును పరిశీలించినాను- మద్యపానము మరిగి నెగ్గినవాఁడు మచ్చునకైనఁ గానఁబడ లేదు. త్రాగుబోతు [illegible] వలెఁ గానిపించు రక్కసి- అమృతమువలె లోనఁబోయిన హాలా హాలము- పరమానందముగఁ దోఁచు పాతకము! మొదటిగ్లాసు- కుక్కను జేసి మొఱిగించును: రెండవగ్లాసు- కోఁతిం జేసి యాడించును; మూఁడవగ్లాసు- మన్నుం జేసి [illegible]ంచును: నాలుగవ గ్లాసు- గాడిదను జేసి నటిపించును: అయిదవగ్లాసు- పందిం జేసి బురదలో పొరలించును! మనుజుని మద్యమునకు దాసునిఁ జేయఁగానే- పరిజ్ఞానమునకు సెలవు; పెద్దల కాటువిముఖము; సంసారులకు స్వస్తి- సత్సాంగత్యమునకు నమస్తే; శ్రేయమునకు ప్రయాణము, పెత్తనమునకు తిలోదకము; ఎగసావు మంగళము, సిగ్గునకు మారకము! మనకథయే యిందులకు మంచి నిదర్శనము మన వివాహము నాఁటికి మహాలక్ష్మి యింటఁ దాండవ మాడుచుండెడిది. సర్వకాలమును దినాలమునందు సంక్రాంతిసంభ్రమముగనె నుండెడిది. ప్రజలు మీా సద్గుణములను బట్టలవలెఁ బొగడెడివారు, అట్టిస్థితిలో నెగ్గో [illegible] యంటుజాడ్యము సోఁకినది. అదిమొదలు క్రమముగా నైశ్వర్య మంతరించినది- పరువు పదటఁ గలిసినది- పరపతి పటాపంచలైనది- సౌఖ్యము సన్నగిల్లినది, పరివారము భగ్నమైనది- యెస్టేటు యెగిరిపోయినది- చెరువులం తేసి మేడలలో మెలఁగిన నాకుఁ బట్టుకిందికి కాఁపురము దాపురమయినది: అష్టైశ్వర్య శ్రీమంతులైన మీరాను- అన్నమో రామచంద్రా యను నవస్థ చేరువైనది! ఇదే మల్లునాన్నరు?- నే నన్నమాటల కాగ్రహమువచ్చి కాదుకదా?

శేషు —ఆగ్రహము వచ్చికాదు-అనివార్యమైన దుఃఖము వచ్చి! నిశ్చయముగా నీ పలుకులవల్ల నాహృదయము నీరైపోయినది! కాని యిల్లు కాలినవెనుక బోసిన నీటిపోతవలె నీ ప్రబోధ మంతయు

నిరర్థకము! ఏ మందులా? — త్రాగుట అలవాటుపడినవాని ప్రాణములు త్రాగుచుండుటకేగాని నిలువవు! గడియ తడవైనచో మేను గానుగను పెట్టి యాడుచున్నట్లుండును. నరములు ఇనుపకొక్కులతో పట్టి నలుగఁగొట్టుచున్నట్లుండును, కీళ్ళు సడలును, కాళ్ళు తడబడును; పెదవులు బిగదు కట్టును. నాలుక పిడుచ కట్టును; కన్నులు కననేరవు, వీనులు విన నేరవు, తట్టెడు పరాకు, పుట్టెడు చిరాకు! కాఁబట్టి,

ఆ. మానవచ్చు తిండి మానవచ్చును నిద్ర
మానవచ్చు సలిలపాన మట్లె
ముదిత గొక్కనాఁడు మూతి ముంచినయెడ
మద్యపాన మింక మాను టరిది!

ఇంతె యేల?—

సీ. విత్తముకుపుటలో వెల వెలఁదుకకను
మద్యమునకును దారతమ్యంబు లేదు;
కాని, విత్తము పోఁగానె గణిత విడుచు
చచ్చునందాఁక మద్యరసంబు విడదు!

నిర్మ— నిజమే కాని — మనసుండినచో మార్గ ముండక పోదు.

రఘు— మనసు లేకేనియా?— మార్గమే కనఁబడకున్నది.

నిర్మ— నేను చెప్పినట్లు విన్నచో— నెలదినములలో మాన్పగలను!

రఘు— అట్లయిన, నీమాట కడుగుదాఁటిన నొట్టు!

నిర్మ— (సంతోషముతో) నిజముగా నేనా! అమ్మయ్యా!— యెన్నాళ్ళకు ఇట్టిమాట వింటిని! కస్తూరియింట నీకిఁక గాలు పెట్టరు గద?

రఘు— సర్వమును దాని స్వాధీనములో నున్నది గదా— కాలుపెట్టకున్న మన కొక గవ్వయైన దక్కునా?

నిర్మ— ఏమి వెఱ్ఱి! దాని చేజిక్కినది మరల దక్కుట కూడనా!

క. గోడకు వేసిన సున్నము,
బ్లీడరు చేఁబెట్టినట్టి ఫీజు, వలచిరో

చేడె కొసంగిన విత్తము,

బూడిదఁ బడు సెంటు మరలఁ బొందఁగ వశమే!

రఘు—నా యభిప్రాయ మది కాదు- ఏదోవిధముగా నేపాటి ధనము సంగ్రహించుకొని వచ్చినచో- ఏ ముద్రాక్షరశాలయో పెట్టుకొని జీవింపవచ్చునని.

నిర్మ—అమ్మయ్యో! అయిఁంట రాలు పెట్టిన [illegible] [illegible] మాఱిపోక నూనను! ఆపాటిధనమ్మునకై నిరీక్షించవలసిన పనియు లేదు. ముత్తా కామరాజుగారిదగ్గర [illegible] నేనున్నాను. ఆ రొక్కమ్ము తీసుకొని, మీకిష్టమయిన వ్యాపారమును ప్రారంభింపుఁడు.

రఘు—నా యెడ నీ కాపాటి నమ్మకము గలదా!

నిర్మ—మీ కా సందేహ మేమిటికి? - (అని లేచి, పెట్టె తెరచి, యందలి కాగితమును దీసి) ఇదిగో యిది యతఁడు నాకు వ్రాసి యిచ్చిన నోటు. దీని నిప్పుడే మీకు మార్చెదను. అట్లచేసిన కొకటి—ఈ వేసంగి బెంగుళూరులో గడుపుటకై యనుకొనియుం కాలము రైలులో బయలుదేర నిశ్చయించుకొని.. యిదివరకె ముందరి నెల వడ్డీకూడఁ బంపి వేసినాఁడు. కాఁబట్టి, మీ రిప్పుడే వెళ్ళకున్న మన కా సొమ్మింతలోఁ [illegible]రాదు. (అని నోటుపై వ్రాయవలసిన మాటలు వ్రాసి యిచ్చి) చాలునా?

రఘు—(చదివిచూచి) చాలును, వెళ్ళిరానా?

నిర్మ—సందియ మేమి? వెళ్ళి. వంటనేమాత్రి మింటికి రండు. మీరు వచ్చునరికి వంటచేసి సిద్ధగా నుంచెదను.

రఘు—ఇదిగో- యిప్పుడు రానా! (అని లేచి, వీధిని బడి పోవుచు) ఇంతటి యిల్లాలి నెంత దుఃఖపెట్టితిని!

గీ. ఎచటనో పుట్టి, తమయింట్ల కేగుదెంచి,
తమ్మె దైవసములుగఁ జిత్తమున నమ్మి
తమ నిమిత్తము బ్రతుకులు ధారపోయు
సతుల నేడ్పించు పతులకు గతులు గలవె?

శర్మ—(ప్రక్కనుండి చటాలున ప్రవేశించి) ఇదేమియింత సేపున్నారు? వెళ్ళినపనియైనదా?

రఘు—అయినది కాని- మఱియొకవిధముగా నైనది.

శర్మ—అనగా?

రఘు—నా వైఫ్ (Wife) నాకుఁ బరిపూర్ణ ప్రబోధము కలిగించి, నా వెనుకటిచర్యకుఁ బశ్చాత్తాపపడునట్లు చేసినది. ఈదుర్వ్యసనముల నింతటితో విడిచిపెట్టి, యికమీఁద దాని యిష్టానుసారముగ మెలంగుచు-ఇదివఱకుఁ జేసిన యన్యాయమును మఱపునకుఁ దెచ్చుటకు నిశ్చయించుకొన్నాను. ఈ సంగతులు నీవు కస్తూరి కెఱిగించి, యింకొకదారి చూచుకొమ్మని చెప్పుము.

శర్మ—(తెల్లబోయి) అట్లయిన, మీరిపు డరుగుచున్న దెచ్చటికి?

రఘు—నా వైఫ్, ముత్యాలకామరాజుకడ వడ్డికి వేసిన మూడువేలును నన్నుఁ దీసికొమ్మన్నందున-ఆసొమ్ముతో నేదేని వ్యాపారమారంభింతమనుతలంపుతో, దానిం దెచ్చుకొనుటకై వెళ్ళుచున్నాను.


శర్మ—(తనలో) ఇప్పు డీతనిమాట కడ్డు చెప్పఁ గూడదు. ఈసొమ్ము చేతఁ బడిన వెనుక, నిప్పు కుక్కను జేసి గుంజుకొనిపోఁగలను. (పయికి) బాబు! మీయాపంధ ఫస్టుక్లాసు (First class)గా నున్నది. ఎల్లకాల మొక్కతీరిటిగా నుండుట యెవరికిని మంచిది కాదు. మీరు వెళ్ళినప్పుడు కస్తూరియింట నాకుమాత్ర మేమిపని యున్నది! మీరు ప్రారంభించు వ్యాపారమునందుఁ దోడుపడుచు, నేనును మీతోనే యుండెదను.

రఘు—అందుల కభ్యంతర మే మున్నది? - అయితే కామరాజును నీ వెఱుగుదువా?

శర్మ—ఎరుఁగ కేమి? - రండు వెళ్ళెదము.

(ఇద్దఱుఁ గలసి నిష్క్రమింతురు)

ఇది యష్టమాంకము.



నవమాంకము

మొదటి రంగము

ప్రదేశము:—కస్తూరి గృహము.

ప్రవేశము:—కస్తూరి శర్మ

కస్తూ—అక్కా చంపక—అదేమో సరిగాఁ జెప్పితివా నాకూహింపలేను.

శర్మ—అట్లయిన విను: మన సన్యాసి మామగారు మరణించినారఁట! మరణకాలమునఁ, దనయాస్తి యంతయుఁ దన కొమారునకుఁ జెందునట్లు విల్లు వ్రాసినాఁడఁట—విశ్వాసరావు వెళ్ళి విల్లునందలి యాస్తియంతయు వప్పగించుకొని—వచ్చినాఁడఁట.

కస్తూ—(ఆశ్చర్యముతో) ఏమిటే!—ఆస్తి విలువ యేపాటి యుండునో?

శర్మ—ప్రత్యేకము స్థిరాస్తివల్ల, సన్నులు పోఁగా పదివేలు వచ్చునఁట!

కస్తూ—అమ్మయ్యో! అంతా స్తియే నిక్కల భూమిమీఁద నిలుచునా?

శర్మ—దాని మొగము దాని కొక్క—నమ్మిడి దక్క—నిత్యమా? మన దామోదరుఁడు మన చేతిలోనే యున్నాఁడు గదా!

కస్తూ—ఈ చవట వెళ్ళి, సగమైన వ్రాయించుకొని రాఁగలఁడా!

శర్మ—అది నీలో నున్నది. నీవు తలంచుకొన్నచో నిమిషము. పని! అదుగో—అతఁడును వచ్చుచున్నాఁడు—ఒక పట్టు పట్టి చూడుము.

రఘు—(హాస్యవేషముతో, ఆయాసముతోఁ బ్రవేశించును.)

కస్తూ—ఎంతలో నెక్కడికి వెళ్ళినారు? అయ్యో!—అదే మంచి చెమట పట్టినది! ఇటుఁ గూర్చుండుఁడు! (కూర్చుండఁబెట్టి విసరును.)

రఘు—ఇప్పుడుఁ గూర్చుండి యేమిటి యాలోచించుచున్నావు?

కస్తూ — నా క్షేమియు లేదు, మీకొక శుభవార్త చెప్పవలె నని.
రఘు — ఏమిటది?
కస్తూరి — మీ మామగారు మరణించినారట.!
రఘు — ఇదా శుభవార్త?–అవును మరణించినారట.
కస్తూ — అయన మీ స్త్రీయంతయు మీ యావిడకు వచ్చినదట.
రఘు — అవును వచ్చిన దట! నాఁడది నాయెడఁ జూపిన యౌదార్యమునకు భగవంతుఁడు దాని కీవిధముగాఁ బ్రత్యక్షమైనాఁడు.
కస్తూ — అది మీ సానుభూతియా–యామె యౌదార్యమా?
రఘు — సరే, నేదియో యొకటి– యెందుల కాసంగతి యిప్పుడు?
కస్తూ — ఎందులకా?–బంగారమువంటి జమీ పదటఁ గలుపుకొని, మీరు పడుచున్న బాధలకు నా మనసు క్రుంగిపోవుచున్నది! మరల నొకసారి వెళ్ళి, మంచిమాటలు రెండు చెప్పి, సగమైన వారియించుకొని వచ్చితిరా–నాసంతాపము తీర్చినవారగుదురు.
రఘు — ఏ మొగము పెట్టుకొని మరల దాని యెదుటి కేగుమనెదవు! సిగ్గువిడిచి నేను సిద్ధపడినను–నన్నది మరల నమ్మునా?
కస్తూ — నమ్మునట్లు రవంత నటింప కూడదా?
రఘు — నావల్లఁ గాదు! వెనుకటిదాని కే నామనసు నేగిపోవుచున్నది!
కస్తూ — ఆఁ ఆఁ !–అట్లయిన నాకూ స్త్రీయంతయు నేనుగునో తెలియునా?– విశ్వాసరావు పర మగును! గతికపోచకుఁ గట్టువడి యుండుటకు మీయావిడ కస్తూరి యనుకొంటిరి కాఁబోలును!
రఘు — ఏమిటే, యెంతమాటాడితివి! ఇదిగో!– యాసంగతి యింక నెన్నఁడు నాయెదుటఁ దలపెట్టకేమి! (అని లేచిచక్కఁబోవును)
కస్తూ — ఈ పీనుఁగు వినునట్లు లేదు!–ఇక నేమిటి సాధనము!
శర్మ — సాధనముల సంగతి నీ కేల?– సగముకదా నీవు కోరినది. సర్వము నీ స్వాధీనము చేయకున్న–నా పేరు శర్మ కాదనుకో!
కస్తూ — హాయి! హాయి! అదీ మగతనము! ఏదీయొకము ద్దేది!
(అని ముద్దాడుచుండఁగా తెరపడును)

రెండవ రంగము

పరిదేశము:— నిర్మల గది.

నిర్మల—(మంచముపైఁ గూరుచుండి) కటకటా!

గీ భర్త యేవేశ్యపజ్జనో పండుకొనఁగ
నింట నొంటిగ శయనించి కంటఁ గూర్కు—
వెంటఁ దోడును లేక, తపించునట్టి
రమణికంటెను నిర్భాగ్యురాలు కలదె!

ఇంతయాస్తి నాయనగారిచ్చిపోయినందులను ఇప్పటికైన నీయనమతి మరలినచో, నిరువుర మెంతేని సుఖపడుదుముగదా! పాపిష్టేశ్వరుఁడట్లు పరాధీనుఁడై చరించుచున్నపుడు— నాసంపత్తున కేమిసంతోషమిడఁగలదు! (వినుటనభినయించి) రెండు మూడు నాలుగు అయిదు—ఆరు—ఏడు— ఎనిమిది—తొమ్మిది—పది—పదునొకండు పండ్రెండు—అమ్మయ్యో!—అప్పుడే పండ్రెండయినదే! కనుకనే కాసింత కూర్కు వచ్చుచున్నది! రంగి యెందుచేతనో యిటు పూఁట రానే లేదు. రంగఁడు మరలఁ నెప్పటివలెఁ బాగుగ పగులఁగొట్టినాఁడేమో! పాప మాముండకు ప్రతిదిన గండము కదా! అదృష్టవశమున నాకాయవస్థ మాత్రము లేకపోయినది! ఛీ!

ఆ. కానలోన మొఱపుగాఁ బుట్టవచ్చును,
నీటికుక్కగా జనింపవచ్చు;
పరఁగ, త్రాగుబోతు భార్య కాఁగూడదు
కలను నైన—నాటకమున నైన!

ఒకవేళ రంగి వచ్చి పిలిచినచో వినిపించుటకై గదితలుపు తెఱచియుంచెద. (లేచి, గుపముతప్పించి, పండుకొని నిద్రింపును.)

రంగ—(పెరటితలుపు తెఱచుకొని, తూగుచు లోపలఁ బ్రవేశించి)
ఓహో దేవుఁడా! పెరటిగోడ చాఁటుసరికి నేను బతికాను! నీయమ్మ కనుపు సల్లగా — యీతలుపు మాత్రం సబ్బుగనే వచ్చింది! ఆ

యెదవకుక్క నాయెంట బడకపోతె యెప్పుడో రావలసినోణ్ణి:
(ముందువంకుఁజూచి) అదృష్టంకొద్దీ వోసు—అదుగో—ఆయమ్మగది
తలుపు తెరిచే వుంది! వొచ్చినపని కాగానే, వొక్కనిమిట్లో
పాటిపోవడానికి, యీదితలుపు గడ తప్పించి వుంచుకుంటాను.
(అట్లుచేసి, మెల్లగాగదిగుమ్మము జేరి,) యేంవి సెప్మాయేనాడూ
లేంది కాళ్ళొణుకుతున్నాయి!, యీరోగాని కిదేమందు. (జేబు
లోని బ్రాందిసిసా తీసి. కొంచెముత్రాగి సీసా మరల జేబులో
నిడుకొని) అకే! అసుక్కతో ఆరోగం వొదిలింది! అగ్గిలో
వురకమంటె యీపాలి అమాంతంగా వురుకుతాను. (వినుట
నభినయించి) అదుగో గురక! మంచి నిద్దర్లోవుంది! మాంచాష్ట
సమయం! మెల్లఁగా గదిలోఁ బ్రవేశించి ఎల్తురుసాల్దు—(దీపము
పొడిగించి, జేబునుండి యొక చిన్న సీసాయు, నొక కాగితపు
మడతయుఁ దీసి) ఈవుత్తరం తలకింద పెట్టి – యీసీసాలోది
కొంత మూతిమీగా దెయ్యాలి. (తాపుచు మంచముకడ కేగి)
కాదు కాదు—ముందు సీసాలోది మూతిమీ దేసి, తరువాతె
వుత్తరం తలకిందపెట్ట మన్నాడు అంచేత, అందాకా యీవుత్త
రఁ దిక్కడుంచుతా (కాగితపుమడత మంచముపై నిడి, వెనుక
త్రిప్పినముఁబోయి, సీసాకార్కుతీసి, వంగి, నిర్మలముఖమువంకఁ
జూచి, యులికిపడి, వడఁకుచు) వోయిబాబో!—నావొల్ల కాదు.
యిట్లాంటితల్లిని నా సేత్తో నేను సంపలేదు ఆ మొహం కంట
బడేసరికి – అరికాల్తేమ నెత్తికెక్కింది! ఆయెదవడబ్బు నా
కక్కర్లేదు! (సీసాకుమరలకార్కువేసి, కొంచె మీవలకువచ్చి)
మళ్ళి కాళ్ళు నుడత పడుతున్నాయి. మనసుకూడా—మాకంగా
వుగా వుంది. కాస్తచుక్క తగిల్తేకాని – యీగాబరా వొదిలి,
బయట పళ్ళేను. (గొంతుక కూర్చుండి, తలకుఁజుట్టుకొన్నబట్ట
తీసి క్రిందనుంచి, జేబులోని బ్రాందిసీసా తీసి, పూర్తిగానోట
బోసికొని, సీసా క్రిందనుంచి; క్షణ మూరకుండి, మైకముతోడి
యుత్సాహముతో) యేనాడూ లేంది—యీపూటింత యెడవన్నె

పోయ్యానేం! ఛీ! ఛీ! సిగ్గు! పిచ్చి! అనూంరాజు– అడిగినప్పు డల్లా– నాకటీ రొండూ యిస్తా. యీకాశ్మీరని మేస్తు కొత్త రెం డొందలు రొక్కం చేతికిచ్చి– రంగానికి కేస్తుకుచ్చి, బాగా రంగూగు సంతోష్పా నన్నాడు! యెన్నికబుర్లో మెచ్చిచ్చి, యెంత లాగు పక్కా– యెస్తే, నేం నవ్వాలిపు– మొగా నన్నాస్తాడు! కత్తితో కొట్టడంవా– కత్తితో నరకడంవా? మూండుమస్సుకొల్లు మూతవిరా దెయ్యాపడంవేగా! ఛీ!– యీపాపా తేపేస్తా! యెయ్యకి పోతే– యిది పాపం కాదు! (చిన్న సీసాతో చివాలున లేచి తప్పటడుగులతో మరలం నల వెనుకకు వెళ్లి వడకుం జేతులతో సీసాకార్కు తీసీ, వంగి, మెల్లంగా సీసా వంచును.)

నిర్మ:—(మూతపైం బడిన దాహవకష్టం యొక్కలవల్ల నిద్రచెడి, మూలుగుచు చేయివిసరగా, సీసా పోయి [illegible] బడినంతట మేలు పడి కన్నులు తెఱచి) నాచేతి కిప్పుడేమిటి చల్లనూ తగిలినది! (పెదవులు చప్పరించి) నానోటి కేదియో క్రొత్తరుచి వచ్చినదే!

రంగ—(భయ కంపములతో) పోయి చేవుడా– యేం బుద్ధి! వాక్క మనుక్కులో మన్నుంల దంచే– వాప్పుంకు పక్కావచ్చాను! పాపా లేదు–మన్నా లేదు! నావొంక పూనకముం దే నాగుబాంపులాగ పక్కాబోయి– బయటపడితినాబతుకు కాను! (నిష్క్రమించును)

నిర్మ—(ఉలికిపడి) ఎవరు నాపు! – ఎవరు నాయు! (చివాలున లేచి కూర్చుండి) అమ్మయ్యో! దొంగ! (అని మంచముదిగి నిలుచుండి) అదిగో– వీధితలుపు చప్పుడగుచున్నది! అన్ననాన్న! దాంటి పోయినాడు గదా! .... కన్నులు తిరుగుచున్నవి. కారణమేమొ చెపుమా! కడుపులో వికారముగం గూడ నున్నది! ...... నాలుక చిమచిమ లాడుచున్నది– నరములు బిగువగుచున్నవి భయముచేతనా?– నా మనసు నలుసంత కూడం బెదర లేదే.... ఆఁ! తెలిసినది! ఆ వచ్చిన దొంగ తన యిచ్చవచ్చిన ట్లేచుం తయుం జక్కంబెట్టుటకైనా కేదో మత్తుమందును బ్రయోగిల్లండి.


[illegible]ముగా నా కెట్టి ప్రతిబంధకము కలిగినది! ఈ నోటిరుచియు నిరాకారము దాగెనే! అంతగాక - కాసింత మగత తప్ప - నది సంతృప్తిని చేయఁ గలదు! (వీధిగుమ్మమునకు గడియ వేసి వచ్చి) విశ్రాంతిగా కొంచెము నిద్రపోయెదను. (పడకబోయి కూలి) కాళ్ళు తడబడుచున్నవే— కన్నులకు మిరుమిట్లు గొలుపు చున్నవి! అంతకంతకు వికారము నధిక మగుచున్నది!— [illegible] పేగులు ముడిపడినట్లుగా నగుచున్నదే! ఈ వికారముతో [illegible] బాధను సైపఁగలనా! —నాలుక పిడచ కట్టినది! —[illegible] ప్రాణములు పోయెను గదా! కక్కు— [illegible] తీసి— ఎంగిలి రా లేదు— ఇప్పు డేమిటి చేయఁ వలసినది? ఇట్టి నిషేధమును [illegible] నేను పలుకుచుంటిని! కటకటా! భ్రష్టాచారము [illegible] ఇంతటిదే గదా! (ఆవేశ ముతో) ఓరీ-నూతన మద్యరసమా! మాపాలిటి శనిగ్రహమవు నై-మమ్మెట్టి మోసపాటును గలిగించితివే! పుట్టినవంశమా— [illegible]నది; చదివిన చదువా—నసమగ్రమైనది; నడచిన నడతా— [illegible]మైనది;- ఇట్టి నా యనుంగుభక్తునే యిట్టు లధోగతిపాలు చేయఁ గలిగిన నిన్నుక నెవ్వరిని నేను చేయజాలను! ఏ నేరము నీవు లేకుండ జరిగినది! ఏ హత్య నీవు లేకుండ సాగినది! ఏ సంహారము నీవు కాలు పెట్టకుండ నెరవేరినది! కడగండ్లు నీ కొఱకు-కష్టములు నీకొఱకు; అపమానములు నీకొఱకు, హాస్యములు నీకొఱకు; మోసములు నీకొఱకు, వేసములు నీకొఱకు, ప్రభువు నీదాసుఁడు, పరిచారకుఁడు; నీదాసుఁడు; పండితుఁడు నీదాసుఁడు పామరుఁడు నీదాసుఁడు:— నీ యధికార మెంత నిరంకుశ మైపోయినదే! ఓప్రభువులారా, ఓప్రజా ప్రతినిధు లారా! ఓసంఘ సంస్కర్తలారా! ఓ స్వరాజ్యవాదులారా! ఈమద్యరసమువల్ల— ఈ మహామారివల్ల— ఈ దుర్వ్యసనమువల్ల ఈ దుష్టజాడ్యమువల్ల— ఈ యగ్నిద్రావకమువల్ల, ఈ హాలా హాలమువల్ల—ఈ పీడవల్ల, ఈ పైశాచమువల్ల—ఎన్ని సంసారము లేట

గలిసి పోవుచున్నదో యెన్నఁడేని గమనించితిరా? కాళ్లు తేలం
కొనిపోయి, కన్నులు దించుకుపోయి, వడఁకెడి యవయవము
లతో; వంకరపోయిన పార్శ్వములతో; క్రుంగిన మూఁపులతో.
క్రుస్సిన శ్వాసములతో, మసను చెడి, మతిపోయి — అన్నమో
రామచంద్రాయని యెంతటల్లాడుచున్నారో యెప్పుడైన పరికించి
తిరా? ఎన్నికొంపలలో దరిద్రదేవత తాండవమాడుచున్నదో—
ఎందఱిభాగ్య మెంత లేసి బాఁకులు పడుచున్నారో — ఎందఱిబి
డ్డలన్నమునకు మొగమువాచి యెంగిలియాకులు నాకుచున్నారో—
ఏపాటినైన పరిశీలించితిరా? ఎందఱిమూలుగులలో, తండ్రులు
త్రాగిన మద్యవిషము మజ్జలో మిళితమై యెంత లేసిరోగముల
కుఁ గారణమగుచున్నదో— ఎందఱిపాపిష్టి త్రాగుడువల్ల పడుచు
తనము — పండి, యెండి, మాడి, మ్రగ్గి — యమకాలమృత్యు
వున కాహారమగుచున్నారో యరసితిరా? ఎందఱెట్ల నెన్నిసిరులు
త్రాగుడుక్రింద దగ్ధమగుచున్నవో— ఎన్నెన్ని నేరములు, ఎన్నెన్ని
హత్యలు త్రాగుడువల్లఁ దటస్థము లగుచున్నవో పరిగణించితిరా!
ఏమి యన్యాయ మిది?— ఎంత విరుద్ధమిది!...తల్లీ భరతమాతా?
తపోనిధులం గన్న నీ వీ త్రాగుబోతుల నెట్లు కనుచుంటివమ్మా
మానవిధులం గన్న నీ వీ మద్యదాసుల నెట్లు కనుచుంటివమ్మా?
టర్కీ— యీజిప్టులలో త్రాగుడే లే దఁట!— అమెరికాలో మద్య
పాన మమ్మినవానికిని, కొన్నవానికిని గూడ నాలుగునెలలు శిక్ష
యఁట!—బల్గేరియాలో త్రాగినవానిని బహువులతో జతచేసి పట్టణ
మంతయు నూరేగింతురఁట! త్రాగుడు ఘోరకముగా నెప్పుడా దే
తన్నివారణమునకై యిట్లు పాటుపడుచుండ— మద్యపానము
మహాపాతకముగ నెంచు నీబిడ్డలింత మందభాగ్యులైరే యమ్మా!
పరమేశ్వరా—తండ్రీ ప్రభువులు పరార్థకాములు — ప్రజాప్రీతి
నిధులు ప్రసాదరాములు— సంఘసంస్కర్తలు సభా వాక్శూరులు,
స్వరాజ్యవాదులు సహాయదూరులు—అట్టివారివల్ల నీయంటురోగ
ముహరించుట యసంభవము. మద్యవిక్రయమున మనుజులకు

విషము పోయుట యని యెఱుఁగని మా వర్తకులు బ్రాందిలో కొకేయిను: సారాయిలో ఉమ్మెత్తచూర్ణము; కల్లులో కుంకుడు నురుగుఁ గలిపి-ప్రజల ప్రాణముల తీయు మా వర్తకులు - ఈ పాడువ్యాపారమును బహిష్కరింతు రనుట కల్ల! తమదారిద్ర్యము నకు త్రాగుడే కారణమని యెఱుఁగని మా ప్రజలు - తమసమా యున్న త్రాగుడువల్లనే తరిగిపోవుచున్నదని యెఱుఁగని మా ప్రజలు - దినమునకు కోటిరూప్యములు దీని క్రింద వ్యర్థమగు చున్నవని యెఱుఁగని మా ప్రజలు- తమ దేశమున కిది గొప్ప తలవంపని యెఱుఁగని మాప్రజలు - ఈ పాపిష్ఠివ్యసనమును బహిష్కరింపఁ గలుగుట యసంగతము! నీకటాక్షము తప్ప యింక నీక నిర్భాగ్యుల మగుటకు దారిలేదు! స్వరాజ్యము కోరకు నిన్నర్థింపను - సాయుజ్యము కోరకు నిన్ను బ్రార్థింపను- మా దేశమున మద్యపానము లేకుండఁ జేసితివా - మాకు కోటి స్వరాజ్యములుఁ గోటి సాయుజ్యములుఁ బ్రసాదించినట్లు భావించెదను! (ఆయాసముతో) అమ్మయ్యా! హమ్మయ్యా! హాఁ! హాఁ! (మైకముతో) ఏమిటీ నే నిపు డన్నమాట! ఎక్కడికి చెప్పుమా నే నిపుడు వెళ్ళుచున్నది! నా యొంటినిండ నల్లులో, చీమలో ప్రాకుచున్నవి!....తల వెంట్రుక లెవరో పీకుచున్నారు. నాయొడ లెవరో రక్కుచున్నారు! అదుగో నా ప్రాణేశుఁడు! అమ్మయ్యా!- వచ్చినారా! ఆఁ! ఆఁ! ఆఁ! అంటకుఁడు! (అని రెండడుగులుఁ వెనుకకు వేసి, అంతలో మంచము తగిలి, యట్టె దానిపై) గూలఁబడి) అయ్యో! నో రెండిపోవుచున్నది!....అబ్బా! దాహము! దాహము! హా! పరమేశ్వరా! (అని వెనుకకుఁ బడి పరమేశ్వరా! పా! పా!

తెర పడును.

ఇది నవమాంకము.



దశమాంకము

మొదటిరంగము

ప్రదేశము:—పోలీసుస్టేషను

ఇనస్పెక్టరు— (ఆయాసముతోఁ బ్రవేశించి) అబ్బా! నే [illegible] యవస్థ!—యేమి బ్రతుకు! పోలీసు సర్వీసంతా — [illegible] దుకాణము మంచిది! నిర్మలాంబను రంగనాథరావు [illegible] యుండు రను నిశ్చయాభిప్రాయముతో [illegible] తోడనే యరెస్టు చేయించి— సాక్ష్యము సమకూర్చుకొని [illegible] నలిపివేయుచున్నాఁడు! సాక్ష్యమంతా [illegible]! [illegible] సరావుగారు వచ్చినఁ గొంత చిక్కు విడవచ్చునని [illegible]చున్నాను. ఇంతవఱ కాయన రానే లేదు. [illegible]. అని బల్లకడఁ గూర్చుండి, యే.. కాగితములు తిరుగవేయుచుండును.)

విశ్వా—(ప్రవేశించి) విధివిధాన [illegible] మయినది!

సీ. పరిపూత చరిత్రుఁడై పరఁగు నా కీతఁడు మద్య
పానంబునకుఁ బాలు పడుటయేమి!
సతతంబు విబుధసంగతి నొప్పునా కీతఁడు
[illegible]లతోఁ [illegible] సంబంధ [illegible]మి!
[illegible]కాంత [illegible] కీతఁడు
వారకాంత గృహంబు [illegible]!
[illegible]రంపు సిరులతోఁ దులఁదూగువాఁ డీతఁడు
[illegible]ంచు ఋణముల [illegible]మి!

ఆస్త్రీ సంస్కారమునకు వేగ సమ్మతేమి!
నిజము నేఁ జంపెనను ఘోర నింద యేమి!
కాలి సంకెళ్ళతోఁ బెఱినా యేమి!
కష్టి! యిది యెల్ల విధిచేష్ట కాక యేమి! (పరిక్రమించును)

ఇన—(తలయెత్తి చూచి) ఇదిగో - యెప్పుడు వచ్చినారు! ఇప్పుడే నిన్నుతలచుకొన్నాను! కూర్చుండుము! ఇన్నాళ్లు చేసినారేమి?

విశ్వా—(కూర్చుండి) నిలుకడగా నేనొకచోట నిలువక పోవుటచే, మీరు వ్రాసినయుత్తరము మీ వారియుత్తరములు నాకందినవి కావు. సంగతి తెలియఁగానే, రాపాటుకూడ చేయకుండ బయలు దేరి—రాత్రి బండికిఁ బట్టణమునకు వచ్చినాను.

ఇన—రాత్రియే వచ్చినారా? రాఁగానే నన్నేల కలిసికొనలేదు?

విశ్వా—ముందు రఘునాథరావుగారితో ముచ్చటించునంతకు నీవ్యవహారమునందు బ్రవేశించుట కిష్టము లేక—అరుణోదయముకాఁగానే వారింటికి వెళ్ళి, ఆయనతో మాటాడి—యిటువచ్చినాను.

ఇన—అలాగునా?—అట్లయిన నేదో విశేష ముండవలెను.

విశ్వా—ఆయన స్నేహితుఁడే—అదియే విశేషము.

ఇన—అని మీరెట్లు చెప్పఁగలరు?

విశ్వా—అట్టి ప్రతి విశ్వాస మాయన నాకుఁ గలుగఁ జేసినారు!

ఇన—మాటల చేతనా—నిదర్శనముల చేతనా?

విశ్వా—మీరేమి నిదర్శనములనుబట్టి యాయన నరెస్టు చేసినారు?

ఇన—ఆమె మరణమువలన లబ్ధిని బొందువాఁ డాయన. ఆయన యిప్పు డగ్ధకాముఁడై యున్నాఁడు. అందువలన, నిది యాయన పనియే యని యభిప్రాయపడవలసి వచ్చినది.

విశ్వా—ఆత్మహత్య చేసికొనఁ దలఁచినట్లామె స్వయముగా వ్రాసిన యుత్తర మొకటి యామె శయ్యపై దొరికిన దఁటగా?

ఇన—దొరకినది, తమ్మైననుమానము కలుగకుండుటకై దానినిరఘునాథరావుగారే కల్పించినారని మాదొరగారియభిప్రాయము.

విశ్వా—మీా యభిప్రాయము?

ఇన—ఆమె యాత్మహత్య చేసికొనియుండునని నా యభిప్రాయము.

విశ్వా—అట్లయిన మీాయభిప్రాయము కూడ సరి యైనది కానిదే నాయభిప్రాయము. అయిన నా యుత్తరమేది చూచెదను.

ఇన—ఇదిగో-యిచ్చటనే యున్నది (అని యుత్తరము తీసి యిచ్చును)

విశ్వా—(విప్పిచూచి, యులికిపాటుతో) ఇదిగో! - ...... మనకుఁగా నిది! ఈయుత్తరము నిర్మలాంబ వ్రాసినది కాదు ...... కాక-యెవరు వ్రాసినదో కూడఁ దెలిసిపోయినది!

ఇన—(ఆత్రముతో) ఏమిటీ!-ఎవరు- ఎవరా వ్రాసినవారు !

విశ్వా—ఇం కెవరు-కస్తూరి! దాని యుత్తరము ...... నాయొద్ద ...... యున్నవి. సంగతులుకూడఁ జదివి చూచెదను- "...... లోలుడై నన్ను విడిచిపెట్టుటచేత, నాజీవితముపై ...... పుట్టి, ఆత్మహత్య చేసికొనుటకు సంకల్పించితిని. నాచావు నకు నేనే భాద్యురాలను-నిర్మల" (అని పఠించి) చిత్తగించి నారా? "అసహ్యాము" అనుటకు- "అసంహ్యాము" అనియు "సంకల్పించితిని"ననుటకు-"సంకలిపించితి" ననియు- "భాద్యు రాల" ననుటకు "భాద్యురాల"ననియు - నిర్మలాంబ ...... లో గూడ వ్రాయదు కాఁబట్టి యిది కస్తూరి వ్రాసినదే యని నేను గట్టిగాఁ జెప్పఁగలను.

ఇన—ఉద్దేశము?

విశ్వా—ఉద్దేశమునకు మన యూహా లవసరము లేదు. నిర్మలాంబ కలచేత నిమ్మపంపుఁ జూపి, సగమాస్తియైన వ్రాయించుకొని రమ్మని శర్మయుఁ గస్తూరియు శతవిధముల పోరినట్లును-తామూ నిరాకరించినట్లును-రఘునాథరావుగారు ...... చున్నారు.

ఇన—సరే, సరే-సంగతి యిప్పుడు బోధపడినది! ఆమెను గడ తేర్చి నచో, ఆస్తి యంతయు రఘునాథరావుగారి ...... నియు, అప్పుడు దానిమిట్టె యంకించుకొనవచ్చు ననియు నుద్దేశించుకొని

పోషించువారిని పోరపెట్టుటకై యీయుత్తరమును గల్పించి-యీ పనిచేసి యుందురు. ఆస్థలమునందుఁ గానవచ్చిన యడుగుల గుర్తులనుబట్టి, యాయింటఁ బురుషుఁ డెవ్వడో ప్రవేశించినట్లు కూడ స్పష్టపడుచున్నది. అందువల్ల నాప్రవేశించినవాఁడు శర్మ కావలెను అయితే. అతఁ డంత సాహసము సేయఁగలఁడా!

విశ్వా—ఆసంగతి యాలోచింతము. ఆయింట దొరకిన వేమేమిటి?

ఇన— ఒక తాళీ నిషఫుసీసా, యొకబాకుడెసీసా, యొక యుత్తరీయము

విశ్వా—ఆ యుత్తరీయ మేదీ?

ఇన—గుర్తు పట్టించు నిమిత్తము చాకలిగూడెమునకుఁ బంపినాను. అడుగో-అతఁడును వచ్చినాఁడు ఏమి జగ్గప్పా!యేమైన తేలినదా?

జగ్గ—(ప్రవేశించి విశ్వాసగాన్రును చూచి వెనుకకు తగ్గును.)

ఇన—సందేహ మక్కఱలేదు. చెప్పవచ్చును. ఎవరైన గుర్తించినారా!

జగ్గ—వీరిచాకలి చూచి- మా పంతులుగారిదని చెప్పాడండి.

విశ్వా—మా చాకలి నాదని చెప్పినాఁడా!- ఏ దా యుత్తరీయము?

జగ్గ (చంకలో మడత తీసి బల్లపై నుంచును.)

విశ్వా - (విప్పిచూచి) హాయి!హాయి! దొరకిపోయినాఁడు దొంగ!

ఇన—(జగ్గప్పతో) సరే వెళ్ళుము. (అతఁడు పోఁగానే) ఎవఁ డెవఁడు?

విశ్వా—ఇం కెవఁడు !-మీా యింటిచుట్టమే ! రంగడు ! వీనిభార్య మొన్నటినరకును మాయింటఁ బరిచారికగా నుండెడిది. దాని యెడ నాకుఁగల నమ్మకమునుబట్టియీామధ్య దానిని నిర్మలాంబ కడ నుంచినాను. ఆరాత్రి యది పడుకొనుటకు వెళ్ళలే దని తెలిసి- కారణ మేమని యడుగ- తమ్మవరములో నున్న తన తల్లికిఁ బ్రాణముమీఁదికివచ్చినట్లు చెప్పఁగా, తానా రాత్రి యచటికి వెళ్ళినట్లును-తల్లి సుఖముగానే యున్నందున మఱునాఁ డేవచ్చివేసినట్లును జెప్పినది. దానికా కల్లవార్త చెప్పినవా డెవఁడో తట్టినదా?- రంగఁడు!

ఇన—అలాగుననా? అయితే-యుత్తరీయమునంగతి యేమిటి?

స్టోర్లో కొనవచ్చినవాటికి, రంగడువాడిదిగా, విశ్వాసరావుగారి వొల్లరుసవ్ పడింది. ఆస్టోర్లో కొనపడ్డ స్పిరిట్ మూక్కాలు రంగడు వాడివిగాదానా మరిక్ పెట్టాం. రంగడువాడు సిన్సన్ టైమ్ము ఫయిమ్మా- ఫయివ్ టైమ్ము రిగరక్ యింప్రిజన్ మెంటూ- అనబగించిన వాల్లుఘుఘనగ్ వాఅయి వుంటాడు. శర్మ వాడికీ రంగడు వాడికి సేనా దోస్తి వుంటేదిగా - సింహాచలిను ట్యాంటీ టూ సెప్పు అయింది. కనుకల్లిసప్పి, ఆయనను కు పాయిజన్ అస్లెచేసిన వారు రంగడుగా అయి వుండింకి-వాళ్ళ అవన్ని యింటు చేసింది శర్మనాడుగా యివుండింకి కోర్టువారు రివర్శం సమ్మిటీగవలా అదీ వున్న ఆయమ్మ ముంచుమేల చిక్కినా నిటుగా కస్తూరి రానిండిగా, విశ్వాసరావుగారు డాక్టర్ స్పిరిట్ చెటుల్ను వల్ల పూర్తిపు కానంనిది. కస్తూరి రగునాతరావుగారు పెట్టుకున్న లంజైవుంటింది. రగునాతరావుగారు సొంతంతా ఖలాసు సేసుకొని, దుర్గకోసం నిండా సంకటం అనబగిస్తుండారు. ఆయుర్లు చచ్చుకునిందే ఆయనకు హాని. ఆయనకు హానయిందే వీరికి హాని. అందుల్నిపట్టి రగునాతరావు గారిమేల కోర్టువారు దయవి సేన్ను లేకుండా పోయి నానాటికి-మూకాసస్పస్సిలో ఆయన కూడా చేరివుండేదిదానా తలచి తీరవాలా. కాబట్టి, ముద్దాయిల్ని కమిటీ సేసేదాన్నిగా- కోర్టువార్ని నిండా కోరి పారిదించుకుంటుంటాం- (కూర్చుండును)

సేను—(ఏమో వ్రాసికొని) పంతులుగారు! మీరు?

పంతు—(లేచి) అయ్యా! మా ముద్దాయి రఘునాథరావుగారి మీద సాక్ష్యమేమియు లేనట్లొప్పుకొని ప్రాసిక్యూటరుగారు నాకేమియూ బని లేకుండ జేసినారు. అయిన, నొక రెండు విషయములలో నాయన కొంచెము పొరపడినారు. ఈకుట్రలో మా ముద్దాయిగారు చేరియున్నారనుట కించుకయు నవకాశము లేదు. కాలకర్మవశమున గస్తూరి సంబధము కలిగినను-భార్యయెడ నాయన ప్రతికూలబుద్ధి కలవారు కారు. ఆయనకు ధన

మవసర మైనచో నామె నడిగియే తీసికొనఁగలరు. ఆయనయడిగినచో నామె యడ్డు చెప్పనవసరముఁ గాదు. లోఁగడ నొకసారి యామె తనయొద్దనున్న మూఁడువేలరూపాయలనాయనయడుగకుండగనే యిచ్చినట్లు విశ్వాసరావుగారు చెప్పియున్నారు. ఇట్టి స్థితిలో, నట్టి యిల్లాలి నాయన చంపించినారనుట కంటెనసంగత మింకొకటి యుండదు! ఆమె తండ్రిగారివల్ల నామెకు వచ్చిన యాస్తి నెట్లయిన వ్రాయించుకొని రావలసిన దని శర్మయుఁ, గస్తూరియు రఘునాథరావుగారిని సర్వవిధముల వేధించినట్లును ఆయన నిరాకరించినట్లును విశ్వాసరావుగారి సాక్ష్యమువల్ల విస్పష్టముగాఁ దెలియుచున్నది. ఆయనద్వారా తమమాటసాగకపోవుటచే-నామెను గడతేర్చినచో నయ్యాస్తి కాయనహక్కుదారు లగుదు రనియు, నప్పుడు దా మాపోసనము పట్టవచ్చు ననియునూహించి, శర్మయుఁగస్తూరియుఁ గలిసి, సాహసికుఁడైన రంగనిచే నీహత్య జరిపించినట్లు స్పష్టపడు చున్నది. కాఁబట్టి, ఘనతవహించిన కోర్టువారు, దోషరహితులైన మా ముద్దాయి గారిని తోడనే విడుదల చేయగోరుచున్నాను. (కూర్చుండును.)

పీఠా—(ఏమో వ్రాసికొనును)

వెంక—(మెల్లగా) బారిస్టరు బానయ్యగారూ! ఫీజుకోసం ఆలోచించక ఠీకంగా పని చెయ్యాలి సుమండీ! పాతస్నేహం పరాకు పడొద్దని మా యక్కయ్య మీతో మరీమరీ చెప్పమంది.

నాయు—(మెల్లగా) సాక్షుల నెల్లా సాగదీశానో చూచావా? ఆర్గ్యుమెంటులో మేజిస్ట్రీటుగారి నెల్లా హడలగొట్టానో చూడు! ఒకవేళ కమిట్ చేస్తాడనుకో – సెషన్సుకోర్టులో క్షణాలమీద విడిపిస్తాను! అక్కడా కాకపోతే– అప్పీలులో అరనిమిషం పని!

మేజి—ఏమి నాయుడుగారు! మీ రేమి చెప్పెదరు?

నాయ—(లేచి) అయ్యా! ప్రాసిక్యూటరుగారూ, పంతులుగారూ చెప్పినదానిలో పాయింటు నిల్లండి. సాక్షులు చెప్పినమాటల్లో సంబంధం స్పష్టరండి. పోలీసువారు మొదట మొదటి ముద్దాయినిమాత్రమే అరెస్టు చేశారు. మిగతవారిని ఆకస్మికంగానిన్న సాయంకాలం చేశారు. ఇది క్రిమినల్ ప్రొసీజరుకు కేవలం విరుద్ధం. (బల్లగుద్దుచు) ఈ వాక్యపాయింటుమీదనే యీ కేసు క్రాసువెయ్యబడవలసి వుంది. స్మిత్ అండ్ కోవారి మేనేజరు దాఖలుచేసిన వుత్తరం శర్మగారు వ్రాసిందికాదని నేను స్పష్టంగా చెప్పగలను. శర్మగారి దస్తూరీకిన్నీ దానికిన్నీ సంబంధమే లేదు. అందువల్ల- ఆవుత్తరం ఆయన పేరుపెట్టి యింకొకరు వ్రాసిందిగా ఆవశ్యం నమ్మవలసివుంది. అదిగాక శర్మగారు ఎమ్. ఎస్. సి. ప్యాసయినవారు అటువంటివా రిటువంటి పనికి ఒడిగట్టారనడం అన్యాయం! నిర్మలాంబ మంచంమీదనుంచి దొర్లినట్లు కస్తూరి వ్రాసిందనడానికి కారణాలేమీ లేవు. దానికి కస్తూరి వ్రాస్తుండగా చూచినసాక్ష్యం లేదు. కస్తూరి యుద్ధారా అని విశ్వాసరావుగారు దాఖలుచేసిన కాగితాలన్నీ కల్పితాలు. పోలీసువారూవిశ్వాసరావుగారుకలిసి యీ కుట్రచేసి వున్నారు.

ప్రాసి—(లేచి) ఐ ది క్వెస్టు దీ కోర్టు టూ నోట్ దట్ స్లాంగ్!

నాయ—ఓ-నేను ముద్దాయీల ప్లీడర్ని-నాయిష్టంవచ్చినట్లు మాట్లాడడానికి నాకు కావలసినంత అధికారంవుంది. కావలిస్తేకలకత్తా ట్రాంటే సెషన్ చూచుకోండి!

మేజి—గో ఆన్! గో ఆన్! డోన్టు వేస్టు మై టయిమ్!

నాయ—చిత్తం-చిత్తం. కస్తూరి చక్కదనాలలోనూ సంగీతంలోనూ కూడా చాలాపేరుబడ్డ మనిషి... అది గిట్టక్కొందరు అన్నపానాలు మానేసి కూర్చుంటారు, కొమ్ములుతిరిగిన నారంతా దాని కొంపచుట్టూ తిరగడం నేను న్యాయంగా ఎరుగుదును. దానికి

ధనమే కావలిస్తే కొంపలూ గొడ్లూ తెగనమ్మి తెచ్చియిచ్చేవారు కోటిమంది వున్నారు. ఈ మూర్తి కోసం దానికింతపని చెయ్యవలసిన యవసరం యేమీ లేదు. ఇక సాక్షులసంగతి చూతాం. ఈ కేసులో అక్కెండైన సాక్షులు ఆరుగురు. స్మిత్ అందుకోవారి నౌకరు సాక్ష్యం చిల్లిగవ్వకు కొరగాదు. పోష్టు జవాను శర్మగారి కాపార్సిలు ఏడేటున డెలివరు చేసింది చెప్పలేకపోయాడు. పార్సిలుమీద స్మిత్ అందుకో వారి పేరున్న దంటాడు. ఆపేరు తానెందుకు చదివాడో - డేటు మరిచిపోయిన వాడాపేరెందుకు మరిచిపోలేదో కోర్టువారు ఆలోచించవలసి వుంటుంది. ఆపార్సిలులో వున్నది ప్రెస్సిక్ ఆసిడ్డని అసలే చెప్పలేక పోయాడు. కాబట్టి, యీసాక్ష్యానికి గడ్డిపరక పాటి విలువ లేదు. రంగి, తన మొగుడు తనకు ఫాల్సు యిన్ఫర్మేషన్ చెప్పి తన్ను నిర్మలాంబగారియింట పంపుకోవడానికి వెళ్ళకుండా చేసినట్టు చెప్పింది. ఇది కేవలం నికృష్టం. నిజంగా మొగుడల్లా చెప్పినా-నిశ్చయంగా కోర్టువారి యెదుట యేపెల్లామూ ఆసంగతి వప్పుకోదు. కాబట్టి, యిది కల్పన సాక్ష్యమన్న మాట స్పష్టం. ఇక మిడికి ముగ్గురైనారు. కడమ ముగ్గుర్లో ఇద్దరు పోలీసు జవానులు. పోలీసువారి సాక్ష్యానికెంత విలువ ఈ వ్యాజ్యాలో కోర్టువారికి విశదమయ్యే వుంటుంది. రాత్రి రెండు గంటలవేళ రంగిన్ని చూచానంటాడు! రాత్రి రెండు గంటలవరకూ బీటులో మేలుకున్న కానిస్టేబిలును నేనిదివరకు చూడలేదు! ఆరాత్రి రంగడు కట్టుకున్నది తెల్లపంచని రంగి చెప్పింది యెర్రపంచంటాడు కానిస్టేబిలు, కాబట్టి వీళ్ళసాక్ష్యం కంగాళీసాక్ష్యం అని చెప్పక తప్పదు. ఇక విశ్వాసరావుగారున్నారు. ఈనాటకానికి కీయనే నాయకుడు. ఇదే కోర్టువారు ముఖ్యంగా వినవలసిన సంగతి. ఈయన కస్తూరిని కామించినందుకై రఘునాథరావుగారీయన్ని డిస్మిస్ చేసి ఆవుద్యోగం శర్మగారికిచ్చారు. ఈకారణంచేత కస్తూరిమీదా, శర్మమీద కార్పణ్యం వహించి, కసి తీర్చుకొనే నిమిత్తం-శర్మగారి పేరుతో స్మిత్ అందు

కో వారి కుత్తరంవ్రాసి, ప్రస్సిక్ ఆసిడ్ తెప్పించి, పోస్టుపనాన్ని కట్టెశర్మగారికి తెలియకుండా తనకు డెలివరీచేయించుకుని, దాన్ని ప్రయోగించడానికి రంగన్ని యేర్పాటుచేసి, తనమీదఅనుమానం తగలకుండా పోయేనిమిత్తం పొరుగూరు చక్కాపోయి, పనిజరిగి నట్టు తెలిసినతరువాత పరస్పరంగా మొన్నరాత్రి చక్కావచ్చి, నిన్న పోలీసువార్ని కట్టి నిష్కారణంగా కస్తూరిన్ని, శర్మగారిన్ని అరెస్టు చేయించారు. రంగడికి తాము కండువా యిచ్చినట్టుగా, రంగి తమయింట్లో చాలాకాలం పనిచేసినట్టూ ఆయనే సృష్టించు కున్నారు. అందువల్లనే, ఆయిద్దర్నీ, యీ వ్యవహారంలో యిట్టేపని ముట్లుగా చేసికోగలిగారు. ఆయింటో దొరికినవుత్తరమున్నూ దాన్ని ప్రూవు చేయడంకోసం దాఖలుచేసిన యితర పత్రా లున్నూ, ఆయన సృష్టించినవే. కాబట్టి, కస్తూరి వ్రాసినవాంగ్మూలన్ని గమనించి, మాముద్దాయీలిద్దర్ని విడుదలచేయించుటకున్నూ విశ్వాసరావుగారిపై తగుచర్య జరిపించుటకున్ను కోరుతున్నాను.

మేజి—రఘునాధరావుగారు! మీరు నేరము చేసినారా?—పలుక రేమి? మిమ్ములనే!—మీరు నేరము చేసినారా?

రఘు—(పిచ్చివానివలె) నేనా? నేరమా!— నేనునేరము చెప్పనుగా!— ఆఁ! అర్థమైనది! అయ్యో! నే నేపాపము నెఱుఁగను!

మేజి—(వ్రాసికొని) శర్మగారు! మీరో?

శర్మ—అయ్యా! నేను చెప్పఁదలఁచినది సెషన్సులోఁ జెప్పఁగలను.

మేజి—అల్ రైట్! (కస్తూరివంకఁ జూచి) నీవో?

కస్తూ—అయ్యా! సత్యము చెప్పినచో మహాప్రమాదములు సంభవించి, సాక్షిక్రిందఁ జేసికొందురని పోలీసువారు చాలామాఱులు చెప్పినందున యదార్థము మనవిచేసికొన్నాను. ఆయుత్తరము నేను వ్రాసినదే. అంతటిది వ్రాసినఁ గాని, యింతటిది వ్రాసినట్లుండదని శర్మగారు నన్ను చాల బలవంతపెట్టి వ్రాయించినారు.

మేజి—(వ్రాసి, రంగనివంకఁ జూచి) ఏమిరా — నీ వేమి చెప్పెదవు?

రంగ—బాబయ్యా! నాకింప జేసినోమా యీసెక్క బాకీనండి! తప్పు స్తరం గాలకింద పెడితే, అనుమానం యెవరిమీద తగల్దని సెప్పండటి. ఆమాట నమ్మకొంటోందలకోసం ఆసపడి-ఆతాగిన నిమ్మల్లో ఆయమ్మను భ్రమ్మెంకట్టుకున్నానండి! బాబుగార్నిపట్టు కున్నాకాళ్లుంచీ, నాఅంతటసేనేఆజ్ఞలై నడిచింసంతాసెప్పెయ్యా లనుకుంటూంటే- పాపం దానంతటదే బద్దలయింది!

సేజి—(ఏమో వ్రాసి) ముసలితనమువ్వాయి నిర్దోషిగాఁ దోఁచినందున విడుదల చేయుచు-నడవడుల్పాయిలనుకన్నిటిని చేయడమైనది.

[విశ్వాసరావు చాలున రఘునాథరావుగారిని కౌఁగిలించుకొని యావలికిఁ దీసికొనిపోగా - వారివెనుకఁ దెరపడును.]

రఘు—మామగారు! నా యపచారము లన్నియు మన్నించి, నన్నీ నిర్బంధమునుండి రక్షించినందులకు మీ కనేకవందనములు! కాని, నాగండము కడచినందులకు నాకావంతయు సంతోషము లేదు. ఏ మందురా?

సీ. కులగోత్రములు మాపుకొని రేపవలు మద్య
పాన మొనర్చిన పాపఫలము
ఎగ్గు సిగ్గులు వీడి యేవేళ వెలయాలి
పంచను బడియున్న పాపఫలము
అగ్నిసాక్షిగఁ బెండ్లియాడిన నిజధర్మ
పత్ని నేడ్పించిన పాపఫలము
సురదృష్టి యుడిగి దుష్టులతో సహా
వాస మొనర్చిన పాపఫలము
అన్నెముం బున్నెము నెఱుంగనట్టి మిమ్ముఁ
బరుష వచనంబు లాడిన పాపఫలము
నేఁడు గాకున్న, మఱియొక నాఁడయినను
వడ్డితోఁగూడ ననుభవింపంగ వలదె!


విశ్వా—బాబు! కడచినదానిని మఱచి కర్తవ్య మాలోచింపుఁడు.

రఘు — ఆలోచన కేమున్నది. [illegible]మె గారి స్వీయ, నా[illegible]వితము[illegible]గూ[illegible] మద్యపాననివారణమునకై వినియోగించి - పరలోకమున[illegible] నామె యాత్మకు పరిపూర్ణ శాంతి కలుగఁజేసెద.

విశ్వా — అట్లయిన, నాజీవితముకూడ నా యుద్యమమునకే [illegible] ఈనాఁటికి మంగళాశాసనము కావించి, [illegible]

సీ. దేశంబు నానాఁట నాశంబుఁ గావించు
మద్యపానము రూపు మాయుఁ గాక!
పేదవారల నెల్లఁ బిల్చి పిప్పి యొనర్చు
కల్లంగడులు నేలఁ గలియుఁ గాక!
సంసారులను మొప్పి సన్యాసులం జేయు
రమ్ముకొట్లను దుమ్ము రాలుఁ గాక!
సంస్థానములను శ్మశానంబులం జేయు
బ్రాందిషాపులు మూలఁ బడుచుఁ గాక!
విధిగ నేఁటేఁట నీపాడువిషపు నీళ్ళ
కొఱకు వ్యయమగు కోటానుకోట్లు, దేశ
మునకు దక్కి దరిద్రులు మునుకటూడ
ముదుక గుష్టలనేని పొందుదురుగాక!

శ్రీమజ్జగద్గురు శంకరభగవత్పాద ప్రసాదాసాదిత మహాకవిబిరుదాంకిత
భారద్వాజ గోత్రార్ణవ శశాంక, కవి[illegible]
శాశ్వతకీర్త్యన్వయ ప్రశస్త, బంగారు రాజ కవిరాజ
తనూజ, నారాయణరాయామాత్య[illegible]
ప్రణీతంబగు మధుసేవా ప్రకరణము
సంపూర్ణము.



గ్రంథకర్త:

శ్రీ [illegible] సంస్థాన మహాకవి

శ్రీ పానుగంటి విజయ రాఘవరావుగారిది

సకల గుణాభిరాముడు లోభి — వడ్డీలకోసం వేదవాక్యాలు సంపద కోసం సంఘసంస్కారాలు, — అసలీ ఫాయిదాల వసూలుకోసం ఆప్త వాక్యాలు, — కనకం కోసం శునకక్లేశాలు, వృద్ధవివాహాలంటే ఉబలాటం — స్త్రీవిద్యంటే చీదరింపూ, పేదవాళ్ళంటే బెదరింపూ, కన్న కొడుకంటే కొంటెకోతలు, కన్నబిడ్డలంటే కంటగింపు, ఆశ్రితులంటే యేవగింపూ నాగ్గని బెదరింపూ, అందరిమీదా అనుమానాస్త్రాలు, అతి తెలివి తేటలు అభియోగాలు అన్నీమూర్తీభవించినట్లు నాటకం లోభి, పాకశాలంటే అతని కంటికి చవట పీనుగులు, సనాతన ధర్మం బుద్ధికి చవిటినేల, కరుణరసం అతనికి కంటకలికం, వితరణగుణం అతనికి ప్రబల విరోధి, అనుమానం అతని సొమ్ము, అబద్ధాలు అతని ఆత్మ, అసత్య ప్రమాణాలు అతని పంచప్రాణాలు, ఖర్చు అతనికి కంఠపాశం విద్య అతనికి ఉరితాడు, లోకం తన కుపకారం చెయ్యాలి. తను లోకానికి అపకారం చెయ్యాలి. అందుకే అతడు అవతరించాడు.

అద్భుత సంఘటనలతో, అవసన్నసన్నివేశాల్తో ఆనంద రసాన్ని ఒలికించే సంభాషణలతో, చక్కని వ్యావహారిక భాషలో వ్రాయబడిన సాంఘిక నాటకం, నాటకప్రదర్శనాలకీ సినిమా చిత్రనిర్మాణానికి అనుగుణ్యమైన నాటకరాజం. లోభి ప్రయత్నాలు ఫలప్రదమౌతాయో, తారుమారౌతాయో, ఒకసారి కాని వెంటనే చదవండి. పానుగంటివారి రచనా సమర్థత ఈ నాటకంలో కూడా ప్రతిఫలించింది. కొలది ప్రతులు మాత్రమే ఉన్నాయి.

వెల 1—8—0